శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy)

కాకినాడ.

ప్రజోత్పత్తినామ సంవత్సరము.

సంపుటము ౨౦.

1931-32.

ప్రజోత్పత్తినామ సంవత్సర విషయసూచిక.

—: 20 సంపుటము. :—

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౦. } ప్రజోత్పత్తినామసంవత్సరము. చైత్రవైశాఖమాసములు. { సంచిక ౧.

స్వవిషయము.

ఈసంచికతోఁ బరిషత్పత్రికకు నిరువదియవవత్సరము ప్రారంభించినది. పత్రికయందు భాషావిషయక మగువ్యాసములు, శతకములు, ప్రబంధములు, ప్రకటింపఁబడుచున్నవి. ప్రమోదూతసంవత్సరమున వసంతకవికృతరసాభరణ మును, చిన్నయసూరిచే రచింపఁబడిన సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణమును, ఆంధ్రశబ్దశాసనమును, బ్రకటించియుంటిమి. శతకసముచ్చయమునందలి ప్రథ మభాగము, పరిషత్పుస్తకభాండాగారమున ద్వితీయభాగమును ముగింపఁబ డినవి. షోడశకుమారచరిత్రమునకుఁ బ్రత్యంతరము లభించి యుండలేదు. 2, 5, 6, 7, ఆశ్వాసములు మాత్రము సంపూర్ణముగఁ గలవు. మృదుమధు రశైలిని రచింపఁబడి యుండుటచే గ్రంథ మసంపూర్ణ మైననుఁ గొంతభాగ మును బ్రకటించితిమి. మిగిలినభాగము నీసంవత్సరమునఁ బూర్తిచేసి, గోపరాజక వికృత ద్వాత్రింశత్సాలభంజికలఁ బ్రకటింతుము. ఆంధ్రశబ్దచింతామణికి బాల సరస్వతి రచియించిన టీక యాంధ్రవ్యాకరణమున కత్యంతోపయోగకర ముగుటచే దాని నీసంచికయందే ప్రారంభించితిమి. శతకములను బరిషత్పుస్తక భాండాగార విషయముల నెప్పటియటులు ప్రకటింపఁ దలఁచినారము. భాషా భిమానులు తమచందాధనములను సంపూర్తిగ నొసఁగి, నూతనముగఁ జందా దారులను జేర్పించి మాకుఁ దోడ్పడుదు రని విశ్వసించుచున్నాము.

శ్రీరాములు.

కవిత్వతత్త్వము.

—ఉ. భా. ప్రవీణ-గాధావఝల రామనాథశాస్త్రిగారు, కాకినాడ.—

శ్రీపరమేశ్వరుని సృష్టియందు లలితకళలలో నెల్లఁ గవిత్వ మగ్రస్థానము నలంకరించినది.

"సారస్వతం కిమపి తత్సుమహారహస్యం
యద్గోచరేచ విదుషాం నిపుణైకసేవ్యమ్॥
తత్సిద్ధయే పరమయం పరమోఽభ్యుపాయో
యచ్చేతసో విదితవేద్యవిధేః సమాధిః॥"

కవిత్వ మన నేమి:—తనకుం గలిగిన యేరసముయొక్క గాని యావేశముకు దా ననుభవించుచు నాయుద్రేకమును లోకులకు వెల్లడించి వారిను త్రిత్తమనస్కులం జేయుట. తత్కాలమున లోకుల నానందింపఁజేయుటయె ఫల మనంగు. అది యెట్టి దనిన:—

గానము, చిత్రలేఖనము, కవిత్వము వీనిని లలితకళ లందురు. ఈమూఁనను నానందమునకుఁ దానకము లయ్యును నించుక భేదముఁ గలిగియున్ననుట నిర్వివాదాంశము.

ఇందు మొదటిది యాలించినంతన శ్రోత్రపేయమై శ్రవణానందము నంఁజేయును. చిత్రలేఖనము చూచినంతన కన్నులపండు వొనర్చును, కడపటిది యగుకవిత్వ మట్టిది మాత్రమ కాక వినుట యుఁ జూచుట యుఁ గాక మానససంబంధి యగుయోజనాబలమున నానందరసాబ్ధి నోలలాడించును. ఇట్లనుట గానచిత్రలేఖనములయందు నానందము లే దని కాని వానికి మానసిక ప్రచారము లే దని కాని నాయభిప్రాయము గాదు. మనము చక్కని గానమాలించిన నావినుసప్పుడు మాత్రమ కాక తలంపునకుఁ దగిలినపు డెల్ల నా మధురసంగీతనినాదము మనచెవులఁ బ్రతిధ్వనించుచున్నటులే తోఁచును. అంతియకాక శ్రోతలహృదయముల నాకర్షించి ద్రవింపఁజేసి ప్రపంచమును మఱపించి తద్రసాస్వాదనమునఁ జొక్కించి పరవశులఁ జేయును. అట్లు కావుటనే రాలఁ గరఁగించు నని యు, మ్రోళ్ళఁ జివురొత్తించు నని యుఁ జెప్పుదురు. అయిన నిందు విశేష మే మందురా, కుక్షింభరు లయి పాడు బిచ్చగాండ్ర

శ్రీరాములు.

కవిత్వతత్త్వము.

—ఉ.భా.ప్రవీణ-గాథావఝుల రామానథాన్ గారు, కాకినాడ.—

శ్రీపరమేశ్వరుని సృష్టియందు లలితకళలలో నెల్లఁ గవిత్వ మగ్రస్థా ము నలంకరించినది.

"సారస్వతం కిమపి తత్సుమహారహస్యం
యద్గోచరేచ విదుషాం నిపుణైక సేవ్యమ్॥
తత్సిద్ధయే పరమయం పరమోభ్యుపాయో
య చ్చేతసో విదితవేద్యవిధేః సమాధిః॥"

కవిత్వ మన నేమి:—తనకుం గలిగిన యేరసము నొక్క గాని యావేశ కు దా ననుభవించుచు నాయుద్రేకమును లోకులకు వెల్లడించి వారిని ద్రి మనస్కులం జేయుట. తన్మూలమున లోకుల నానందింపఁ జేయుటయు ఫల మనం ు. అది యెట్టి దనిన:—

గానము, చిత్రలేఖనము, కవిత్వము వీనిని లలితకళ లందురు. ఈమూఁ ను నానందమునకుఁ దానకము లయ్యును నించుక భేదముఁ గలిగియున్న నుట నిర్వివాదాంశము.

ఇందు మొదటిది యాలించినంతన శ్రోత్రపేయమై శ్రవణానందము నం జేయును. చిత్రలేఖనము చూచినంతన కన్నులపండువొనర్చును, కడప ది యగుకవిత్వ మట్టిది మాత్రమ కాక వినుట యుఁ జూచుట యుఁ గాక ానససంబంధి యగు యోజనాబలమున నానందరసాబ్ధి నోలలాడించును. ఇ నుట గానచిత్రలేఖనములయందు నానందము లేదని కాని వానికి మాన క ప్రచారము లేదని కాని నాయభిప్రాయము గాదు. మనము చక్కని గాన ాలించిన నావినునప్పుడు మాత్రమ కాక తలంపునకుఁ దగిలినప్పు డెల్ల నా ంధురసంగీతనినాదము మనచెవులఁ బ్రతిధ్వనించుచున్నటులే తోఁచును. అం యకాక శ్రోతలహృదయముల నాకర్షించి ద్రవింపఁ జేసి ప్రపంచమును మఱ ంచి తద్రసాస్వాదనమునఁ జొక్కించి పరవశులఁ జేయును. అట్లు కావుటనే ాలఁ గరఁగించు నని యు, ఱాళ్ళఁ జివురొత్తించు నని యుఁ జెప్పుదురు. యిన నిందు విశేష మే మందురా, కుక్షింభరు లయి పాడు బిచ్చగాండ్ర

సంగీతములను గూర్చి చెప్పుట గాదు గాని పూర్వజన్మవాసనావశమున నబ్బిన సంగీతానుభవమును యోగ్యుఁ డగు గాయకుఁడు తనకుం గలిగిన రసావేశమున నిమగ్నుఁడై తన్నుఁ దా మఱచి శ్రోతల హృదయముల నరికట్టి రసాస్వాదనాయత్తచిత్తులం జేసి ప్రపంచమును సైతము మఱపించి మోహపరవశులం జేయును.

ఇంకఁ జిత్రలేఖనమును నట్టిదియ. చిత్రకారుఁడు దాను చూచిన లేక భావించిన యొకానొకదృశ్యమును నిపుణత మెఱయ జీవకళ లుట్టిపడం జిత్రించి చూపఱ సమ్మోహ మందఁజేయును. ఇందును భావనాశక్తియుఁ దత్ప్రకటనమును బ్రధానములు. మనోహర మగుగాన మానందము నెటులు నెలకొల్పునో యటులనే మనోహరచిత్రదర్శనమును ననిర్వచనీయానంద మొసంగును. తాను భావించిన చిత్రరుపును గన్నులఁగట్టినట్లు నెదుట నిలిచి వాదాడుచున్నటులఁ జిత్రించిన దాని మఱపుఁగాన నేరికేని శక్య మగునా? అట్లే సత్కవి తనభావనాప్రపంచమునఁ దాను సృజించినచిత్రరుపుల లలితపదముల మూలమునఁ జూపఱ హృదయఫలకములఁ జిత్రించును. పాత్రోచితము లగు పదములఁ బ్రయోగించియు విషయమునకుం దగినరీతి సొగసైన వర్ణనలం జేసియు వృత్తముల నెదుట సాక్షాత్తుగఁ గన్నులఁ గట్టినటులఁ గల్పించుటయే యన్నిటికన్న మిన్నయగు కవితాలక్షణము. కన్నులఁ గట్టినటులు కలగాంచిన రూప మెదుట నిలిచినటులు నాకృతులు మనములకుం దట్టనియది కవిత గానేరదు. ఈ మహేంద్రజాలకౌశలమునకు నాధార మగుగుణము భావనాశక్తి. కావున నాలలితకళాత్రికమున కవినాభావసంబంధము గలిగి వేఱు సేయ వీలుగానంత దట్ట మగుమైత్రి గలిగియున్నది. అనఁగా గానము చిత్రకళ కవిత్వము వీనిలో నొకదానియం దొకటి యిమిడి యున్న వనుట. అందును "ఉత్తరోత్తరం బలీయః" అనున్యాయ్యమునుబట్టి గానముకంటెఁ జిత్రలేఖనమును జిత్రకళకంటెఁ గవిత్వమును శాశ్వతానంద మొసంగు నని యాశయము. చూడుఁడు- కవికిని మహాయోగికిని భేదము లే దందురు. వీ రుభయులును మోక్షమున కర్హు లనుచుందురు. కాని కవితాశక్తియే యోగశక్తి కన్న మిన్నయని నాయభిప్రాయము. ఇట్లంటి నని నాపైఁ గినియకుఁడు. పరమయోగి, యోగాభ్యాసవశమునఁ దనచిత్తము నాపరబ్రహ్మమున లయించి తద్రసానుభవమున నానందపరవశుఁ డగును. ఇఁక సుకవి యందురా- తన ప్రతి

షమునఁ దనభావనాశక్తిమూలమునఁ దాను గల్పించిన నూతనప్రపం
సర్వసముఁ దై కావ్యరూపమున నందఱకుం జూలొనంగి సహృద
స్తితము తనచే సృజింపఁబడిన బ్రహ్మాండంబునకుం గొనిపోయి యానం
త్య మొసంగి తా నానందించి వారల నానందింపఁజేయును. అంతమాత్ర
గవి యోగిపుంగవునకుం దుల్యుఁ డగునా, యోగి కుండు సిద్ధు లుం
యందు లేమో, కవి కంతమాత్రపు సిద్ధులు గాక యతిశయించిన ప్రభా
సైత ముండవచ్చును.

కవియును యోగిపుంగవునివలె దివ్యదృష్టి త్రికాలజ్ఞత గలిగియుండు
విదితమే గదా! వట్టి తెలియుట మాత్రమ కాక తమగన్నులఁ గట్టిన
ప్రదర్శించి శాశ్వతత్వ మొసంగును. వే యేల యోగిపుంగవునకు బ్రహ్మ
త్తు సైతము కవి యొసంగిన దనక తప్పదు. ఏలయనఁ, గవి బ్రహ్మ యొక్క
భావమును జిత్రింప దానిని మననాభ్యాసవశంబున యోగి బ్రహ్మమున
చి యనిర్వచనీయానందము నొందుచున్నాఁడు.

దేశాంతరవృత్తమునకు.

నా మనిలేన వృత్తి రుచితా సత్కల్పవృక్షే వనే
కాంచనపద్మరేణుకపిశే పుణ్యాభిషేకక్రియా
ం రత్నశిలాగృహేషు విబుధస్త్రీసన్నిధౌ సంయమో
ాక్షంతి తపోభి రన్యమునయ స్తస్మిం స్తపస్యం త్యమీ॥

ద్వీపాంతరవ్యవహారః.

వ సార్థం విహారాంబురాశే స్తీరేషు తాడీవనమర్మరేషు
ంతరాసీతలవంగపుష్పై రపాకృతస్వేదలవామరుద్భిః॥

ఇటు లనేకము లున్నవి- గ్రంథవిస్తరభీతిఁ జెప్పఁ జాలనైతిని. దేశకాల
తులకును గవితకును గలసంబంధము:—కవితకు భావనాశక్తి యెటులు
మో యటులే దేశకాలపరిస్థితులును గారణములు గాకపోవు. ఉద్రే
రసావేశమునకు హేతువు. ఉద్రేకమునకు దేశకాలపరిస్థితుల యావర
మూలము. దేశచరిత్రముల నైపు నొకపరి తిలకింపుఁడు. దేశ మితరుల
ము మహాయుద్ధములతో నిండి యుండిన సమయాన వీరరసప్రధానకావ్య
ను, దేశస్వాస్థ్యము గుదిరి సుఖముగ నున్నప్పుడు శృంగారరసకావ్యము
బయలువెడలినటులు గననగును.

మహాయుద్ధములతో దేశ మల్లలనాడు సమయముననే నన్నెచోడుఁడు, నన్నయ మొదలగు మహాకవు లుద్భవించిరి. ఆకాలముననే యాంధ్రకవిత తల యెత్తినటు లాంధ్రభారతాది గ్రంథములు ప్రబలనిదర్శనములు- ఇటీవల మహమ్మదీయుల దండయాత్రలమూలమున దేశ మల్లలనాడుసమయమునఁ గృష్ణదేవ రాయలమూలమున నొకింత స్వాస్థ్య మలవడినది. అదియు మెఱపుతీఁగవంటిదియై పోయినది. ఆకాలమునసైతము మనోహరశృంగార ప్రబంధము లుద్భవించినవి. ఏల యందురా! అట్టిసంఘర్షణకాలమున నెట్టి జడుఁడైనను గొంచెముగనో గొప్పగనో దేశభక్తిఁ గలిగి యుండుట సహజము. సామాన్యులహృదయములు సైతము వీరరసప్రపూర్ణము లయి యుండును. అట్టియెడ దారాపుత్రాదుల వీడి యుద్ధరంగమున కేగుమహావీరుల హృదయాంతరాళముల నెన్ని భావపరంపరలు మెఱసి పోవుచుండునో యూహింపుఁడు. తనవారి నందఱ విడిచి పోవలయునే యనుదిగులు, పోకున్న మానప్రాణములకుఁ దెత్తురనురోసము, దేశమునకై వినియోగింపని యీ పాడుదేహ మేల కాల్పనా యను తెగువ. ఈ మొదలగు భావపరంపర లెల్ల దొంతరదొంతరలై ముందునకు నెట్టుకొనివచ్చునో గమనింపుఁడు. ఈసందర్భమున పల్నాటివీరచరిత్రమున బాలచంద్రునికథ యెంతయు నిదర్శనము. కావున నుద్రేకమే కవితాశక్తికిఁ బ్రాణాధార మగుకారణము.

భారతరామాయణముల కర్తలగు నాదికవులయుఁ బ్రబంధనిర్మాత లగు మధ్యకవులయు ననుభావముల నొక్కింత చవిచూతము.

కవిత్వమునకుఁ బ్రతిభ, భావనాశక్తి, సందర్భశుద్ధి, పాత్రోచితపద్యరచన ముఖ్యములు. భావనాశక్తి యన విషయముల మనసునఁ బ్రతిబింబింపఁజేయు సామర్థ్యము. ప్రతిబింబించుటయు కాదు. ప్రత్యక్షముగ నవతార మెత్తునట్లు సేయుట. శ్రీరామభరతులు, కృష్ణార్జునులు, భీష్మాభిమన్యులు మొదలగువారిని మన మెన్నఁడును జూడకున్నను నిత్యముం జూచుచు సరససల్లాపము లాడుచున్న యిరుగుపొరుగువారికన్న నెన్నియోమడుంగులు సత్వముం దాల్చినవారై మనలో నిత్యనివాస మేర్పఱిచికొనిరి గదా, ఈరీతి కృత్రిమములసైతము మూర్తీభవింపఁ జేయువారే మహాకవులు. అట్టిభావనాశక్తి లేనిపాండిత్యము జీవము లేనిశరీరముపోలె జుగుప్సాజనక మగును.

మఱి భావనాశక్తి యెట్లలవడు నందురా, అది యొక్కఁడు నేర్పవాఁ

లేఁడు. నేర్పువిధానములును లేవు. కాని వారివారి మనోబలములకొలఁది
ర్ణత సిద్ధించునే గాని వేఱొం డుపాయము గానము. ఈ సందర్భమున
వి యిట్లు నుడివినాఁడు.

"సతతకవిత్వతత్త్వరససంపద యొక్కరి సొమ్ము గాదు భా
రతిదయ సాధవార్ధి కవిరాజులమానసము ల్ఘటంబు లా
యతముకొలంది లభ్యమగు నయ్యమృతంబు"-

అని, కేవల కల్పితముల నైతము సాక్షాత్కారముం దాల్చిన తన
జేయఁజూచినయది గాన భావనాశక్తి నాటకరచనాకౌశలముతో నను
ంచి యుండును. అనఁగా నాటకరచనాశక్తి యలవడినం గాని కావ్యముల
ము యథార్థముగఁ గన్పట్టఁజాలవు.

ఈ నాటకకళాకౌశలము నన్నయతిక్కనాదులలో నెంత పరిపూర్ణతఁ
చినదియు భారతము నొకపరి నైనఁ జదివినవారి కెల్ల విదితమే.

భావనాశక్తిని బ్రకాశింపఁజేయునది ప్రకృతి. మానవహృదయములతో
తరసంయోగము గలప్రకృతులు మూఁడు గలవు.

1. ఆలోచనములు—అనఁగాఁ గార్యకారణములఁ గూర్చియు వస్తుస్వరూ
పాదుల నిర్ణయించుటను గూర్చియు జేయునాలోచనములు.
2. భావములు—అనఁగా, కామము, క్రోధము, రాగము, కరుణ మొద
లగు చిత్తసంచారజనకము లగుభావములు.
3. నిశ్చయము—అనఁగా నేదే నొకదానిం గోరి సాధింపఁ బూని నిశ్చ
యించుకొనుట.

ఇందు భావములు భావనాశక్తి నుద్రేకింపఁజేయుటలో ముఖ్యము లనక
దు. భావనాశక్తి శూన్యు లయి జంత్రపుబొమ్మలకైవడి నిర్వికారులగువారు
ఁ బద్దెములఁ గూర్పవచ్చునే గాని యంతమాత్రమున వారు సుకవుల
యసంభవము.

ఏవృత్తాంతమునైనఁ దాను జూచినటుల వర్ణింపవలె నన్న దాని స్థితి
లును, అందలిపాత్త్రముల కష్టసుఖములును దాను భావించి యనుభవించి
గాని చెప్పుట దుర్లభము. వేయేల తానాపాత్త్రముల లీనము గావలయు.
ద తీచిత్తచాంచల్యమునకుఁ దా వీయ నప్పతింపరు. అట్టివారియం దేదేని
డిత్య మున్నఁ బ్రకాశింపవచ్చునే గాని శిల్పకళ యేమాత్రమును బ్రకా

శింపదు. భావములు, కోరికలు, రసములు వెల్లివిరిసెనేని యట్టివాఁ డూరక మూఁగవాఁడై యుండనోపఁడు. ఏదో విధమునఁ దన భావములఁ బ్రకటించి భారము దీర్చుకొనుచుండును. చూడుఁడు- మన మనుదినమును జూచి నిరసించు వస్తువుల నైతము కవి తనభావనాబలంబునఁ జక్కనిశిల్పముగఁ జిత్రించి మనలఁ దలలూఁపఁజేయును. అట్టిజాలవిద్య కాధారము భావనాశక్తియే గదా!-

అంతియ కాదు కవి తాను బ్రకృతియందు దర్శించుదృశ్యములను హెచ్చించియో తగ్గించియో తనశిల్పమున కనువగురూపముగ మార్చి జీవకళలం దళుకొత్తునటులు చిత్రించును.

ఈ సందర్భమున మహాకవి కాళిదాసు "యద్యత్సాధునచిత్రేస్యాక్రియతే తత్త దన్యథా" అని నుడివి యున్నాఁడు.

భారతకవుల భావనాశక్తి యెంత గభీరమో వివరింప నేరితరము! సమయోచితవర్ణనాప్రావీణ్యమున నీకవిత్రయమున కెవ్వరు నీడు రాఁ జాల రనుట సాహసము గానేరదు. అందును దిక్కనను గూర్చి వచింప నే నెంతటివాఁడను. పనికిమాలిన యలంకారములు వారిరచనములం దెచ్చటను గానరావు. తుదకు వర్ణనాంశములఁ జెప్పునప్పుడు నైతము కథావేగమునకు భంగము గలిగింపనంత తక్కువగఁ జేయుదురే గాని కథను నైతము మఱపొందించునంత దీర్ఘతమములుగ సాగింపరు.

భారత మితరగ్రంథములకన్న నెన్నియో మడుంగులు గౌరవపాత్ర మగుటకుం గారణము విషయము. దానిం బ్రదర్శించినమార్గములు, శైలి మొదలగునవి. అయినఁ బ్రతివానిమనసునకుఁ దట్టిన ట్లెల్ల రచించిన కవిత్వ మగునా! యని యధిక్షేపింతురేమో- కవి యగువాఁడు దన భావానుసారము రచింపవలయు నంటినే గాని, భావముల ప్రకారము వ్రాయువారందఱుఁ గవు లగుదు రని నాయభిప్రాయము గాదు. అట్టివారును రచించిన నేమిలోప మందురా! వారియందును నొకానొకచోఁ బాండిత్య ముండిన నుండవచ్చును. అంతమాత్రమునఁ గవితాంశమునకుఁ బాండిత్యమే యాధారమని చెప్పఁజాలను.

రాత్రిందివములు కష్టించి నిఘంటువులును, ప్రాచీనకావ్యములును వ్యాకరణములును వల్లె వేసినంతమాత్రమునఁ గవితాంశము గల్గనేరదు. తన మనమున నెన్నియో భావములు ప్రభవించినం గదా యితరులహృదయముల భావము లుప్పతిల్లఁ జేయుట. కావుననే కేవలశుష్కపండితులకంటెను లోక

[illegible]

గథాంగములతోఁ బొందిక లేనివి, భావనాశక్తిచే నిరర్గళముగ వచ్చిన స్వచ్ఛం
దధారలును గావు. మఱి యే మాధురా-సామ్యశక్తిచే [illegible] వలెనే
బలాత్కారమున సంకించుకొన్న యదియే. సామ్యములు సైతము వస్తుతత్త్వము
లంబట్టి తటస్థించినవియును గావు. నామాదిభాషాశక్తిచేఁ గృతకము లయినవి.
వే యేల భాషతోఁ జేయ నొకరకపు "కుస్తీ" పంటిది యనక తప్పదు. ఇట్లంటి
దని నాకు వసుచరిత్రయందు గౌరవభావము లే దని యనుకొనకుఁడు. భాషా
జ్ఞానమున కిది మంచియాధారము. పదములలో నెంతటి సత్తువ యున్న దని
చూడఁ గోరువారికి దీనియంత ప్రయోజనకారి మఱి యొక్కటిఁ గానము.

నాటకరసవిచారణ.

—మల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారు- రాజమహేంద్రవరము—

ఇంతకుమున్ను రూపకలక్షణమును గూర్చి రెండువ్యాసములు భారతికి
సియున్నాను. దానితరువాయిగా నిపు డీవ్యాసము వ్రాయుచున్నాను.

దశవిధము లైనరూపకములలో నాటకము మొదటిది. ఆంగ్లీకరణ
లు గాని తెలుఁగుదృశ్యకావ్యము లన్నియు సంస్కృతలక్షణము ననుసరింపక
టకసంజ్ఞనే స్వతంత్రములుగా వెలువడుచుండుటచేతను ప్రదర్శించున దెల్ల
టక మనియే వ్యవహరింపఁబడుటచేతను, మనభాషలో దృశ్యరూపకశబ్ద
లకు నాటక మనెడియర్థమే స్థిరపడుచున్నది.

నాటకములో వీరము గాని శృంగారము గాని ప్రధానరసముగా నుండ
నని ప్రాచీననియమము కలదు. దానినిబట్టి తక్కినరసములు ప్రధానములు
ఁగూడ దని గ్రహింపఁదగును. కాని, అప్రధానములుగా నుండఁగూడ దని
హింపరాదు. ఇందుకుఁ గాళిదాసాదుల శాకుంతలాదులందుఁ గనవచ్చు
ంతరములే దృష్టాంతము. మఱియు నేదైన నొకనాటకమందు నాయికకుఁ
ని, నాయకునకుఁ గాని, యిద్దఱికిని గాని సంబంధించిన చర్యలయం దానా
కథ కనుగుణముగా వీరమో లేక శృంగారమో ప్రధానముగా గోచరింప
నను గాని, ఆనాటకమందలి యితరపాత్రముల మాటలయందుఁగూడ నట్టి
రసమే గోచరింపవలె నన్ననియమమును లేదు; ఆనాయికానాయకచర్య
యం దైనను, అప్రధానములుగా సందర్భములనుబట్టి యితరరసములు గోచ
పరా దన్ననియమమును లేదు. అట్టివే యున్నచో, ఇపుడే సంస్కృతలక్ష
ము ననుసరించినయెడల రూపకరచనయందు వైవిధ్యమే కనఁబడ దనెడి
క్షేపణము వినవచ్చుచుండ నపు డింకను జెప్పవలెనా ? వేళ్ళు వే ఆయి
ను శృంగారనాటకము లన్నియు నొకటిగాను, వీరనాటకము లన్నియు నొక
గాను గనఁబడకపోవునా ? అట్లె యైనచో రసజిజ్ఞాసారసవిచారముల కవకా
మే లేకపోవును. కావుననే రసవిషయమునఁ బ్రాచీను లట్టియసంబద్ధనియమ
ులు గావింపను లేదు; ఒకరిద్దఱో కొన్నిసూచనలు చేసినను పూర్వక
ులు వానిని బాటింపను లేదు. అదిగాక;—

ఒక ప్రధానరసమునకు రసాంతరముతో సంఘర్షణ కలిగినపుడే దాని ప్రాధాన్యమునొక్క విలువ హెచ్చుటయు, దానితోఁ జూపఱచిత్తము తన్మయమగుటయు సంభవించును. అట్లు కలుగదేని ప్రేక్షకునిభావ ముద్బుద్ధముగాక మన్నుతిన్నపామువలె నట్లే పడియుండును. అట్లననేల? రసాంతరసంఘర్షణ లేక శుద్ధముగా నొక్కరసమే వర్ణించిననాటకము లేదా? అట్టిది రంజకము కాదా? అని యడుగవచ్చును గాని నిజము చెప్పవలసివచ్చినచో నట్టి దెందును లేదనియే చెప్పవలెను. రసాంతరసంఘర్షణ గలనాటకములే బహుళముగా నుండుటచే, ఆమాట వాడవలసివచ్చినది కాని, ఆద్యంత మొక్కరీతిగా నొక్కరసమే వర్ణింపఁబడిన దనుకొన్న యేదో యొకనాటకమం దైనను, ఆరసమున కవస్థాభేదము కనిపింపకపోదు. అదియును గనఁబడకుండఁగా నాటకము రచియించుటయు శక్యముకాదు. అట్లు రచించిననాటకము నాటకమును గాదు.

రసము రసత్వధర్మముచే నొక్కటే యైనను, ఆలంబనవిభావనాది భేదములనుబట్టి శృంగారవీరాదిభేదములు పొందునట్లుగా, ఏరసమైనను దనయవస్థాభేదములనుబట్టి యాస్వాదగోచరరూపభేదములను బొందకపోదు. ఆభేదములకును వశముగాక బిఱ్ఱబిగిసికొని కూర్చున్నరసము రాయిగాని రసమే కాదు. ఈవిషయమునకు సంస్కృతనాటకచక్రమున నెన్నియో యుదాహరణములు కనవచ్చును. ఇందు లోకదృష్టాంతము తీసికొందము.

తీపి తియ్యఁదన మనుధర్మమున నొక్కటే యైనను, ఆతీపిలో ననేకభేదములు కలవు. బెల్లము తీపివేఱు, పంచదారతీపి వేఱు; ఈరెంటికంటెను గలకండతీపి భిన్నముగా నుండును. తేనె తీపికిని చెఱకుతీపికిని బోలికయే కనఁబడదు. ఇట్లే, అన్నిరుచులలోను భేదము గోచరించునుగదా! అట్లే, శృంగారమనురస మొకటేయైనను దానికి- అయోగము, సంయోగము, వియోగము- అనుభేదములను లాక్షణికులే కనిపెట్టిరి. అందు, అయోగశృంగారము దృష్ట్యాసఙ్గసంకల్పజాగరకృశతాఽరతిహ్రీత్యాగోన్మాదమూర్ఛావర్ణనలచేతను, సంభోగశృంగారము సల్లాపసంస్పర్శనచుంబనాలింగనాదివర్ణనలచేతను, విప్రలంభశృంగారము శాపప్రవాసబంధనాపహరణాన్వేషణాస్మరణకరణమరణాదివర్ణనలచేతను, ఎన్నెన్నిభిన్నగతులఁ బోషింపఁబడుచున్నదో చూడుఁడు. అట్టిభిన్నగతులే లేక, అయోగము నొక్కచూపు వర్ణించియు, సంయోగము నొక్క సమావేశనము వర్ణించియు, వియోగము నొక్కమరణమును వర్ణించియుఁ

వ శక్య మగునా? అపు డది రస మగునా? ఇం తెందుకు? ఒక్కసారి
నాటకములవైపు దృష్టి త్రిప్పుడు.
స్వప్నవాసవదత్తలోను శాకుంతలములోను మృచ్ఛకటికములోను ప్రధా
శృంగారమే కదా! కాని వానిలోని రసములకు శృంగారశబ్దమునఁ
సతెండును సామ్యము కానరాదు. ఆనాయకులపద్ధతులు వేఱు, ఆనా
సౌశీల్యములు వేఱు. ఆరసములకుఁ గల్గినరసాంతరసంఘర్షణలు వేఱు,
ంల యవస్థాంతరములు వేఱు. వేయేల? ఆరసపోషణవిధానములే
అయినను, ఆమూఁడును మూఁడుదారులు త్రొక్కి మూర్ఖులహృదయ
గూడ నెట్లు రంజింపఁజేయఁజాలియున్నవో చిత్తగింపుఁడు. కావున
ంనను, రసాంతరసంఘర్షణవల్లఁ గాని, అవస్థాంతరసంఘటనమువల్లఁ
సముచితముగాఁ బోషింపఁబడి సహృదయహృదయాహ్లాదకర మగు
నిజము. ఇక్కడ నొక్కమాట.
రసపోషణము సర్వసాధారణము కాదు. అది విశేషప్రతిభాశాలుల
దృశ్యకావ్యేందిరకు, కథౌచిత్యము శరీరము, పాత్రౌచిత్య మారోగ్య
సౌచిత్యము జీవము. ఈమూఁడును ముఖ్యములే యైనను, అం దారో
మిక్కిలి ముఖ్యము. శరీరము సర్వావయవసంపూర్ణ మైనను, ఆరోగ్యము
లేకున్న నది రూపము చెడునట్లు కృశించును; ఆబడుగుదేహమునే
పెట్టుకొని యుండి కళాహీనమై క్రమముగా జీవము క్షీణించును. కావు
ం శరీరపోషణమునకును, అటు జీవరక్షణమునకును, ఆరోగ్యము ప్రధా
ట తెల్లము. అట్లే పాత్రౌచితియుఁ గథకును రసమునకును గూడఁ
గలిగించును. పాత్రములు సముచితముగా నున్నంతసేపును రసము
గాఁ బ్రవహించును. అవి తప్పుదారి త్రొక్కినా, ఇది యెక్కడనో
ంచును. మఱి కనఁబడదు. కావున నాటకరసశోభ యంతయుఁ బాత్ర
ముపై నాధారపడి యున్నదనుట ధ్రువము.
పాత్రపోషణము రసపోషణముకంటెను క్లిష్టమైనది. అది నాటకజీవ
ముపోంగఁజేయు నాధార మగుటయే యందుకుఁ గారణము. కొన్ని
ములలో నిపుడు, ఇంద్రబృహస్పతియుధిష్ఠిరకృష్ణార్జునులవంటి యుత్తమ
ులసంభాషణ మానాయకులశీలములకే కాక యాయానాటకములయం
ములకును లోపము దెచ్చునట్లుగాఁ గనవచ్చుచున్నది. అందుచేతనే పా

త్రపోషణము క్లిష్ట మని చెప్పవలసివచ్చినది. ఇప్పుడు రంగస్థలములఁ బ్రదర్శింపఁబడు నాటకములను జక్కఁగాఁ బరిశీలించినచో రసపోషణ పాత్రపోషణము లెట్లున్నవో, యెట్లుండవలెనో గోచరించు ననుటకంటె నిప్పట్టున వానింగూర్చి యధికముగా వ్రాయఁజాలను. ఇఁక నీప్రసంగ మిట్లుంచి నాటకమునం దేదో యొకటి ప్రధానరస మన్నను, రసాంతరసంఘర్షణవల్లనే దానిప్రాధాన్యము యొక్క విలువ హెచ్చు నన్నవిషయమునకు నుదాహరణముగా నుత్తరరామచరిత్రనాటకమును గ్రహించి యించుక పరిశీలింతము. *

ఉత్తరరామచరిత్రమునఁ బ్రధానరసము విప్రలంభశృంగార మని కొందఱును, కరుణ మని కొందఱును, పత్రికావాదము సలుపుచుండుట చదువరులెఱిఁగియుందురు. మన కిపుడావివాదముతోఁ బనిలేదు. నేను దీనిని 1909లో నాంధ్రీకరించి ప్రకటించినపుడు పీఠికలో నిందలి ప్రధానరసము సకరుణమైన విప్రలంభ మని వ్రాసియున్నాను. ఇప్పటికిని నాయభిప్రాయ మదియే.

మహాకవి భవభూతి యీనాటకము దుఃఖాంతముగా సమాప్త మగుట కిష్టపడక రామునికి మరల జానకీసమావేశము గలిగినట్టు లంతర్నాటకమున వర్ణించెనే కాని, ఆసమావేశము సత్యముకా దని యీక్రిందిమాటలవల్లనే స్పష్టపడును. "సీత — అమ్మా! ఈజీవలోకపరాభవ మనుభవింపఁజాలను. నన్ను నీలో విలయము చేయుము.

వసుంధర—నామాట విని పాలువిడిచిపెట్టునంతవఱకు నీపిల్లలను జూచుకొనుచునుండుము తరువాత నీకిష్టమైనట్లు చేసెదను.

రాముఁడు—హా సచ్చరిత్రదేవతా సీతా! దీనినిబట్టి నీవు లోకాంతరమున విశ్రమించియున్నా వనుట నిశ్చయము"

పైవిషయమును రామునియీక్రింది వాక్యములు గూడ బలపఱచుచున్నవి.

"వానరసేన గూర్చుకొని వారిధిదాఁటి విచిత్రమైనక
య్యానకు లోక మద్భుతమునందఁగ రావణుఁగూల్చుదాఁక ము
న్నైనవియోగ మోర్చుకొననయ్యె, ననంతము ఘోరమైన యీ
జానకివిప్రలంభ మిఁకఁ జచ్చెడిదాఁక సహింపనయ్యెడిన్"

---

*ఈనాటకమును నేనాంధ్రీకరించితిని గావునఁ బాఠకులెల్లరకును తెలియుటకై యందలి శ్లోకములకు బదులుగాఁ దెలుఁగుపద్యము లుదాహరింతును.

అయినను కవి నాటకము శుభాంతముగా సమాప్తి నొందించుట చేతను,
ార్యాభర్తలవియోగదుఃఖముతో నిండిన దగుటచేతను, ఇందలిరసము
ావిప్రలంభ మనవలసివచ్చినది, గాని, లేకున్న నిందుఁ బ్రధానరసము
మనియే చెప్పవలసివచ్చును. దీనివల్ల నాటకలక్షణమున కవిరుద్ధముగా
విప్రలంభశృంగారము ప్రధాన మైన దనియు, దానికిఁ గరుణముతో
ర్షణము సంభవించిన దనియు విదిత మగును. ఇఁక నిందలి రసపోషణవి
మెట్లున్నదో చూతము. భవభూతిమహాకవి ప్రస్తావనలోనే-

అవనిపుత్త్రి మహాసాధ్వి యఖిలపూజ్య
మైన వైదేహియెడ నిఁక లాఘుజనము
క్షసునియింట నుంటయే లెక్క చేయు
మహాగ్నిపరీక్షను నమ్మఁబోదు."

"కాని యీలోకాపవాదము మనమహారాజు చెవిని బడెనేని మిక్కిలి
ము సంభవించును జుమీ! అయినను మునీంద్రులును దేవతలును సర్వవి
ల శ్రేయస్సు సమకూర్పఁగలరు."

అనునటీసూత్రధారుల సంభాషణమున లోకాపవాదరూప మయినప్ర
ాంకార్థమును, శజ్జన్యమైన సీతాప్రవాసవిప్రయోగమును, ఆమెను గంగా
ావసుంధరాదులును వాల్మీకియు రక్షించుట యనునితరాంకార్థమునుసూ
ుచుఁ గథాబీజమును విప్రలంభరసమునఁ దడిపి నాటి, ఉద్దిష్టరసోచితము
గల్పించిన వసిష్ఠసందేశమునకు రాముఁడు-

"ప్రజలయారాధనంబె నా ప్రాణపదము
దానికై స్నేహమును గాని దయను గాని
సౌఖ్యమును గాని తుదకు నీజనకతనయఁ
గాని విడిచెదఁ జింత యింతేని లేక"

అని సమక్షమున నున్నసీతకూడ మెచ్చునట్లుగా బదులు పలికిన దాన
సూచక మగు నుదారవచనముల దోహద మొనర్చి, దుర్ముఖునివలన సీతాప
దము విని దుఃఖించి "దేవి! నీపాదపద్మస్పర్శము రామునిశిరస్సున కిదియే
పటిది" అని కన్నీరు విడుచుచు నిద్రించుచున్న సీతపాదము లొక్కసారి
త్తిని బెట్టుకొని యామెను విడిచి వెడలిపోవు రామునిదురంతసంతాపమును
కటించుట యను నెపమున మొలకెత్తించెను. కవి యిట్లీయంకమున నాది

యందు విప్రలంభము సూచించి యంతమందు దాని రూపము గనఁబఱిచియు మధ్యభాగమున నందందు విప్రలంభశృంగారచ్ఛాయ కనవచ్చునట్లుగా శృంగారమునే వర్ణించెను. అది సముచితమే. అతిపవిత్రము నతిగాఢము నైనసీతారాముల యన్యోన్యానురాగమును దనివిదీఱ నాస్వాదించినపుడే కాని తరువాత వర్ణింపఁబోవు వారిదురంతవియోగసంతాపము సామాజికులహృదయముల నొక్కమాఱుగాఁ జుఱుక్కున నాట దనెడియుద్దేశముతోనే కవి యట్లు వర్ణించెను. అందుకే చిత్రప్రదర్శనము తెచ్చిపెట్టెను. అందును, ఏవి రాముని నిర్మల ప్రేమామృతమున సీతహృదయము నోలలాడించి పరవశముగావించునో ఏవి యాయనుకూలనాయకుని నిష్కల్మషహృదయము విప్పి సాభిజ్ఞానముగ జానకికన్నులకుఁ గనఁబఱుచునో, అట్టివిషయములే ముఖ్యముగాఁ బ్రదర్శించెను. అదేకదా రసపోషణపద్ధతి! ఇట్లు చిత్రప్రదర్శన మొక్క రసపోషణమునకు నిదాన మగుటయే కాదు. మొత్తము నాటకకథ కంతకును మూలాధారమై నిలిచినది. అదిగదా కథాసన్నివేశపద్ధతి!

తనమూర్ధాభిషేకమహోత్సవము చూడవచ్చిన జనకమహారాజు కొన్ని దినము లుండి మరల మిథిలకు వెళ్లుటచేఁ దండ్రి వెడఁబాటున వికలచిత్త నైన ప్రియురాలి మనోవేదన నసాధారణ వినోదోపాయమున నపనయించి యామెమనస్సు త్రిప్పుటకై రాముఁడు చిత్తరువు నిర్మింపఁజేసినట్లు కవి యామెనిచే నొక్కమాటపలికించెను గాని,కథాసన్నివేశమున కనుగుణము లైన ప్రయోజనము లెన్నో యాచిత్రప్రదర్శనమున నిమిడియున్న వనుట నిజము. ఇంక నొక్కగంటలో సీతారాములకు దీర్ఘవియోగము సంభవింప నున్నది గావున ఆయనుకూలదంపతు లావివాహముగా గృహమందును వనమందును చిన్నతనమునను యౌవనమునను మనసారఁ గ్రోలిన యనురాగరసమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని యానందించుటకును, తనవియోగమున రాముఁడు పడ్డశ్రమదుఃఖములను సీత చూచి తనయెడ నతనికిఁ గలనిత్యసత్యప్రేమ నింక నెక్కుడుగ విశ్వసించుటకును, గర్భములోని కుశలవులకు జృంభకాస్త్రదానము చేయించుటకును, సీతను గంగావసుంధరల కప్పగించుటకును, వసిష్ఠుని యానతి కనుగుణముగా సీతకోరిన గంగాస్నానతత్తీరవిహారరూపమైన గర్భవాంఛ ననుగ్రహించుటకును, ఆకోరికయే నెపముగా లోకాపవాదభీతుఁ డైనరాముఁడు సీత నడవిలో విడిచిపెట్టించుటకును, రాఁబోవుసంకటములలోని కథారసములకు రా

ు వేయుటకును, గ్రంథకర్త చిత్రప్రదర్శనము కల్పించెను. ఇఁక నిందు
ర మెట్లు వర్ణింపఁబడెనో చూతము.

దేశకాలవేషాదిక మైనవిభావము కారణముగాఁ బరస్పరానురక్తు లగు
నవంతులయానందాత్మక మైన సుఖానుభవమే రతి. అదియే శృంగా
ఇందుకు దేశవిభావకారణ మగుసీతారాములసుఖానుభవముచూడుఁడు-

—। ప్రస్రవణాద్రిదర్శనము విషయము ।—

ఁతువె లక్ష్మణుండు బహుధా పరిచర్యలు చేయ దానిపై
లకొచు నున్నయాదినము? లాసరసోదకగౌతమీనదీ
ఁతువె? దానిచెంతఁ బులినంబుల ముచ్చటలాడుచున్నియుం
ఁతువె? నాఁటివర్తన మెడం దలఁతే లలితాంగి జానకీ!

మఱియు నొక్కమాట. ఇది యెప్పుడైనఁ దలఁచెదవా ప్రేయసీ!
క్షాకబాహుతోడ నొడలుబ్బఁగ బిగ్గఁ గవుంగిలించి ను
క్షిళు లొక్కటై కదియ నెమ్మదిగా మన మేమియేమి యో
క్కువమీఱు మాటకయి మాటగ ముచ్చట లాడుకొంచు ను
క్కడినాఁటిరాత్రి నలుయామము లంతనె యంతరింపవే?"

(అలసిపోయిన సీత బుజమును దనమెడమీఁదఁ జేర్చుకొని రాముఁడు
సంతోషముతో)

అరయంజాలను దుఃఖమో సుఖమొ మూర్ఛావస్థయో నిద్రయో
రళావేగమొ మత్తొ నీవు ననుదాఁకం బుట్టి నాయింద్రియో
త్తరముం ద్రొక్కి మనోవికార మొకఁ డేకాకారమై లేచి యాం
రచైతన్యము నంతలోఁ గలఁచు నంతం దేర్చునేమే సఖీ!

—ఇందాశ్చర్యమేమి? మీనిశ్చలానుగ్రహ మట్టిది.

ుఁడు—అవుర నీమాటలరయఁ గర్ణామృతములు
మానసరసాయనంబులు మ్లానజీవ
పుష్పవికసనములు నంగమోహనంబు
లగుచు నానందపెట్టు న న్నంబుజాక్షి!"

ఇంక నిట్టి వెన్నో కలవు గాని గ్రంథవిస్తరభీతిచే నుదాహరింపనైతిని.
ర్ధవము తప్పక హాయిగొలుపు శృంగారరసమర్యాద కీయుదాహరణములు
లవా ? కాని విప్రలంభచ్ఛాయతోడి శృంగారమునకుఁ గూడ రెండుమా

8

టలు చదువుదము. తనకౌఁగిలి నానుకొని నిద్రించినసీతను జూచి రాముఁడు-

"నానిలయంబులక్ష్మి యిది నానయనామృత విూమెతాఁకు నా
మేన నలందుచందనము, మేలగుముత్యపుదండ నామెడం
బూనిన యీభుజంబు తనపు న్నను నీమెకుఁ జెందినట్టిదే
దైనను, గాని యీమెవిరహంబు భరింప నశక్య మెంతయున్"

అన్నమాటలలో, పైమూఁడుపాదములందును బ్రియాసౌందర్యసౌశీల్యాస్వాదరూప మగుశృంగారము గోచరించుచున్నది, నాల్గవపాదములో ననుభూతవియోగ స్మరణముతో నాగామివిరహము సూచిత మగుచున్నది. ప్రస్తుతసంబంధియు భిన్నార్థము నై యాకస్మికముగ వచ్చిన యిట్టిమాటకు గండ మని లాక్షణికులు పేరుపెట్టిరి. ఇట్లు రాముఁ డనుకొనుచుండఁగానే దుర్ముఖుఁడు వచ్చి లోకాపవాదము నెఱిఁగించెను. అది మొదలుగాఁ దక్కిన ప్రథమాంక కథ యంతయు విప్రలంభముతోనే నిండిన దగుట విదితమే కదా! మఱియు నిందే హావభావవిభావాదివర్ణనమున శృంగారమును బోషించుచు దాని ప్రక్క భార్గవ శూర్పణఖాదర్శనమున భయానకమును, సీతాహరణదర్శనమునఁ గరుణమును, వర్ణించుచు దానికి మెఱుఁగుపెట్టిన భవభూతిరసపోషణచాతుర్యము నిం దెంతని వివరింపనచ్చును? దీనివలన రసాంతరసంఘర్షణము లేక యేరసమును శోభిల్ల దనుటమాత్రమే మన మిపుడు గ్రహింపఁదగును.

తరువాత ద్వితీయాంకమున సీతావృత్తాంతము స్మరించు నాత్రేయీ వాసంతీసంభాషణ మంత యుఁ గరుణమయ మనియే చెప్పవచ్చును. రాముఁడు శంబూకవధ నెపమున జనస్థానమును, బంచవటిని, బ్రవేశించి మున్ను సీతతోఁ గలసినివసించిన యాయాప్రదేశములు చూచి విచారించు సందర్భమున నున్న కథాభాగమంతటను,నాటకలక్షణమునకు లోఁబడి విప్రలంభశృంగారముకూడ స్ఫురించుచున్న దనవలసి వచ్చునేమో కాని నిజమున కందు, కరుణమే విస్తరిల్లిన దని చెప్పవలెను. ఇందుకు రాముని యీక్రిందిమాటలే ప్రమాణము.

"తనువుననుండియుండి యెగఁదన్నెడు తీవ్రవిషద్రవంబు రీ
తిని, మును డొక్కలో నణఁగి దెబ్బఁజలించిన ముల్కిముక్కలా
గున, సెలలెత్తి బద్ధలగు గుండియలోని రణంబుమాడ్కి, నా
కొనుకటిశోకమే మరల వేపఁగఁ జొచ్చెను నూతనంబుగా."

"అక్కట! యింట నున్నగతి నాకమలాక్షిని గూడి పెక్కు నా
ళ్ళెక్కెడనుంటి? దేనికథ లెప్పటికప్పుడె యూరుచుండు మా

కక్షమనీయపంచవటి నానతి మాపిన పాపి రాఘవుం
డాక్షఁడు నిప్పు డెట్లు కనునో? చని చూడక యెట్లు పోవునో?"

'ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే' అను ప్రసిద్ధికిఁ బాత్రమైన యీనాటకమందలి కథాకల్పనము నిరుపమాన మగుటచే నిందీగుణ మున్నది యిది లేఁదని చెప్పవలసిన యవసరమే కనఁబడదు గాని, అందును, ప్రథమాంకమందలి చిత్రప్రదర్శనము తృతీయాంకమునందలిసీతారామసమాగమము సప్తమాంకమందలి యంతర్నాటకము ననునవి మూఁడును నాటకేందిరకు మూఁడురత్నహారము లనుట యతిశయోక్తి కాదు. మఱియును—

"కవి చతురానన ప్రతిభఁ గల్పిత మైన విచిత్రసృష్టికిన్
దవిలినదేశకాలసురదానవమానవవృత్త మెల్ల ని
క్షున మనునట్లుగా నెదుటఁ గూర్చి చూపఱ చిత్తముల్ సుఖా
ర్ణవమున నోలలార్చు కృతిరాజము రూపకమే తలంపఁగన్."

అనులక్షణమునకు లక్ష్యముగాఁ దగిన యిందలితృతీయాంకమునఁ గవి యుద్దేశించిన సకరుణవిప్రలంభము మూర్తీభవించి రాతినిగూడఁ గరఁగించునట్లున్న దనుటయు నతిశయోక్తి కాదు. అదియుంగాక, గంగా యమునా సరస్వతులవలె విప్రలంభ కరుణ సంభోగశృంగారములు కొంతవఱకైన నెడఁ గలసి ప్రవహించుటయే దీనిప్రత్యేక ప్రశంసకుఁ గారణ మనుటయు యథార్థోక్తి కాక పోదు. ఇట్లు శృంగారాదిరసములు స్ఫురించుచున్నను, ఈనాటకమందలి విప్రలంభము విశేషించి దుఃఖాస్పదమే యగుటచే, కవి యిందలి ప్రధానరసము కరుణమనియు శృంగారాదు లప్రధానరసము లనియు స్వాభిప్రాయమును తమసా వాక్యమున నిట్లు వెల్లడించియుండెను.

'కరుణరస మొక్కటే వేఱుకారణముల, వేఱువేఱువిధంబులమాఱుచుండు
సలిలమొక్కటె బిందుతుషారభంగ, బుద్బుదావర్తరూపముల్ పొందునట్లు'

ఈయభిప్రాయము సౌచిత్యమును గొంతపరిశీలింతము.

రంగము పంచవటి రాముఁ డచ్చటికిఁ గార్యాంతరప్రసక్తిచే వచ్చెను గాని సీత కనఁబడు నని రాలేదు. ఆవిరహ మట్టిదగుటచే నతని కట్టిసంకల్పము జనించుటకే వీలు లేదు. ఇంకనో, గంగాదేవి పన్నినయుపాయమును బట్టి కుశలవుల జన్మదినోత్సవసందర్భమున సూర్యు నారాధించుట యను నెపము పెట్టి తమసాదేవి సీత నచ్చటికిఁ గొనివచ్చెను గాని యిఁకఁ దనజన్మములో రాముని దర్శింతు నన్నయాశ యామెకును లేదు. అట్టియెడఁ బరస్పరసందర్శనమున

నిరాశ చెందియున్న వారి యవస్థలఁ గరుణముగాక విప్రలంభ మెట్లు గోచరించును? కాని యిం దొక్క విశేషము.

సీతారాములు చిరకాలము నివసించిన పంచవటిలోఁ బ్రవేశించిరి. అందలి చిరపరిచితము లయిన ప్రదేశములును మృగపక్షిపాదపాదులును వారిస్నేహసల్లాపక్రీడాదులకు సాక్షులయి యున్నవి. అవి వారికిఁ గనఁబడక మానవు. వాటిని జూచి తమపూర్వవృత్తాంతము స్మరించుకొని తమవియోగ మానాఁడే వచ్చినట్లుగా వారు దుఃఖింపక పోరు. అపట్టున వారిచేష్టలయందు విప్రలంభము గోచరించుట సహజమే కాని యదియుఁ గరుణమయముగానే యుండుననుటయు సహజమే. వారిద్దఱికిని బ్రాణసఖియు వనదేవతయు నగు వాసంతి రామునికిఁ దోడు, ఆదంపతుల శ్రేయమే కోరుచున్న తమసాదేవి సీతకుఁదోడు, వారిద్దఱికిని వీరిద్దఱు కనఁబడరు. వీరిమాటలు వినఁబడవు. వీరిరువురికిని వారిరువురు కనఁబడుదురు. వారిమాటలు వినఁబడును.

"విమానరాజనూ!" యన్న రామునికంఠస్వరము వినఁగానే, ఉఱుము విన్న బాలమయూరికిఁబోలె సీతకు విలాసరూప మగుసాత్త్వికభావ ముదయించెను. చిక్కి పాలిపోయియున్న యతనిఁ జూడఁగానే యామెకు విరహవికారమైనమూర్ఛ వచ్చెను. పంచవటిని జూడఁగానే హృదయమున దాఁగియున్న విరహదుఃఖ ముబుకుటచే రామునికి మూర్ఛ వచ్చెను. అతని యవస్థ చూచిన సీత హృదయమును దుఃఖాగ్ని దహించెను. ఈపట్టున శృంగారవిప్రలంభకరుణము లెట్లు మెలివేసికొనుచున్నవో కనిపెట్టుచుండుఁడు.

సీత రాముని లేపనెత్తెను. రామునియానందమునకు మేర లేదు. సీత "నా కిపు డిదే యెక్కువ" యనుచుఁ బతిస్పర్శసుఖపరవశ యయ్యు నయ్యానందమును శంకాభయములతో నాస్వాదించెను గాని, రాముఁడు సీత కరస్పర్శమున జనించిన పరమసుఖమున మైమఱచి, తమ యప్పటివియోగము మాటయే మఱచిపోయి జానకితో నున్నట్లే యి ట్లానందించెను.

"పరమాహ్లాద మొనర్చి జీవనము నాపాదించి రక్షించునీ
కరసంస్పర్శము మున్నెఱింగినదె నిక్కంబౌర! చిత్తవ్యథా
భరజాతం బగుమూర్ఛ నిప్పు డిది పోవం ద్రోసి యానందసం
భరితం బౌజడభావ మంగములఁ బర్వంజేయు నూత్నంబుగా".
"ఘనవియోగమున నాకస్మికఘటనచే బరవశం బయి మ్రానుపడినయట్లు
భర్తదుఃఖంబునకు దుఃఖపడినయట్లు, ఘనతరంబగు ననురక్తిఁ గరఁగినట్లు"

సీతహృదయ మానందించెను. మరల నింకొకసారి రాముఁడు మూర్ఛిల్లెను. సీత యతని స్పృశించినది. రాముఁడు మూర్ఛదేఱి యామెచేయి పట్టుకొని వాసంతితో—"ప్రేయసీసంస్పర్శసంజనిత మైనశృంగారభయముచే నానందమగ్న మై నాయొడలు పరవశ మగుచున్నది. ఈచెయ్యి నీవుకూడఁ బట్టుకొనుము" అనుచు స్పర్శజన్యరతి ననుభవించెను. చేయూడఁదీసికొని యు-

సీత—"మగనిఁ దాఁకినసుఖముచే గగురుపాటు
చెమట కంపంబు గదురు నీ విమలతనువు
గాలిఁ గదలుచు వాన చుక్కలకుఁ దడిసి
మొగ్గదొడిగిన కడిమిసొంపును వహించె."

అని తమస యన్నట్లుగా సాత్త్వికభావంబు లంకురింప నానందపరవశు రాలయ్యెను. చూచితిరా! కరుణములో విప్రలంభములో సంభోగశృంగార మంత చక్కఁగా నిముడునట్లు వర్ణించిన కవిరసపోషణచాతుర్యము! ఇఁకనో, భార్యాభర్తృవియోగమునకు సంబంధించిన దగుటచే విప్రలంభముపేరుగూడ నెన్నంటి వచ్చుచున్నను, ముందుముందు కరుణమే సార్వత్రికమై రసాంతరసంఘర్షణ గాంచుచుఁ దఱిమెనఁబెట్టినట్లు తళతళలాడుచుండును.

పా లెంతతియ్యగా నున్నను, పంచదార కలసినప్పటితీపి రాదు. అట్లే రస మెంతయాస్వాద్యమైనను రసాంతరము కలసినప్పటి మాధుర్యమును దానికిరాదు. వీరమునుండి యద్భుతమును, రౌద్రమునుండి కరుణమును బుట్టునట్లే కరుణమునుండి క్రోధముగూడ జనియించి యాస్వాదగోచర మగును. ఇందుకీయుదాహరణములు చూడుఁడు.

"రాముఁడు—ఓపౌరజానపదులారా! మహాత్ములారా!
జానకి యింటనుండుట యసమ్మతమయ్యెను మీకుఁ గావునన్
గానఁ దృణంబుమాడ్కి విడనాడితి మీ కపుడైన జాలి యిం
తేనియుఁ బుట్టెనే? మది దహించెడు నప్పటిభావముల్, దయా
హీనుఁడ దిక్కులేక యిపు డేడ్చెద మీర లనుగ్రహింపుఁడీ!"

మఱియును జనకుఁడు (నాల్గవయంకము) సీతను దలఁచి దుఃఖించి "హాకుమారీ! పతివ్రతాశిరోమణీ!

"అనుచితనింద భర్త విడనాడినయట్టి పరాభవంబు కా
ననగతి కాన్పువేదన యనన్యసహాయత దుఃఖవార్ధి ముం

“నీదు మొలకెత్తునభిలాషకాదియైన, బీజమును ముందుగా దుష్టవిధిహరించె
హృదయమా! యెక్కడైనను మొదలుకోసి, నట్టితీఁగకుమొగ్గలుపుట్టునొక్కో?”

అని విచారించుటయు, తన్ను లాలించిన సుమంత్రునితో “పెదనాయనగా రనపత్యులై యుండ సూర్యవంశమునకుఁ బ్రతిష్ఠయేది?” యనుటయుఁ గథతోఁ జక్కఁగా నతికిన భవభూతి పూర్వోక్తమయిన రససంకీర్ణతను మనస్సున నుంచుకొనియే లవునిచే “అబ్బా! రసక్రమము మిశ్రీకృత మగుచున్నది” అని పించెను. రసాంతరసంఘటనము చేతనే రసముయొక్క విలువ హెచ్చుననుట కీనాటకకర్త వచనమే పరమప్రమాణము. ఇఁక నీనాటకప్రాణములలో నొకటి యైనవిషయ మిం కొకటి యున్నది. అది రామకుశలవుల సమావేశరంగము. ఈనాటకమందలి ప్రతిరంగము ప్రదర్శనమున రక్తి కట్టునదే యైనను, దీనివలె సామాజికులను చిత్రప్రతిమలఁ గావించునది యంతర్నాటకరంగము తప్ప వేఱు లే దేమో యని నాయనుమానము. ఇందలి వీరభక్తివత్సలకరుణ శృంగారవిప్రలంభముల యేకీభావమే యిందుకుఁ గారణము.

దాండాయనునివల్ల లవునికిని రామసేనకును సంగ్రామము సంభవించినమాట విని కుశుఁ డుగ్రుఁడై విల్లుచేపట్టి వీరోక్తులు పలుకుచువచ్చుచుండ నతనిఁజూచి రాముఁడు “ఈపాపఁడు వచ్చు వీరరసభాసురమూర్తియొ దర్పమోయనఁగ” అనుచు శాంతముగా నతనిఁ బ్రశంసించెను. అపుడు లవుఁ డన్నను గలసికొని రామాయణకథానాయకుఁడైన శ్రీరామమూర్తి యిచ్చట నున్నాఁడు, వినయముతో రమ్మని చెప్పఁగా నతఁ డందు కంగీకరించి యట్లే వచ్చి ఆమహనీయునింజూచి భక్తిరసం బుప్పతిల్ల,

“ఏమియనుభావ మేమిరూ పేమిమహిమ!
అహహ! రామాయణకవీంద్రుఁ డనఘుఁడైన
యర్హనాయకు సమకూర్చి యర్హదివ్య
ఫణితి వాగ్దేవి నుపయోగపఱిచెఁగాదె”

అనుచు స్తుతించి రామునికి నమస్కరించె. రాముఁడు నతనిఁ గౌఁగిలించుకొని పుత్త్రాలింగనసంజనిత మగు నానందాబ్ధి నోలలాడెను. మువ్వురు నొక్కచోఁ గూర్చుండిరి. రాముఁడు కుశలవులయాకారసంపద పరిశీలించి వారు తనపుత్త్రులే యని సాభిజ్ఞానముగాఁ దనమనస్సునకు సరిపెట్టుకొనుచు వీరి నడిగి తెలిసికొందునా యని కన్నీరు విడిచెను. ఈసందర్భమున లవుఁ డన్నమాటకు బదులుగాఁ గుశుఁ డిట్లు పలికెను.

"ఆఁ తమ్ముఁడా! ఏమిది?
ఆమెను సీతలేని బ్రతు కక్కట! దుఃఖము రాదె యెవనికిన్?
ప్రేయసి పోయినన్ జగము పెద్దయరణ్యము, వారిప్రేమ మ
క్షయ మపార మీవిరహసింధువు, దీని నెఱుంగవొక్కొ? రా
మాయణ మెన్నఁడుం జదువనట్టులు ప్రశ్నలు వేయఁజూతువే?"

రసము నటనిష్ఠము కాదు కాని, ఇందలి ప్రతివాక్యము చదువునపుడును అనుకార్యకుశుఁడు గూడఁ గంటనీరు పెట్టకపోఁ డనుచో, కరుణరసమూర్తియై యెదుట నున్న యనుకార్యరాముని జూచు సామాజికుల హృదయము కరుణాపారము గాంచుననుట కాశ్చర్యమేమి? తరువాత-

లవుఁడు చదివిన శ్లోకమున రాముఁడు మందాకినీతీరవనవిహార సమయమందలి సీతతోడి ప్రణయక్రీడాప్రసంగము స్మరించుకొని తన్మయుఁడై సీతను మనసున నిలిపి సలజ్జస్మితస్నేహముగాఁ బలికిన యీ క్రిందివాక్యముల నతనిభావ మెట్లు స్ఫురించుచున్నదో చూడుఁడు.

"శ్రమజలశీతలం బయి నిరాభరణోజ్జ్వల కర్ణపాళిర
మ్యము నయి పత్త్రభంగమలినాకృతిఁ జెందని చెక్కులన్ మనో
జ్ఞమునయి యేటిగాలి కలకల్ చలియించి వడంగ, వాని మ
ధ్యమునఁ జెలంగుఫాలరుచ లారిన నాఁటిమొగంబు నెంచెదన్"

మహాకవి భవభూతి సకరుణవిప్రలంభమును ప్రధానరసముగాఁ గైకొనియు, కథౌచిత్యమునకుఁ బాత్రౌచిత్యమునకు సరిపడునట్లుగా సహృదయహృదయరంజక మగునట్లుగా రసాంతర సంఘర్షణము గావించుచు రసౌచిత్యము పాటించుచు నీ నాటకమును శుభాంతముగా సమాప్తి నొందించుచు,

"కనకవిగ్రహమూల మీకనకగాత్రి, పుణ్యచారిత్ర నీదేవి భూమిపుత్త్రి
యీమె సహధర్మచారిణి యైమెలంగ, నశ్వమేధం బొనర్పు ధర్మానురక్తి.

అనుచు నరుంధతిచే సీతను రామునికప్పగింపఁ జేసెను. నేను నీవ్యాసమును పాఠకలోకమున కప్పగించితిని. ఇట్లు నాటకరసవిచారణ చేయుసందర్భమున నేను గావించిన రసనిరూపణమందును, రసవిచారణకై యుదాహరణముగాఁ గైకొన్న యుత్తరరామచరిత్రరసమును బరిశీలించుటయందునుగల లోపములను మన్నించిపాఠకులు గుణములు గ్రహింతురుగాక యని కోరుచున్నాను.

ముద్రారాక్షసము.

—ఓలేటి వేంకటసుబ్బారాయశాస్త్రిగారు—విజయనగరము.

విశాఖదత్తమహాకవి రచించిన ముద్రారాక్షసనాటకము నాటకలోకమునఁ బ్రఖ్యాతిఁబడసిన విషయము సర్వజనవిదితమే. ఈకవి చాల శ్రమపడి తన గ్రంథమును నిపుణముగా రచించియున్నాఁడు. ఈనాటకమందలి ప్రధాన రస, నాయక విషయముల వాదోపవాదములు జరుగుచున్నవి. ఆవాదముల విషయమున నాకుఁదోఁచినరీతిగఁ గొంతవఱకు విమర్శించి సహృదయలోకమునకు వెల్లడింప నుత్సాహము గల్గుటచే దీనిని వ్రాయఁబూనితిని. కాన దీనిలో నున్నగుణలేశముల గ్రహింప సహృదయులగు విమర్శకులఁ బ్రార్థించుచున్నవాఁడను.

కావ్యమునకు రసమే జీవనము. జీవనము లేని యేదియు శోభింపదు. అట్టిజీవన మగు నంగిరసముఁగూర్చి పలువురు పలుతెఱంగుల నద్భుత మనియు వీర మని యు ను వాదములు జరుపుచున్నారు. అద్భుతవాదు లీక్రిందియుక్తులఁ జూపుచున్నారు.

(1) వీరరసమునకు స్థాయి యగునుత్సాహమున కాలంబనవిభావము క్షత్రియుఁడు గాని వీరభటుఁడు గాని కావలయును. ప్రకృతనాటకమున నాలంబనవిభావముగా, చంద్రగుప్తుని దీసికొనిన నతఁ డుదాసీనుఁడును, శూద్రుఁడును గాన నర్హుఁడుగాఁడు-చాణక్యుని దీసికొనిన నతనియందు నుత్సాహ మున్నను క్షత్రియవీరభటాన్యతరుఁడు గాక బ్రాహ్మణజాతివాఁ డగుట నర్హుఁడు గాఁడు. కాఁబట్టి యిట నంగి వీరరసము కాకపోఁగా నద్భుతమే ప్రధానరసము.

(2) వీరరసమునకు స్థాయి యగునుత్సాహమున కుద్దీపనవిభావాదులు ప్రకృతనాటకమున నసమగ్రముగా లక్ష్యము లగుచుండుటచేతను నద్భుతరసస్థాయి యగువిస్మయమునకు విభావాదు లన్నియుఁ గాన్పించుటచేత నిట ప్రధానరస మద్భుతము.

(3) వ్యాఖ్యాకర్తలు "కర్తా సౌ నాటక స్యాద్భుత రసవిలస త్సంవిధాన ప్రవీణః" "అద్భుతరసవిషయక స్యాస్య నాటకస్య" మొదలగువానిచేఁ బ్రధానత్వ మద్భుతమునకే యిచ్చిరి.

(4) సామాజికులచే వీరరస మనుభూయమానము గాక యద్భుతమే యనుభవింపఁబడుచున్నది.

(5) అంగీకరించినవారు నద్భుతమే ప్రధానరస మని భావించి యాంగీకరించిరి.

"అద్భుతరసే హి విస్మయః స్థాయీ అద్భుతకర్తా పురుష ఆలంబనమ్, తదనుగుణా శ్చేష్టాదయోఽనుభావాః విస్మయజనకాని లోకోత్తరకర్మాణి ఉద్దీపనాని ఏతదనుగుణా ఏవ చ సాత్వికవ్యభిచారిణః" అని లక్షణము.

ఈనాటకమునఁ బ్రతిస్థలమున విస్మయము నిపుణముగా నిరూపింపఁబడుటను, అద్భుతకర్త చాణక్యుఁ డాలంబనవిభావ ముండుటను, రాక్షసప్రయోగాదు లుద్దీపనవిభావము లుండుటను, చాణక్యోపదేశపురస్సృతరాక్షసప్రయోగనిరాకరణము లనుభావము లుండుట, నిట నద్భుతరసమే ప్రధానము.

అంగిరస మద్భుత మైనచో "వీరశృంగారయో రేకః ప్రధానం యత్ర వర్ణ్యతే తదేవ నాటకమ్" అనునాటకలక్షణము ప్రవర్తించుట యె ట్లని కొందఱమతము. కాని యానందవర్ధనాచార్యులుగారు "ప్రసిద్ధే పి ప్రబంధానాం నానారసనిబంధనే, ఏకో రసాంగీకర్తవ్య స్తేషా ముత్కర్ష మిచ్ఛతా" అని చెప్పియుండుటచే నిట నద్భుతమున కంగిత్వ మున్నను నాటకత్వలక్షణహాని లేదు. శాన్తరసప్రధానకము లైననాగానంద, ప్రబోధచంద్రోదయాదులు నాటకత్వలక్షణలక్షితము లైనట్లు, నద్భుతరసప్రధానక మైన సీముద్రారాక్షసముగూడ నాటకత్వలక్షణలక్షితము కావచ్చును. కాఁబట్టి యిట, ప్రధానరస మద్భుతము. వీరము ప్రధానాంగము. ఇతరము లగుకరుణశాన్తాదు లంగములు.

అద్భుతరసవాదుల యుక్తులకన్న వీరరసవాదులయుక్తులు సమంజసముగా నుండుటచేత నద్భుతరసఖండనతోఁ గూడ నా యుక్తుల నిరూపింతును.

(1) ఉత్సాహమున కాలంబనవిభావము లే దనుట యవిచారమూలకము. చంద్రగుప్తుఁ డె యాలంబనము. శూద్రుఁడు నుదాసీనుఁడు నగుట నస్వాఁడు కాఁ డనిరి. చంద్రగుప్తుఁడు క్షత్రియుఁ డని చెప్పితీరవలయును. చూడుఁడు- "The Caste of Chandragupta Mourya" అనువ్యాసములో కొంద ఱీక్రిందివిధమున నిరూపించిరి. హారిక్రిష్ణ డెబ్ గారు:—

పూర్వనందులు క్షత్రియులు పూర్వనందసుతుఁ డగుచంద్రగుప్తుఁడు కూడ క్షత్రియుఁడే. "పూర్వనందసుత స్తతః" ఇత్యాదులచేఁ బూర్వనందసు

తుఁ డైనట్లు స్పష్టముగాఁ జెప్పఁబడెను. గాన, చంద్రగుప్తుఁడు క్షత్త్రియుఁడు.

Ray Chaudary:—

"మహావంశం" అనుపాళీగ్రంథములో "మోరియానంఖత్తియానం వంసే జాతం సిరీధరం, చంద్రగుత్తేతి పగ్గాతం చానక్కో బ్రాహ్మణో తతో" అనుశ్లోక ముండుటచేఁ జెప్పవచ్చును క్షత్త్రియుఁ డని.

"దివ్యావదానం" అను దానిలో, చంద్రగుప్తునికుమారుఁ డగుబిందుసారుఁడు తనరాణులలో నొకతెతో నొకనాఁడు "దేవి! అహం క్షత్త్రియః కథం పలాండుం భక్షయామి" అని యనుటచే క్షత్త్రియుఁడు కానివాని పుత్త్రుడు క్షత్త్రియుఁడు కాఁడు గాన చంద్రగుప్తుఁడు క్షత్త్రియుఁ డని చెప్పవచ్చును.

14వ శతాబ్దిలోని మైసూరు "Ins cription" లో చంద్రగుప్తుఁడు క్షత్త్రియుఁ డని యున్న దట.

గ్రీక్కులచరిత్రలో సెల్యూకసు చంద్రగుప్తునిచేత నోడింపఁబడి తనకుమార్తెను చంద్రగుప్తున కిచ్చి యతనివలన 500 ఏనుఁగులను దీసికొన్నాఁ డని, అందు చంద్రగుప్తుఁడు క్షత్త్రియుఁ డని వ్రాసిరి.

" Selukas Nicator gave them to Chandra Collas in concluding marriage alliance and received in exchange 500 elephants"

ఈపైవారియుక్తులచే, చంద్రగుప్తుఁడు క్షత్త్రియుఁడై యుండఁగా నాలంబనము లేకుండు టెట్లు?

చాణక్యుఁడు ప్రతిస్థలమునందును 'వృషల' యని శూద్రునిగా నిరూపించినాఁ డని యద్భుతవాదులయాశయము. కాని యది పొరపాటు. అది చంద్రగుప్తుని యింకొకపేరు గాని శూద్రబోధకమే కాదు. ఆశబ్దము కేవలశూద్రబోధక మైనచో నట్లు చెప్పవచ్చును. అట్లుగానపుడు చంద్రగుప్తుఁడు శూద్రుఁ డని చెప్పుట యెట్లు? గమనించితిరా వృషలశబ్దమున కేమి యర్థమో? సర్వశబ్దసంబోధినీ (873) వృషలః ౧శూద్రః ౨చంద్రగుప్తః; Sanskrit & English Dictionary (1009) వృషలః 1. A Sudra......6. N. of Chandragupta (particularly used by Chanakya,) వాచస్ప. (4955) వృషల 1.శూద్రే ... 4. చన్ద్రగుప్తేనృపేచ. శబ్దకల్పద్రుమములోను మేదినీనిఘంటువులోను పైవిధముగానే యున్నది. ఇట్టినిఘంటువులు వృషలశబ్దమున కేమియర్థమును బోధించుచున్నవి? కాని వృషల యనునామ మితని కెందువలనవచ్చిన దనిన- చన్ద్రగుప్తుఁడు స్వమతధర్మములఁ బరిత్యజించి బౌద్ధమతమునం దధికాదరణము గలిగి

యుండుట వృషల యనివ్యవహరించిరేమో! "స్వమతధర్మానను‌ష్ఠాతా వృషలః" అని కదా తెల్పుదురు. చన్ద్రగుప్తుఁడు బౌద్ధమతావలంబి యనువిషయము భవిష్యత్పురాణములో "చంద్రగుప్తః తతః పశ్చాత్పౌరసేనాపతేస్సుతామ్, సులూకస్య తథోద్వాహ్య యావనీం బౌద్ధతత్పరః" అని యున్నది. బౌద్ధులు "క్షత్రియ" యని వ్యవహరించెడివార లఁట. కాఁబట్టి పైకారణములచే చంద్రగుప్తుఁ డాలంబన మగుట వీరరస మంగి కావచ్చును.

సచివాయత్తసిద్ధి యగుటచే చంద్రగుప్తుఁ డుదాసీనుఁడు గా నున్నను హాని లేదు. సచివాయత్తసిద్ధి మొదలగు విషయములు నాయకనిరూపణావసరమున వ్రాయఁబడును.

ప్రతినాయకుఁడుఁగూడ నాలంబన విభావము కావచ్చును, గాన, నిట క్షత్రియుఁ డగుమలయకేతుప్రభూత నాలంబనము కావచ్చు నని కొందఱమతము. "ఆలంబనం నాయకాదిః" నాయక ప్రతినాయకా" అని యున్నదిగదా?

(2) వీరరసమునకు స్థాయి యగునుత్సాహము మొదటినుండియుఁ జివరవఱకుఁ బరిపుష్టమై యున్నది. "ఉల్లంఘయ న్మమ సముజ్జ్వలతః ప్రతాపం .... లభతాం వినాశమ్" "శోచన్తో వనతైర్నరాధిప............ పాతితమ్" "కాలూత శ్చిత్రవర్మా......చిత్రగుప్తః ప్రమార్ష్టు""విక్రాన్తై ర్నయశాలిభిః......పృథక్" "ప్రాకారాన్పరితః............యశః" "శిఖాం మోక్తుం బద్ధామపి.........క్రోధదహనమ్" "నిస్త్రింశోయం......సాహసే మాం ని యుక్తే" ఇత్యాది స్థలముల నెన్నిటనో వీరరసము ప్రవ్యక్తముగా నిరూపింపఁబడినది. పరస్పరోద్దేశేన పరస్పరతర్జితా ద్యుద్దీపనవిభావములును, ప్రతీకార స్మరణాద్యనుభావములును సమగ్రముగాఁ జూపట్టుచున్నవి, గాన, వీరమే ప్రధానరసము. అద్భుతము కొంతవఱకుఁ బరిపుష్టమై చను వీరమునకుఁ బ్రధానాంగ మగుట యుక్తతరము.

(3) వ్యాఖ్యాకర్తలును, నుపోద్ఘాతకారులును, వీరమే యంగిరస మని యును, అద్భుతము ప్రధానాంగ మని యును గరుణాదు లంగము లని యును వ్రాసిరి. చూడుఁడు-

(1) కనకలాల్‌శర్మగారి భావబోధినీవ్యాఖ్య "అస్మిన్నాటకే వీరరసోంగీ అతిగహనకౌటిల్య నీతిరూప స్యాద్భుతరసస్య ప్రధానాంగత్వమ్ అన్యేచ కరుణశాన్తాద యోంగరసాః"

(2) ఢుంఢిరాజవ్యాఖ్య—

"వీరోరసః ప్రధానంస్యా న్ముద్రారాక్షసనాటకే, అత్యద్భుతకరీ శౌర్య నీతి రత్రాంగమిష్యతే"

(3) తారానాథతర్కవాచస్పతిభట్టాచార్య కృతవివృతి- "నాటకంఖ్యాతవృత్తం.........వీరఏవవా.........వీరఏవాంగీ రసః"

(4) M. R Kale Introduction-

"Vira is the chief Rasa of Mu ira"

ఢుంఢిరాజు తా "నద్భుతము ప్రధానము ముద్రారాక్షసమున" అని "అద్భుతరసవిలసత్" ఇత్యాదులు చెప్పె నని యద్భుతవాదుల యాశయము. కాని యద్భుతము ప్రధాన మని చెప్పనూహించిన "వీరో రసః ప్రధానం స్యాన్ముద్రారాక్షసనాటకే" మొదలగువాక్యముల వ్రాయఁడేమో? అది యునుగాక పైవాక్యము లద్భుతమున కంగిత్వమును స్థిరపఱుపఁజాలవు కాని యద్భుతరసవిషయక మని మాత్రము చెప్పఁగలవు అందుచేతనే "చతుర్థేంకే కవిరద్భుతరచాణక్యనీతిం......" మొదలగువానిచే నద్భుతరసవిషయక మని చెప్పవచ్చును.

(4) అద్భుతమే సామాజికులచే ననుభూయమానమగుచున్న దనుటలో సారము లేదు. ఆపాతతః వీరరసప్రధానకమై యున్ననాటకమున నొకయంగముగానున్న యద్భుత మెట్లుఁగా ననుభూయమాన మగుచున్నదో వింతగా నున్నది. తమవాదమున కేదో యుపష్టంభక మనుకొనిరి గాని సారాసారముల గమనింప లేదు.

(5) దీని నాంధ్రీకరించినవారు వీరప్రధాన మని భావించియే యాంధ్రీకరించిరి. ఇటు లాంధ్రీకరించిన నాటకమునే యిపుడు ప్రదర్శించుచున్నారు. అద్భుతము పరిదృశ్యమాన మగు చున్నను బ్రధానరస మగువీరరసమునకుఁ బ్రధానాంగముగా నుండుటచేత దానికి స్థాయిత్వము లేదు. వీరమే యిట బాగుగాఁ బరిపుష్ట మైనది. అసంమోహాధ్యవసాయ నయవినయ బలపరాక్రమ శక్తిప్రతాపప్రభావాది విభావములచేతను, స్థైర్యశౌర్యత్యాగవైశారద్యాద్యనుభావములచేతను, ధృతిమానగర్వావేగాగ్ర్యస్మృతిరోమాంచాదిభావములచేత నీనాటకమున నుత్సాహము పరిపుష్టమై యుండుటవలన వీర మంగి యనుట నిర్వివాదము. గ్రంథవిస్తరభీతిచే వాని నిట నిరూపింపలేదు. కొన్ని నాయకనిరూపణసమయమున లిఖింతును. ఆలంకారికు లందఱు "వీరశృంగారయోరేకః ప్రధానం యత్ర వర్ణ్యతే, తదేవనాటక" మ్మని వ్రాసి యుండఁగా నానం

దవర్ధనాచార్యులుగారు తాము దృశ్యకావ్యలక్షణమును జెప్పక "ప్రసిద్ధేపి ......మిచ్ఛతా" అనివ్రాసియుండుట చూడఁ బ్రాచీనమతమునకు విరుద్ధముగాఁ జెప్పునభిప్రాయము గాక ప్రాచీనమతానుసారముగ వీరశృంగారములలో నొకదానికే యంగిత్వ మీయవలయు ననునభిప్రాయము గలవార లని చెప్పినఁ దప్పు లేదని కొందఱియాశయము. ఆలంకారికు లందఱు నొకరీతిగాఁ జెప్ప వీరొకరే యిటులఁ జెప్పుటచే యసమంజసముగా నున్న లేకపోయిన గ్రహించుట యుక్తము కాదు. నాగానంద, ప్రబోధచంద్రోదయాదులు వీరరసప్రధానకము లని నిపుణముగా వ్రాసి యుండుటచే నిఁక నీముద్రారాక్షసమునకు నపక్షము లేనందున నిదికూడ వీరప్రధానక మని చెప్పవలయును. గాన నిట వీరమే ప్రధానరసము.

మఱి యొకసంగతి- అద్భుతము వీరజన్యము, వీరము లేనిదే యద్భుతమెప్పుడును జన్మింపదు. అందుచేతనే యాలంకారికు లందఱు "వీరాచ్చైవాద్భుతోత్పత్తిః" "వీరస్యాపిచ యత్కర్మ సోద్భుతః పరికీర్తితః" అని చెప్పి యున్నారు. అందుచేతనే వీరరసప్రధానకము లగునాటకములలో నద్భుతము గాన్పించుచున్నది. కాన వీరప్రధానక మని చెప్పవచ్చు నని కొందఱు. ఇంతియె గాక యద్భుతమున కంగిత్వ మీయఁగూడదు, భరతముని భావవ్యంజనాధ్యాయమున స్థాయిభావములఁ గూర్చి చెప్పుచు నద్భుతమునకు స్థాయి యగు విస్మయమును వదలుట చూడ నద్భుతభావవ్యంజనము చేయ వీలు లేదని కాఁబోలు నట్లు చేసి యుండు నని యనవచ్చును. భావవ్యంజనమున కననుకూలమగు నీస్థాయికి నాట్యమునఁ బ్రధానత్వ మిచ్చు టెట్లు?

పైకారణములే గాక శరదృతువర్ణనచేయుటచూడ వీరమే యంగి యని తెలియుచున్నది- చూడుఁడు. "సంగ్రామప్రధానేషు వీరరసప్రధానేషు చ వేణీసంహార ధనంజయవిజయాదిషు రూపకేషు శరదృతు రేవోపక్షిప్తః, "సత్పక్షా మధురగిరః-" (వేణీ) "నిష్టంకా పృథివీ"-(ధనం) అని విమర్శకులు వ్రాసిరి. వీరరసప్రధానకము లగునాటకములలో శరదృతువర్ణన చేయవలయు నని కూడ నాలంకారికాశయము- అట్టిశరదృతువర్ణన యీనాటకమున నుండుట పైవానివలె నీనాటకముఁగూడ వీరప్రధానక మని చెప్పవచ్చును.

"ఆకాశం కాశపుష్పచ్ఛవి మభిభవతా.........క్లైశ మైశీశరద్వః" (ముద్రా)-శరదృతువర్ణన చేసెను. "గుణవ త్యుపాయనిలయే......... ద్రుత ముపేహి" (ముద్రా)- శరదృతువు గమ్యమాన మగుచున్నది.

కాన పైయుక్తి సమంజస మని తోఁచుచున్నది. అంతియె గాక యద్భుతము ప్రధాన మన్నచో ననుపపత్తి కూడఁ గాన్పించుచున్నది. అద్భుతవాదులు కూడ, చంద్రగుప్తునే నాయకునిగా నంగీకరించుచు, చాణక్యుని విస్మయాలంబనముగాఁ దెల్పుచున్నారు. ఆలంబనము నాయకప్రతినాయకాన్యతరుఁడు కావలయును గదా? అట్టిచో, చాణక్యుఁ డాలంబన మగుట యెట్లో? చన్ద్రగుప్తు నాలంబనముగా వా రంగీకరింపరుకదా?

కాఁబట్టి పైయుక్తులచే నిట వీరమే ప్రధానరస మనియు నద్భుతముప్రధానాంగ మనియుఁ జెప్పితీరవలయును.

ఇఁక నాయకవిషయమునఁ గొంత గమనింతము.

నాయకునివిషయమునఁ జాల విభిన్నాభిప్రాయము లున్నవి. కొందఱు రాక్షసుఁడనియును, మఱికొందఱు? 2. చాణక్యుఁ డనియును, పలువురు 3. చంద్రగుప్తుఁ డనియును బల్కుచున్నారు. అందు మొదటివారి యాశయము:-

(1) ప్రకృతనాటకప్రధానఫలము చంద్రగుప్తరాజ్యలక్ష్మీస్థిరీకరణము. ఆఫలమున కాలంబనము రాక్షసుఁడైనట్లు చాణక్యాదులు దెల్పియేయున్నారు. మొదటినుండి చివఱవరకు రాక్షసవిషయమే ప్రతిపాద్యమైనది. చాణక్యుఁడు కూడఁ దనకన్న నుత్కృష్టునిగా రాక్షసుని బల్కియున్నాఁడు. భరతవాక్యము కూడ రాక్షసుఁడే చదువుచున్నాఁడు. కాన రాక్షసుఁడు నాయకుఁడు.

కానిప్రధానప్రయోజనము పైని జెప్పిన స్థిరీకరణముగాక రాక్షససంగ్రహణ మగుటను రాక్షసుఁ డిట కరచరణబద్ధుఁడై దాసునివలె చంద్రగుప్తసాచివ్యమున నుండుటను, దాస్య మనుభవించుచున్న రాక్షసుఁడు నాయకుఁ డాటకు వీలులేదు. కాన పైవాదము పరాస్తము.

చాణక్యుఁడు నాయకుఁ డనువారియభిప్రాయము.

(2) ప్రస్తావనానంతరమున చాణక్యుఁడే ప్రవేశించును. రాక్షససంగ్రహణమే ఫల మని పేరే తెల్పుచున్నది. అట్టి సంగ్రహణము చేసినవాఁడు. చాణక్యుఁడు. మొదటినుండి కొనవఱకుఁ గార్యము జరిపించువాఁడు చాణక్యుఁడే. రాక్షససంగ్రహణానన్తరశిఖాసంహారరూపఫలము చాణక్యునే పొందుచున్నది. "నయతీతి నాయకః" అనువ్యుత్పత్తిచేత నాయకత్వలక్షణ మితనియందు ప్రవర్తించును. కాన చాణక్యుఁడే నాయకుఁడు.

కాని యీనాటకమున, చాణక్యుఁడు చంద్రగుప్తునకు మంత్రిగా నుండినట్లు చాణక్యుఁడే "అస్మాసు ఆరోపితరాజ్యతన్త్రః..."వృషలాపేక్షయా శస్త్రం ధారయామి" ఇత్యాదులచేఁ దెల్పియున్నాఁడు. మంత్రిగా నుండి నాయకవ్యాపారమును సమగ్రముగా జరిపించినంతమాత్రమున మంత్రి నాయకుఁడు కాఁడు. ఏనాటకమునందును మంత్రి నాయకుఁడు గాలేదు. రత్నావళ్యాదులలో యౌగంధరాయణాదులు నాయకులా? ప్రస్తావనానంతరప్రవేశాదులు నాయకత్వనిర్ణాయకములు కావు.

చంద్రగుప్తుఁడు నాయకుఁడు కాఁగూడ దని కొందఱయభిప్రాయము. వారియభిప్రాయ మేమన?

"ప్రఖ్యాతవంశో రాజర్షిః.........నాయకః" అని నాయకలక్షణ ముండుటచే శూద్రుఁడగు చంద్రగుప్తుఁడు నాయకుఁడు కాఁగూడదు. కాని పూర్వమే శూద్రుఁడే కాఁడని నిరూపించినవాక్యములచే నిది గతార్థ మగుటఁ దచ్చర్చతోఁ బని లేదు.

చంద్రగుప్తుఁడు నాయకుఁ డనువారిమతము.

(3) "అధికారః ఫలస్వామ్య మధికారీచ తత్ప్రభుః
తన్నిర్వర్త్యమభివ్యాపి వృత్తం స్యాదాధికారికమ్"

అనులక్షణ ముండుటచే ప్రకృతనాటకఫలభోక్త చంద్రగుప్తుఁడే కాన నతఁడే నాయకుఁడు. చంద్రగుప్తుఁడు ఫలభోక్త యనువిషయములో నెవ్వరికిని విప్రతిపత్తి లేదు. తాను ఫలభోక్త యనువిషయమును చంద్రగుప్తుఁడే "ఆర్యప్రసాద ఏష చంద్రగుప్తే నానుభూయతే" అని తెలిపియున్నాఁడు. "నయతి నాయయతివా నాయకః" అను వ్యుత్పత్తిచే నాయకత్వ ముండవచ్చును. సచివాయత్తసిద్ధు లగువత్సరాజాదులవలె చంద్రగుప్తుఁడు నాయకుఁడు కావచ్చును. చాణక్యప్రాధాన్య మున్నను సచివుఁడగుటచే చంద్రగుప్తునకు నాయకత్వము చెప్పవచ్చును.

ఈవాదము ప్రబలముగా నుండుటచే దీనిం గొంత విమర్శింతము.

ఉత్సాహరహితుఁడు నాయకుఁడు కా వీలు లేదు. అట్టిచో నిరుత్సాహుఁ డగుచంద్రగుప్తుఁడు నాయకుఁడా? యని కొంద ఱనుచున్నారు. కాని నాయకునందే యుత్సాహ ముండనవసరము లేదు.

"క్వచి దాత్మాధీనసిద్ధే ర్నాయక స్యాత్మోత్సాహాత్మకం, క్వచిదమాత్య

ధీనసిద్ధే స్త్రదుత్సాహాత్మకం, క్వచి దుభయాధీనసిద్ధే రుభయోత్సాహాత్మకం చేతి ద్రష్టవ్యమ్; అత్రామాత్యగతో ప్యుత్సాహః యాజకవ్యాపారో యజమానస్యేవ ఫలం జనయ తీతి బోద్ధవ్యమ్" (ప్రతా) ఈపైవ్రాతనుబట్టి సచివాయత్తసిద్ధి యగుచంద్రగుప్తునియం దుత్సాహము లేకున్నను నాయకుఁడు కావచ్చును. చంద్రగుప్తుఁడు సచివాయత్తసిద్ధియా? చాణక్యుఁడు "వృషల ఏవ ప్రధానప్రకృతిషు అస్మాసు ఆరోపితరాజ్యతన్త్రః సతత ముదాస్తే" అని సచివాయత్తసిద్ధి గా నిరూపించియున్నాఁడు. చంద్రగుప్తుఁడు "స్వాతంత్ర్యే వయం హి పరాఙ్ముఖాః" మొదలగువానిచేఁ దాను సచివాయత్తసిద్ధియైనట్లు తెల్పియున్నాఁడు.

రాక్షసుఁడు "చంద్రగుప్తస్తు దురాత్మా నిత్యం సచివాయత్తసిద్ధా... ....స్యాత్" అని సచివాయత్తసిద్ధిగాఁ బల్కియున్నాఁడు.

మలయకేతువుగూడ సచివాయత్తసిద్ధిగాచంద్రగుప్తునిజెప్పియున్నాఁడు.

వైతాలికుల ధనదానసమయమున, పర్వతేశ్వరపారలౌకికవిషయప్రశ్నసమయమున సచివాయత్తత స్పష్టముగా నిరూపింపఁబడినది. కాన చంద్రగుప్తుఁడు సచివాయత్తసిద్ధి యని చెప్పి తీరవలయును. చంద్రగుప్తుఁడు ధీరోదాత్తుఁడా? "మహాసత్త్వో తిగంభీరః క్షమావా నవికత్థనః స్థిరో నిగూఢా హంకారో ధీరోదాత్తో దృఢవ్రతః" అని ధీరోదాత్తలక్షణము.

రాక్షసః "బాల ఏవ హి............ద్విపః" అనువానిచేతను, రాజా "వినైవ యుద్ధా దార్యేణ పరాజితం దుర్జయరిపుకుల మితి లజ్జితఏవాస్మి మమ హి ఫలయోగ మవాప్య సాయకానాం .... నప్రతుష్ట్యై" ఇత్యాదులచేఁ దాను యుద్ధసన్నద్ధుఁడైనను యుద్ధమువలన నష్టము సంభవించు ననునూహచే యుద్ధమును మాని నీతియుద్ధముచే చాణక్యుఁడు జయించుటచేతఁ దనకు సిగ్గుగా నున్న దని తెల్పుటచేతను మహాసత్త్వము స్పష్టముగాఁ బ్రతీయమాన మగుచున్నది.

"మనస్వీ దమ్యత్వాత్ స్ఖలతి న చ దుఃఖం వహతి చ" యను కంచుకివాక్యములచేతను, "దురారాధ్యా హి రాజ్యలక్ష్మీః తీక్ష్ణా దుద్విజతే... ......భృశమ్" అనురాజవాక్యములచేత నతిగంభీరత్వము సూచింపఁబడుచున్నది. గర్వరాహిత్యము కూడ సూచింపఁబడుచున్నది.

క్షమ ప్రతిస్థలమునందును బరిస్ఫుట మగుచునే యున్నది.

"ఆర్యాజ్ఞయైవ మమ లంఘితగౌరవస్య.......................లజ్జా"
"ఆర్యేణ సహాకృతకలహ" ఇత్యాదివాక్యములచే నవికత్థనత్వము గమ్య మగుచున్నది. స్థిరత్వాదులు గమ్యములగుచున్నవి.

"ఆర్యకమలకులాకార...... ప్రతిపాదయామి" మొదలగువానిచేఁ గృప విశేషముగాఁ గాన్పించుచున్నది. వినయాదిగుణము లుండవలయును గాన నెక్కువగాఁ గాన్పించుచున్నవి. ధీరోదాత్తుని కుండవలసినగుణము లన్నియు సమంజసముగా నిరూపింపఁబడుటచేత ధీరోదాత్తుఁడు చంద్రగుప్తుఁడు.

వ్యాఖ్యాకర్తలు నుపోద్ఘాతకారులును గూడ చంద్రగుప్తుఁడే నాయకుఁడని వ్రాసిరి.

1. భావబోధినీవ్యాఖ్య "చంద్రగుప్తో ధీరోదాత్తోనాయకః"
2. డుంఢిరాజవ్యాఖ్య "సచివాయత్తసిద్ధిత్వా త్పౌరుషం స్వ మదర్శయన్ గభీరాత్మా చంద్రగుప్తో ధీరోదాత్తోత్రనాయకః"
3. తారానాథతర్కవాచస్పతిభట్టాచార్యవివృతి. "ధీరోదాత్తో చంద్రగుప్తో నాయకః".
4. కనకలాల్‌శర్మగారిసమాలోచనా "చంద్రగుప్తనామానృపతిర్నాయకః".
5. M. R. Kale Introduction "Vira is the chief Rasa of Mudra. It is of three kinds. Jeemuta Vahana in Nagananda, Rama in Mahaveeracharita, Chandragupta the Hero of this play."

"చంద్రగుప్త Hero చాణక్య Helper of చన్ద్రగుప్త" అని చంద్రగుప్తుని నాయకత్వ మంగీకరించిరి. మొదటిశ్లోకమున నాయకసనామముఁ జేర్చుటచేతఁ గవికూడ చంద్రగుప్తునే నాయకునిగా భావించె నని చెప్పవచ్చును.

అక్కడక్కడ చాణక్యుఁడు చంద్రగుప్తునే నాయకునిగా రూపించెను.

ఈపైకారణములచే చంద్రగుప్తుఁడే నాయకుఁ డనియు ను, వీరమే ప్రధానరస మనియును, చెప్పుట నిర్వివాదము. దీనియందలి గుణాగుణముల విమర్శించు బాధ్యత సహృదయు లగువిమర్శకుల దని విన్నవించుచు విరమించుచున్నాఁడను.

* అలంకారశాస్త్రము.

— సాహిత్యవిద్యాప్రవీణ-బులుసు వేంకటరమణయ్యగారు, కాశీ. —

గీర్వాణవాఙ్మయమునందలి తక్కినశాస్త్రములరీతినే యలంకారశాస్త్రముయొక్క యారంభదశను గనుఁగొనుట కష్టము. కాని యెపుడు కావ్యము వెలువడినదో, దానిని జర్చించు నీశాస్త్రముకూడ దానితోడిదే యని నిశ్చయించుట మాత్రము సాహసము కా నేరదు. ఆదికవి యగు వాల్మీకిమునిరచించిన యాదికావ్యమును బరిశీలించినచో నలంకారశాస్త్రసంప్రదాయములు కన్పట్టకపోవు. అందలి-

"రవిసంక్రాంతసౌభాగ్య స్తుషారావృతమండలః
నిఃశ్వాసాంధ ఇవాదర్శ శ్చంద్రమా నప్రకాశతే॥"

[అరణ్యకాండము. 22-13.]

అనుశ్లోకమున నత్యంతతిరస్కృతావివక్షితవాచ్యధ్వని 'నిఃశ్వాసాంధః' అనుపదమునఁ గల దని యానందవర్ధనుఁడు తనధ్వన్యాలోకమున విశదీకరించి యున్నాఁడు.

ఇచట నంధశబ్దమునకు గ్రుడ్డిదను నర్థము చెప్పినచో నిఃశ్వాసపదమున నన్వయింపదు. అట్లే మొదటియితిహాస మగుమహాభారతమునఁ గూడ నీ శాస్త్రమర్యాదలు కన్పించును. అందలిశాంతిపర్వమునందలి "గృధ్రగోమాయుసంవాదము" ప్రబంధగతవ్యంగ్యమున కుదాహరణముగ నాలంకారికులచే సంగీకరింపఁబడినది.

ఎపుడు వాఙ్మయము వెలువడినదో యలంకారశాస్త్రముకూడ దానితోడిదే యని చెప్పినం జెప్పవచ్చును. మనకు లభించినగ్రంథములలో మొదటిదగు ఋగ్వేదమున నలంకారశాస్త్రమార్గములు కన్పించుచున్నవి. అందలి,

"అభ్రాతేవ పుంస ఏతి ప్రతీచీ గర్తారుగివ సనయే వనానామ్।
జాయేవ పత్య ఉశతీ సువాసా ఉషా హస్రేవ నిరిణీతే అప్సః॥"

[1-124-7]

---

* కాశీలో జరిగిన The First All Asia Educational Conference కు నేను జదివిన సంస్కృతవ్యాసము దీనికి మూలము.

"ద్వాసువర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి॥ "
[1-164-20]

అను మంత్రములలో మొదటిదానియం దుపమాలంకారమును రెండవ దానియం దతిశయోక్తియుఁ గన్పడుచున్నవి. ఇట్లే వ్యతిరేకాద్యలంకారములు కలభాగములు చాలఁ గలవు ఉపనిషత్తులలోఁ గూడ నిట్లే కలవు. అందులకుఁ గఠోపనిషత్తునందలి "ఆత్మానం రథినం విద్ధి శరీరం మన ఏవచ," అను మొదలగు శ్లోకము లుదాహరణము. అందు రూపకాలంకారము సుస్పష్టము.

ఇట్లాదినుండియు నలంకారశాస్త్రసంప్రదాయములు చూపట్టుచున్నవి. వేదములు సామాన్యముగ స్తోత్రరూపము లగుటచేతను, అం దలంకారము లుండుటచేతను, వేదమునకు శాస్త్రాంతరములతోడి సంబంధముకంటె నలంకారముతోడి సంబంధమే ప్రాథమిక మైన దని యూహింప నవకాశముకలదు.

మీఁదఁజెప్పిన చొప్పున వేదములందుఁగూడ నలంకారసంప్రదాయములు కన్పడుచున్నను, తచ్ఛాస్త్రపారిభాషికపదములు మాత్రము కానరావు. అక్కాలమున, నాకాలమున శాస్త్రవిషయికము లగునాలోచనము లున్నను ఆలంకారికులు గాని, వారిగ్రంథములు గాని యపు డున్నట్లు నిశ్చయింపఁ జాలము.

మనకు లభించిన యలంకారగ్రంథములలో నాట్యశాస్త్రము మొదటిది. అంతకుఁ బూర్వ మలంకారగ్రంథము లే వేవి గలవో తెలియదు. కాని వరరుచి ప్రఖ్యాతాలంకారికుఁ డని ప్రతీతికలదు. వేదాంతసూత్రములందలి-

(i) అత ఏవ చోపమా సూర్యకాదివత్, (3-2-18)

(ii) నానుమానిక మప్యేకేషాం, శరీరరూపకవిన్యస్తగృహీతే ర్దర్శయతిచ. (1-4-1)

౨. సూత్రములలో నుపమారూపకములు శబ్దోపాత్తములై యున్నవి. పాణినిముని తనయష్టాధ్యాయియందలి,

(i) ఉపమానాని సామాన్యవచనైః। (2-1-55)

(ii) ఉపమితం వ్యాఘ్రాదిభిః సామాన్యాప్రయోగే। (2-1-56)

(iii) తుల్యార్థై రతులోపమాభ్యాం తృతీయాన్యతరస్యామ్। (2-3-72)

అనుసూత్రములం దలంకారపారిభాషికపదములను వారు వాడెడియర్థములందే వాడియున్నాఁడు. యాస్కుని నిరుక్తమునందలి "లుప్తోపమా న్యార్థో

పమా నీత్యాచక్షతే," (3-18) అను మొదలగు వచనంబులంబట్టి యాతఁ డలంకారశాస్త్రమును బాగుగ నెఱుంగు నని చెప్ప నవకాశము కలదు. ఇట్లు పాణిని మొదలగు ప్రాచీనమహర్షులచే సూత్రయుగమున నాలంకారికపారిభాషికములు వాడఁబడుటచే నియ్యది మిక్కిలి ప్రాచీనశాస్త్ర మని చెప్పవలసి యున్నది. ఆకాలమున నలంకారగ్రంథములు రచియింపఁబడి యుండవచ్చును. కాని యవి కాలగర్భమున మునిఁగిపోయి యజ్ఞాతవాసమున నున్నవి.

అలంకారశాస్త్ర మి ట్లతిప్రాచీన మైన దైనను దక్షిణశాస్త్రములతోడి సమానాభ్యర్హితత్వమును బొందలేదు, వేదసంరక్షణార్థ మేర్పడినవ్యాకరణాదుల కున్నంతగౌరవము వేదమంత్రాంతర్గతము లగునలంకారములకు మూలమగు నలంకారశాస్త్రమునకు లేకపోవుట కడుం గడు విచారణీయము. వేయేల ? ఆలంకారికులకుఁ గూడఁ దమశాస్త్రమునందు, దానియవసరమును, స్వరూపమును నిరూపింపఁ బట్టుదల, ఆసక్తి యుండిన ట్లగపడదు.

ప్రాచీనుఁ డగుపతంజలిముని తనమహాభాష్యమునఁ బస్పశమున వ్యాకరణశాస్త్రావశ్యకతం గూర్చి చర్చించి పాటిలేని గౌరవము నద్దాన నాపాదింపఁ జేసెను. కాని ప్రథమాలంకారికుఁ డని యనుకొనఁబడు భరతమహర్షి నాట్యశాస్త్రమున నలంకారశాస్త్రవిషయమున నేమి యుఁ బ్రస్తావింపలేదు. మఱియు నాట్యమున కంగముగ నొకకొంత యలంకారాదికమును నిరూపించెం గాని యతనియుద్దేశ్య మలంకారము కానేకాదు. ఐన నతఁడే ప్రథమాలంకారికుఁ డని మనము ప్రాఁకులాడుచున్నాము.

భరతునితర్వాత భామహుఁడే లక్షణవారిలోఁ బ్రథముఁడు. దండిభామహుల పౌర్వాపర్యముం గూర్చి వాదవివాదములు పెచ్చుపెరిఁగియున్నను భామహుఁడే ప్రాచీనుఁ డని చాలమంది సిద్ధాంతీకరించిరి. భామహుఁడు తన గ్రంథమునకుఁ గావ్యాలంకార మని నామ మిడెను. ఇందును గావ్యగుణాలంకారస్వరూపమే వివరింపఁబడెను, కాని, అలంకారశాస్త్రముయొక్క గౌరవము పోషింపఁబడలేదు. ఇందు భామహుని కంటెఁ బ్రాచీనుఁడు మేధావి యొకయాలంకారికుఁ డుండినట్లు లిఖింపఁబడినది. అతనిగ్రంథ మేదో కూడఁ దెలియమి నందేమి విచారింపఁబడెనో గుర్తించుట యసంభవముగ నున్నది.

భామహుని యనంతరమున నీవిషయమున నతనినే యనుసరించిన దండి-వామన-రుద్రటాదులవలన మన కేమి యుం గ్రొత్తవిషయము గోచరింపదు,

కాని యాలంకారికులలో-(విమర్శనమార్గముం ద్రొక్కినవారలలో) పేరెన్నికఁ గని- ప్రథముఁడే యై ధ్వనిమార్గముం గనిపెట్టిన యానందవర్ధనాచార్యు లీవిషయమునఁ గొంతవఱ కుపకరింతురు. ధ్వనిప్రస్తావమున నతఁడు "ధ్వనిని దెలిసికొనుటకు సహృదయుఁడే కావలె" నని యు, నసహృదయుల కం దధికారము లే దని యు, వ్యాకరణాదిశాస్త్రములు చదివినమాత్రముననే యది బోధపడ దని యు, అలంకారికులే దానిని గుర్తింపఁగల రని యుఁ జెప్పి యుదాహరణములతో దాని నుపపాదించెను. ఒకకారికను మాత్ర మిట నుల్లేఖింతును.

"శబ్దార్థశాసనజ్ఞానమాత్రేణైవ న వేద్యతే।
వేద్యతే స హి కావ్యార్థతత్త్వజ్ఞై రేవ కేవలమ్"॥ ధ్వన్యాలోకః-ఉద్యోతః-

ఇట్లొనర్చిన యానందవర్ధనుఁడు కూడఁ దనయలంకారశాస్త్రమునకుఁ బ్రాధాన్యము నొసంగినట్లు కన్పడదు. వైయాకరణులే గొప్పవా రనియు, నొకకొందఱు వారిమార్గమునే యవలంబించి ధ్వనిమార్గము నవలంబించి రని యు

"ప్రథమే హి విద్వాంసో వైయాకరణాః। వ్యాకరణమూలత్వా త్సర్వవిద్యానామ్। * * అత్రస్థలానుసారిభి రన్యైరపి * * * [ధ్వన్యాలోకః। ఉద్యోతః]

అని యతఁడే లిఖించి యున్నాఁడు. దీనిం బట్టి యలంకారమునకుఁ బ్రత్యేకముగ నితఁడు శాస్త్రత్వము నంగీకరించినట్లును గనుపింపదు. కాన నానందవర్ధనులు ప్రథమాలంకారికవిమర్శకులే యైనను శాస్త్రత్వవిమర్శనవిషయమున విముఖులై యుండి రని యనుమానింప నవకాశముకలదు. దీనిం బట్టి ప్రాచీనకాలమున నలంకారశాస్త్ర మొకశాస్త్ర మని చాలమంది యంగీకరింపనట్లు తోఁచుచున్నది. మఱియు నాలంకారికులకుఁ గూడ (10 వశతాబ్దపు రాజశేఖరునివఱకును) తమశాస్త్రమునకుఁ గలశాస్త్రత్వమును నిరూపింపఁ బట్టుదలయు లేకుండెను.

కాని కావ్యమీమాంసను వ్రాసినరాజశేఖరుఁడు బాగుగ విమర్శించి యంతకుఁబూర్వ మలంకారమునకు వేదాంగత్వాదికము లేకపోవుటచే, నట్లూరకుండుట పాడి గా దని యెంచి "ఉపకారకత్వా దలంకారః సప్తమ మంగమ్। * * పంచమీ సాహిత్యవిద్యా। * * * సకలవిద్యాస్థానైకా

యతనం పంచదశం కావ్యం విద్యాస్థానమ్"॥ అని స్వతంత్ర మగు మార్గము ననుసరించెను.

రాజశేఖరుఁడు వ్రాసినయీయంశము స్వతంత్ర మైనదగుటచేఁ దద నంతరకాలీనులచే నంగీకరింపఁబడి యుండకపోవచ్చును. కావుననే, తదనంత రకాలీనుఁ డగుమాధవాచార్యుఁడు తనసర్వదర్శనసంగ్రహమునఁ బ్రత్యేక ప్రత్యేకముగ శాస్త్రాంతములయొక్క యాశయముల నన్నింటిని బ్రతిపాదించియు నలంకారవిషయము నెత్తుకొననైన లేదు. రసేశ్వరవాదులు రసమునే యీశ్వ రుని గా వాదింతురు. ఆలంకారికుల మతమునను రసమే పరబ్రహ్మము. (పర బ్రహ్మసబ్రహ్మచారి.) ఈ రెండుమతములకును మూలమొక్కటియే; కాని రసేశ్వ రవాదులరసము వేఱు, ఆలంకారికుల రసము వేఱు. రసేశ్వరవాదులమతమున రసశబ్దమునకుఁ బారద మర్థము. మాధవాచార్యులు రసేశ్వరవాదమును నిరూపించునెడ నైనను, ఆలంకారికులమతమును సూచింపకుండుట విచారణీ యము. అలంకారశాస్త్రము వ్యాకరణపరతంత్ర మని యానందవర్ధనమమ్మ టాదులగు నాలంకారికులే నుడువుటచే దానికిఁ బ్రత్యేకశాస్త్రత్వము, గౌర వము కలుగలే దని యనుకొనవచ్చును.

కాని యెడనెడ నిది శాస్త్ర మని వాదములు బయలుదేఱినట్లు రాజశే ఖరునివచనము తెల్పుచున్నది. ప్రాచీనాలంకారికుఁ డగుదండ్యాచార్యుఁడు తన కావ్యాదర్శమున,

"పూర్వశాస్త్రాణి సంహృత్య ప్రయోగా నుపలభ్య చ
యథాసామర్థ్య మస్మాభిః క్రియతే కావ్యలక్షణమ్॥"

[కావ్యాదర్శము. 1 పరిచ్ఛేదము.]

అని యలంకారము శాస్త్ర మైనట్లే వ్రాసి యున్నాఁడు. విద్యానాథపం డితుఁడు కూడ "వక్ష్యే సమ్యగలంకారశాస్త్రసర్వస్వసంగ్రహ" మ్మని తనప్ర తాపరుద్రీయమున వచించినాఁడు. అప్పయదీక్షితులును "సవిశేషణేహీతివ్యా యోపన్యాసో వాక్యమీమాంసకానాం శోభతే, నాలంకారమీమాంసకా నామ్॥" అని తనచిత్రమీమాంసయం దలంకారము శాస్త్రమే యని యుదా హరించెను.

మఱియు నలంకారము వేదాంగమని కూడ రాజశేఖరుఁడు నిర్వచించి యున్నాఁ డని యీవఱకే చెప్పఁబడినది.

న్యాయ్యమునుబట్టి చూచినచో దీనికి వేదాంగత యు, శాస్త్రత యు, దర్శనతయు నరిపడఁగలవు. న్యాయాదికము లగుకొన్ని శాస్త్రములకు వేదాంగత్వము, లేదు. కాని యెట్లు వ్యాకరణము వేదాంగము, శాస్త్రము, దర్శనము నగుచున్నదో యట్లే యలంకారము కూడను.

మనగీర్వాణవాఙ్మయమున సకలశుభదాయకమును, ప్రధానము నగునది వేదము. దానిని రక్షించుకొఱకే వేదాంగము లుపకరించుచున్నవి. శిక్షాదులగుషడంగములు నెట్లు తదర్థావగమమున నుపయోగించునో అలంకారము కూడ నట్లే యుపయోగించును. కావుననే రాజశేఖరుఁడు-

"ఉపకారకత్వా దలంకారః సప్తమమంగమ్. ఋతేచ తత్స్వరూపపరిజ్ఞానా ద్వేదార్థానవగతిః - యథా—

"ద్వాసువర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్న న్నన్యో అభిచాకశీతి।"[ఋ.1-124

అని సోదాహరణముగ నిర్వచించినాఁడు. కాన నతఁడు స్వతంత్రించినను సమంజసముగనుండుట నలంకారశాస్త్రము వేదాంగము కావచ్చును.

ఆయాశాస్త్రమున నాయాశాస్త్రమునకు సంబంధించిన పదార్థాదికము నిర్వచింపఁబడి, ఆయారీతిగ నుండవలె నని శాసించుటను మనము చూచుచున్నాము. వ్యాకరణమునఁ బదవిచారమును, మీమాంసయందు వాక్యవిచారమును, న్యాయమునఁ బ్రమాణవిచారము నున్నట్లే యలంకారమున ధ్వన్యలంకారాదివిచారము కలదు కాన నవి శాస్త్రము లగుచో నలంకారము మాత్రము శాస్త్రము కా దని చెప్పుట కణుమాత్రము నవకాశము లేదు.

వ్యాకరణాదిశాస్త్రములకు దర్శనము లనికూడ వ్యవహారము కలదు. దర్శనములందు, ఏదో యొకరీతిగ బ్రహ్మవిచారము కాని, తత్సంబంధము కాని కొంతవఱకు నిరూపింపఁబడియుండును. న్యాయ్యముగ దర్శనశబ్దము జ్ఞానార్థకము. వ్యాకరణాదులందు తత్తచ్ఛాస్త్రసిద్ధాంతములు జ్ఞాతవ్యములు, అట్లే యలంకారశాస్త్రమునుండి తద్జ్ఞానమును సంపాదింపవచ్చును. కాన నిది యు దర్శనమే యగును.

"అలంకారము దర్శనమే యైనచో బ్రహ్మవిచారముతోడి సంబంధ ముండవలెను గదా! అది యిందు లేదే? దీనికి దర్శనత్వ మెట్లు?" అని శంక కలుగవచ్చును. పాణినీయదర్శనమున శబ్దబ్రహ్మ మెట్లో అలంకారదర్శనమున

రసబ్రహ్మము నగ్లు యగుటచేత నాశంక కవకాశము లేదు. వారిమతమున శబ్దమే పరబ్రహ్మ. వీరిమతమున రసమే పరబ్రహ్మ. రసము బ్రహ్మ మనుటలోఁ బ్రమాణ మే మందు రేని కనుఁడు.

"రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వాఽనందీ భవతి!"

[తైత్తిరీయోపనిషత్తు. 2-7-1]

కాన నిది యు దర్శనము కావచ్చును. అలంకారశాస్త్రమును దర్శనమే యని యిప్పటి ప్రసిద్ధపండితు లంగీకరించి యున్నారు. ప్రాచీనకాలమున నెటు లున్నను, ఇక్కాలమున నలంకారశాస్త్రమునఁ బ్రత్యేక శిక్షణ మీయఁబడు చున్నది.

కాని వ్యాకరణాదిశాస్త్రముల కెంతటి యవలంబము ను, ఎంతటి వ్యాప్తి యు, గౌరవమును గలవో, ఈయలంకారశాస్త్రమునకు మాత్ర మిప్పటికిని- అట్టి యవలంబనము- ప్రచారము- గౌరవము లేవు. కాన దీనావస్థలో నున్న యీశాస్త్రము నుద్ధరించుభారము పండితులపైఁ బడియున్నది. దీనియుపయోగములు విద్వద్వేద్యములే యగుట విస్తరించి వ్రాయకుంటిని. విద్వద్వరేణ్యు లందఱు నీశాస్త్రమునకు స్వాగతము నొసంగి గౌరవింతురుగాక!

శ్రీ

సింహాచల ప్రదక్షిణయాత్ర.

— కరి నారాయణాచార్యులుగారు. రామతీర్థము —

మ. అమలాషాఢమునందుఁ బూర్ణిమను సింహాద్రీధరస్వామికిన్
విమలశ్రీకరచందనం బలఁదునుద్వేలోత్సవం బంచుఁ ద
ద్రమణీయాచలముం బ్రదక్షిణ మొనర్పం దీర్ఘయాత్రారతుల్
శ్రమ లెక్కింపక యేగుదెంతురు మహాసంఘోపసంఘంబు లై.

ఉ. వచ్చియుఁ గొంద ఱంతఁ దొలివారము కేయిని దాన మాడి పె
న్నచ్చిక నద్రినిన్ వలగొనం జనుదెంచఁగఁ గొంద ఱంతటం
జెచ్చెర నద్రిపై గుడికిఁ జేరి యటన్ గుడిఁ జుట్టువారుటల్
పెచ్చుగుబత్తితో మొదలువెట్టుదు రందఱు వేకువన్ జనుల్.

చ. మొదలిడి యాత్రికుల్ దమరు పూవుల నూటిపయి న్నఱ న్నిదిం
గుదురుగఁ జేతఁబట్టుక యొకొక్కపరిన్ మరలంగ నొక్కపు
ష్పదళము వైచి కొందఱును బండుల వైచుచు నింకఁ గొందఱున్
ముదముగ నక్షమాలికల పూసలఁ ద్రిప్పుచు నింకఁగొందఱున్
వదలనిభక్తి నాణెముల వైచుచుఁ గొందఱు, నింకఁ గొందఱున్
సదమలవాసనోల్లసితచందనదారుసుఖండికావళిన్
గొదువక వైచుచుం బసుపుఁగొమ్ముల వైచుచుఁ గొందఱున్ ఫల
ప్రదముల స్వప్రదక్షిణములన్ గణియించుచునుంద్రు కోవెలన్.

శా. ప్రత్యూషంబున నర్చకుల్ దమరు శుభ్రస్నాతులై స్వామికిన్
శైత్యామోదలసత్పటీరపరిచర్యాలంకృతుల్ చేసి యుం
బ్రత్యగ్రాంబరసంధృతిం జలిపి పుండ్రం బుంచి కైసేయఁగాఁ
బ్రీత్యాసక్తుల దేవునిం బ్రజలు సేవింత్రప్పు డెంతేలలిన్.

చ. హరిధరణీధరేశునకు హారిపటీరముఁ బూయఁగా మదిన్
గరుడసురాదికాంగన లగణ్యముదాన వరాహదేవు పై
విరివిగఁ బుష్పవృష్టిఁ గురిపించె ననం దగె యాత్రికాంగనా
కరసరసీజముక్తసుమకమ్రగుళుచ్ఛచయంబుఁ గన్గొనన్.

సీ. "గోవింద" యనుచు దిక్కులు పిక్కటిల్లఁగా నిచ్చమీఱఁగఁ గేక లిడెడివారు
"వారాహరూపంబు వాఁ"డటంచును బత్తిఁ బాటల మెండుగాఁ బాడువారు
"అప్పన్నతండ్రి!"యటంచును మదమార వడివడిగాఁ బర్గు లిడెడివారు
"నారి నీవెన్నవసారి క్రుస్సరుచుంటి"వనుచు నన్యోన్యము నడుగువారు
వృద్ధు లెవరేని దొందరఁ బృథ్విఁ బడ్డఁ, గెవ్వ మని కేకలిడికొంచు నవ్వువారు
నయి హరిగిరిప్రదక్షిణయాత్ర మిగుల
సొంపుమీఱుచునుండును జోద్యముగను.

సీ. ఇరుగెలఁకులనుండుసరసపుంగవులపైఁ జిఱునవ్వుతోఁ జూచు చిగురుఁబోండ్లు
తరుణులపైమిషాంతరమునఁ దమయంత నూరక పడఁబోవు యువజనులును
ఫలములఁ జేపట్టి పరులుత్రోయఁగఁ దూలి పోవుచుఁ జరియించుముదుసలులును
స్తోత్ర పాఠముల నస్తోకదీక్షఁ బఠించి వస్త్రంబులఁ జరించు విప్రజనులు
దేవతాలయసాలప్రదేశమందు, వలగొనునవసరంబున బహువిధముల
సంకులంబాయె యాత్రికజనులకెల్లఁ, జూచువారికి నబ్రంబు దోఁచునట్లు.

సీ. అంబరావృతవదనాబ్జలై వలగొంచు మందతఁ జనుమ్లేచ్ఛేందుముఖులు
సంధృతకౌశేయసదమలచేలలై వలగొను క్షత్రియాబ్జాతముఖులు
కరధృతకదళికాకమనీయఫలగుచ్ఛలై యేగు గవరకులాంగనలును
భూరిపటచ్ఛన్నముండితశీర్షలై యరుగుబ్రాహ్మణీధవాంగనలును
గలసి తళతళ మిలమిల గలగలయని, గొలగొలంచుఁ బ్రదక్షిణములనొనర్చు
చుండ రసికాళి కానంద మొదవుచుండెఁ, జూచువారికి నబ్రంబు దోఁచునట్లు.

ఉ. యాత్రికులెల్ల దేవళము నందుఁ బ్రదక్షిణముల్ పొనర్చుచుఁ
క్షేత్రపుద్వారముంగడ విశేషముగాఁ బలుపండ్లు నేయఁగా
నాత్రముతోడ వానిఁ గొని యాగమపాఠకులౌ ధరాసురుల్
గాత్రపటంబులం దునిచి కైకొని పోవుదు రిండ్లకున్ వెసన్.

ఉ. పాయనిభక్తి యాత్రికులు పండ్లను డబ్బులనుం గ్రహించి యా
ప్యాయనలీల దేవళముపై విసరంగఁ దదర్థులెల్ల న
న్యాయము మైని వానికయి "నా దిది నా దిది"యంచు నొండొరుల్
ఢీయని దెబ్బలాటలకు డీకొనుచుందురు తదుత్సవంబునన్.

సీ. "అమ్మ వద్దనిచెప్ప నాలింపనైతివే నడుగిడలే నం"చు నుడువువారు
'దీనితో మూఁడవ తేప గిరిప్రదక్షిణ మేను జేయుట'' యనెడివారు

“నిన్నఁటినుండి నే నిరశనంబుగ నుంటి నాఁకలి మెండాయె”ననెడివారు
“పైవర్షమున కీవు పాప నెత్తుకొని రావలె” నంచు నవ్వుతోఁ బలుకువారు
ద్వాదశక్రోశపరిమితాధ్వావృతోరు, సింహశైలప్రదక్షిణసేవఁ జేయు
నపుడువివిధప్రసంగము లాడుకొనుచు
నెట్టులో మార్గమును దరియింత్రు జనులు.

శా. మింటన్ గొందఱు యాత్రికుల్ గుడిని మేళ్మిం జుట్టువార్కొండకున్
గంటల్ మువ్వలు క్షుద్రఘుంటికలు వేషం గట్టి చిత్రంబుగా
రెంటంబాదునఁ గోకఁ జుట్టి వృషభశ్రేష్ఠంబుఁ గై సేసి వెన్
వెంటం దానిని గొంచు నేగుదురు తప్పెట్లాని యాటాడుచున్.

శా. సంతానార్థసమాగతప్రజలు కాంక్షం దాము దేవాలయా
భ్యంతర్భాగగతప్రసిద్ధ మగుకప్ప స్తంభముం జేరి యొం
తెంతో సుంకము లిచ్చి దంపతులుగా నింపారఁ దత్ స్తంభమున్
సంతోషంబునఁ గౌఁగిలించుకొని ధన్యస్వాంతులై యొప్పెడిన్.

శా. హేరాళంబుగ నిట్లు యాత్రికులు సింహాలాధరాధీశ్వరున్
సారెన్ దర్శనముం బొనర్చుట యు నంతన్ గంగధారాస్థలిన్
నీరాటం బొనరింపఁ జేయుటకు సన్నిష్ఠాత్ములై యర్చకుల్
శ్రీరామానుజయోగిపుంగవుని విచ్చేయింపుఁ గావించుటన్.

సీ. ఒకసీమవైష్ణవప్రకరంబు ద్రవిడదివ్యప్రబంధమును శ్రావ్యముగఁ జదువ
నొకక్రేవ క్షితిదేవనికరంబు వేదపారాయణంబును మంజులతఁ బఠింప
నొకవాటి గుణపటుప్రకటభటశ్రేణి ఛత్రచామరపరిచర్యఁ జేయ
నొకచెంత జంత్రవాదకనికురుంబంబు మంగళవాద్యసమ్మదముఁ జూప
హెచ్చుగా వేత్రహస్తులు హెచ్చరికలఁ
దెలుప రామానుజస్వామి దిక్కువిజయ
యాత్రకై యేగుచున్న ప్రయాణమట్లు
తోఁచె సేవించువారిహృత్తోయజముల.

శా. ఆరీతిం దిరుమజ్జనం బచట నైనంతం గరం బర్చకుల్
శ్రీరామానుజవర్యుఁ గోవెలకు విచ్చేయింపుఁ గావించి స
త్కారం బాయనకుం బొనర్చి యటఁ దీర్థంబుం బ్రసాదంబులన్
సారెన్ గోష్ఠుల కీయ వారుఁ గని ధన్యస్వాంతులై యొప్పెడిన్.

మనుమంచిభట్టు–హయలక్షణవిలాసము.

—ఓరుమళ్ళ అచ్యుతరావుగారు, ఎం. ఏ., రాజమహేంద్రవరము—

మనుమంచిభట్టారకుఁడు రచించిన హయలక్షణవిలాసము- ఓబలరాయనికొడుకగుకంపరాయనికి నంకితము చేయఁబడినది. ఏతద్గ్రంథములోఁ గంపరాయని గుఱించి చేసినవర్ణనములలో సాళువవంశబిరుదము లన్నియుఁ గూర్పఁబడియుండుటచే నీతఁడును సాళువవంశస్థుఁడని యూహింపఁబడుచున్నది. మీసరగండ, బర్బరబాహో, రాయచౌహత్తమల్ల, ధరణీవరాహ, మోహనమురారి, కఠారిరాయ, కఠారిసాళువ- ఇత్యాదిబిరుదము- లన్నియు సాళువనృసింహరాయలును నాతనిదండనాయకుఁ డగు తుళువనరసరాయలును ధరించినట్లుగా వారియాస్థానకవు లగుపినవీరభద్రుఁడును, నంది మల్లయ్య ఘంటసింగయ్య కవిద్వయమువల్లను మనకుఁ దెలిసియున్నది. కావున నీబిరుదములను ధరించిన కంపరాయఁడు సాళువవంశములోనివాఁ డని యూహింపవచ్చును. అతను దండనాయకుఁ డని తెలియుచున్నది, గాని, యెవరియొద్ద దండనాయకుఁడు గా నుండెనో చెప్పుటకు వీలు లేదు. ఓబలకంపా యని పిలువఁబడుటచే నాతను, ఓబలరాయనికొడుకని స్పష్టము. ఆయోబలరాయఁ డెవరికొడుకో, యేకాలపువాఁడో స్పష్టముగాఁ దెలియదు. సాళువవంశములోని సాళువమంగునకు ఓబలుఁ డని యొకయన్న యుండెను. కంపరాయఁ డాయోబలుని పుత్రుఁడేమో యని సందేహము కలుగుచున్నది.

పొదిలిపట్టణపు దండకవి లెంబట్టి సాళువనృసింహరాయలును తెలుఁగురాయలును నొకకుటుంబములోనివారలే యని తోఁచెడిని. ఆకుటుంబములోఁ గూడ నిద్దఱు కంపరాయలు కాన్పించుచున్నారు. వీరి కెవ్వరికిని ఓబలరాయఁడు తండ్రిగా నుండలేదు.

కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమయాంధ్రకవులచరిత్రలో మనుమంచిభట్టుకాలము నిర్ణయము చేయలేక ఓబలకంపరాయ డెవఁడో గుర్తింపలేక యట్టే విడిచిపెట్టిరి.

ఇట్లుండ, నీకంపరాయనిగుఱించి మఱికొన్ని చరిత్రాంశము లీగ్రంథమున నాదృష్టికి గోచరించినవి. వానియథార్థసందర్భములు విచారణీయము

లు. ఈ గ్రంథమందు కొన్నిచోట్ల- పైఁ జేర్కొనినబిరుదములు గాక మఱి కొన్ని బిరుదములు కాన్పించుచున్నవి. చాళుక్యతిలక, సాళువకంప, చాళుక్య చూడామణీ, రాయగండరగాళీ- యనుసంబోధనము లచ్చ టచ్చట నున్నవి. కావున సాళువబిరుదములు వహించిన యీకంపనృపాలుఁడు చాళుక్యవంశములోనివాఁ డని చెప్పవచ్చును. సాళువనృసింహరాయలవంశస్థులు చాళుక్యవంశజు లని చెప్పికొనినట్లు కాన్పింపదు.

రాయగండరగాళీ యనుబిరుదము సాళువవంశస్థు లెవ్వరును వహించినట్లు కనుపట్టదు. ఈ బిరుదమును గుఱించి మ. రా. రా. నేలటూరి వెంకటరమణయ్య M. A. P. H. D గారు 1929 సం॥ జూన్ నెల భారతిసంచికలో వ్రాసిన అరవీటివంశచరిత్రమం దిట్లు వ్రాసిరి. "కొటికంటి రాఘవుడు (అరవీటితాత పిన్నమరాజు కొడుకు) కంపిలిరాజు సైన్యముల జయించి యాతని రాజ్యసప్తాంగముల హరించి 'గండరగూళి' యను బిరుదంబు గొనియె నట. అరవీటి వంశరాజులందు గొంద ఱీబిరుదమును ధరించినవారు గలరు. సంగరాంగణచర్య కంపిలిరాయసప్తాంగ గండరగూళి సద్బిరుదాదిసంగ్రహణోజ్వలా' యన్నపద్యభాగము వల్ల దెలియుచున్నది."

ఇంతియే గాక మఱియొక చక్కని చరిత్రాంశము నాసూక్ష్మపరిశీలనకుఁ గాన్పించినది. ఈగ్రంథమందలి మూఁడవ యాశ్వాసము మొదటి పద్యమున నిట్లున్నది.

క. శ్రీకరకటాక్ష విజయ, శ్రీకాంతా, కృష్ణరాయ సిద్ధకృపాణా
స్వీకృతఫలసత్వర పర, భీకరభటయూథ కంపపృథ్వీనాథా.

అనఁగా మంగళప్రదమైన కటాక్షము గలవాఁడా, విజయలక్ష్మి వరించినవాఁడా, కృష్ణరాయనికి సిద్ధమైన ఖడ్గము ధరించినవాఁడా............" యని యర్థ మిచ్చుచున్నది. ఇందు, కృష్ణరాయనికి సిద్ధముగా ఖడ్గమును ధరించినవాఁడా యనుటచే నీకంపరాయఁడు శ్రీకృష్ణదేవరాయల కాలములో నుండి యాచక్రవర్తిక్రింద సన్నిహితదండనాయకుఁడుగా నుండిన ట్లూహింపవచ్చును. నే నెఱిఁగినంతవఱకు, కృష్ణదేవరాయని సైన్యాధిపతులలో నీమో బలకంపరాయని పేరు కాన్పింప లేదు. చరిత్రాన్వేషణపరాయణు లగుపండితోత్తము లీవిషయమును నిర్ణయింతురుగాక!

మనుమంచిభట్టారకుఁడు బ్రాహ్మణుఁడు, భైరవాచార్యునిపుత్త్రుఁడు. ఏదే

శిష్యుఁడో చెప్పుట కాధారములు లేవు. పేరునుబట్టి బహుశః కర్నూలు గుంటూరుసీమలవాఁ డని యూహింపవచ్చును. కవితాచాతురీధురీణుఁ డని యు, నిఖలభాషాప్రవీణుఁ డనియు, తాను జెప్పికొనెను. ఈకవి రచించిన హయలక్షణవిలాసము, అయిదాశ్వాసముల గ్రంథ మైనను ప్రస్తుతము మొదటి మూఁడాశ్వాసములును, నాల్గవయాశ్వాసమునఁ గొంతభాగమువఱకే లభ్యమైనవి. కొన్నివ్రాఁతప్రతులలో, ఆశ్వాసములకు బదులుగా అధికారము లను పేరు కాన్పించుచున్నది.

ఏతద్గ్రంథమందు, అశ్వప్రశంసయు, ఆవర్తలక్షణంబును, దశక్షేత్ర విభాగంబును, గంధలక్షణంబును, పుండ్రలక్షణంబును, నిదానలక్షణంబును, చికిత్సయును, లవణవిధియును, ఉదకవిధియును, ఘాసఖాణప్రకారంబులును, క్రమంబునం జెప్పంబడినవి.

మనుమంచిభట్టారకుఁడు రచించిన గ్రంథభాగ మే గ్రంథమున కనువాదమో చెప్పుటకు వీలు లేదు. ఈగ్రంథమును శాలిహోత్రాది సంస్కృతకవుల యశ్వశాస్త్రములతో సరిచూచి భాషాంతరీకరణవిషయమును నిర్ణయించుటకు నాకాగ్రంథము లెవ్వియుఁ జిక్కుట లేదు. ఈగ్రంథముయొక్క మాతృకను కనిపెట్టి దానికిని దీనికిని గలపోలికలను నిర్ణయించుట యే విమర్శకులైనను జేయఁబూనినయెడల నేతద్గ్రంథవిమర్శనము సమగ్రము కాఁగలదు. *

మనుమంచిభట్టారకుని శైలి చాల రసవంతముగా నుండి కడుహృద్యమైనది. సామాన్యజనులకు రుచిగలుగని పశుశాస్త్రవిషయ మైనను, ఈకవి తనశైలీమాధుర్యముచే మనోరంజకముగాఁ జేయఁగలిగెను. అచ్చ టచ్చట చక్కని యుపమాద్యలంకారములు వాడుకచేసియు, ద్రాక్షాఫలగుళుచ్ఛముల వలె మనోజ్ఞ మగు పదజాలము నుపయోగించియు, మృదులకవితాపాకమును మంజులనిక్వాణగతిని మేళవించియు, హృదయానురంజకముగాఁ జేయఁగలిగెను. నన్నయాదికవులయందువలె సంస్కృతశబ్దజాల మెక్కువగా నున్నను, అన్వ

* ఈగ్రంథముతోపాటు మఱియొక గ్రంథభాగము గూడ కలసి యచ్చుపడియున్నది. ఆభాగమును అశ్వశాస్త్రసంబంధ మైనదియే. అది కొంకణపతియగు కన్నరాజున కంకితము చేయఁబడినది. అకన్నరాజు మల్లయామాత్యునకును భీమాంబకును పుత్రుఁడు. అతనికి రాయచాహత్తమల్ల యను బిరుదముగలదు. కవియెవరో తెలియదు.

యక్లిష్టత గాని, శబ్దకాఠిన్యము గాని కానంబడవు. కావ్య మంత యు, నింపుసొంపులతోఁ గులుకుచున్నది. ఈ క్రిందిపద్యముల మురువంపుహరువుం దిలకింపుఁడు.

శా. వేణుక్రౌంచమృదంగదుందుభిలసద్వేవేద్రనాగోల్లస
ద్వీణావారిద మంజునాదములకున్ వియ్యంబులై యొప్పని
క్వాణంబుల్ గలవాజి యిచ్చు పతికిం గల్యాణముల్ కంపనా
క్షోణీపాలక సుప్రతాప శుభముల్ స్తోత్రైకపాత్రంబులున్.

ఉ. సారపు నీలమేఘములఛాయలు ఛాయలఁబోవనాడి యం
భోరుహకోమలద్యుతికి బొమ్మల బెట్టి ప్రసన్నమై యంశూ
రరుచిప్రభావములఁ బోర జయించి మనోహరాకృతిన్
వారణ నొప్పమీఱునది వాజులకెల్ల గుమారమన్మథా.

ఆశ్విక సైన్యబల మధికముగా నుండుటచే నశ్వపతులని పేరొందిన తురుష్క ప్రభువులతోఁ బోరాడుటకు విజయనగరరాజులును, అశ్వదళములను గొని విదేశములనుండి తెప్పించుచు వచ్చిరి. అశ్వముల నెక్కుడుగా నుంచుకొనుటచే అశ్వపరీక్ష యవసర మయ్యెను. కావున సంస్కృతములో నున్న శాలిహోత్రుఁడు మున్నగువారు రచించిన అశ్వశాస్త్రగ్రంథములను దేశభాషలలో భాషాంతరీకరింప నవసర మయ్యెను. కన్నడభాషలో అభినవచంద్రుఁడను బ్రాహ్మణకవి క్రీ॥ వె॥ 1400 సం॥రంలో అశ్వవైద్య మను గ్రంథమును రచించెను. తెనుఁగున మనుమంచనభట్టీయశ్వశాస్త్రమును సులభమైన శైలిని రచించి యాంధ్రదేశీయుల కపార మగు మేలొనరించెను.

చ. అరయఁగ సర్వలక్షణ సమంచిత మైన తురంగరత్న మే
నరునిగృహంబునం దొకదినంబున నుం దగురీతి నుండు నా
పరమపవిత్ర గేహమునఁ బాయక నిల్చు రమావధూటి శ్రీ
ధరునియురఃస్థలింబలె ముదం బెసలారఁ బ్రసన్నచిత్తమై.

పాథేయము.

— కవితావినోద- అల్లంసెట్టి అప్పయ్యగారు-పొందూరు. —

గీ. వెలవెలంబాఱు రిక్కలు విధునిమ్రోల
విధుఁడు మార్తాండునెదుటను వెల్లఁబాఱు
విద్యచే మూఢభావంబు పెల్లడంగు
జ్ఞానమున విద్యచేఁ గల్గు గర్వ మణఁగు.

గీ. అడవిలో నెల్లచెట్లుండ ననువుపడును, చిన్నితోఁటలో నయ్యవి కొన్నియుండు
జ్ఞానిచెంతకుఁ బెక్కండ్రుపూనివత్తు, రల్పమతిచెంతఁ గొందఱె యాశ్రయింత్రు.

గీ. అంగటంగల వివిధఫలాళికంటెఁ, బెరటిచెట్టునఁ గల పండె సురుచిరంబు
గ్రంథములఁగాంచునీతులకంటెస్వయము,గాగ్రహించిననీతికిఁగలదువిలువ.

గీ. అగ్నికొంచెమ యైన హెచ్చుగను వీవ, నీరుఁ జల్లిన నది యెల్ల నాఱిపోవు
జ్ఞానమదికొంచెమైనఁ బ్రోత్సాహవశత, వృద్ధిఁగను నాశమగునది హేళనమున.

గీ. ఝరులు విస్తృతిఁ జెందు సాగరునిఁ జేరు
కొలఁది, మనుజులు పరమేశుఁ గొలిచి యతని
దరికిఁ జేరు కొలంది, నుదారభావ
కలితసమ్మోదవశతను గ్రాలుచుంద్రు.

గీ. పక్వమై మెత్తఁగానుండిపండు వెలయు, గట్టిదై బిట్టుగానుండుఁ గసరుఁగాయ
కరుణచే నొప్పియుండును ఘనవివేకి, కఠినచిత్తుఁడై యవివేకి కలుషుఁడగును.

గీ. గాలివీచినఁ బుడమిపై ధూళి రేఁగు, నయ్యది యడంగు వర్షమావంత పడిన
గర్వమొదవు నీశునిఁ గూర్చి కడఁగు చర్చ, నశ్రుధారల స్వచ్ఛమై యది యడంగు.

గ్రంథస్వీకారము.

---

1. ప్రణయచాంచల్యము—ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలోని ౭౨ వ పుష్పము. గ్రంథకర్త బ్ర॥ శ్రీ తేకుమళ్ల రామచంద్రరావుగారు యం. యే., బి. యల్. క్షమార్పణము అను గ్రంథమును వ్రాసినది వీరే యని పాఠకులు తెలిసికొనియుందురు. ముప్పదియైదు ప్రకరణములు ౨౮౫ పుటలు. ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయములో, పిఠాపురమున దొరకును. వెల రు 1-8-0

---

2. సర్వమధురము—ములుగు పాపయారాధ్యమహాకవి రచించినది. వరంగల్ శైవప్రచారిణీ ముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది. సంశోధకులు బ్రహ్మశ్రీ తాడేపల్లి వేంకటప్పయ్యశాస్త్రిగారు- ప్రకాశకులు బ్రహ్మశ్రీ ములుగు వీరభద్రశాస్త్రిగారు. పాపయారాధ్యులు సంస్కృతమున కల్యాణచంపువు మొదలగునవి రచించెను. క్రిందఁ దెల్పఁబడు సరసహృదయానురంజనము మొదలగు మిశ్రకావ్యములను పెక్కింటిని విరచించెను. దేవీభాగవతముం దెనిఁగించెను "జగత్ప్రసిద్ధుఁడైన శ్రీరాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయనివారి మహాసంస్థానమున నీయన ప్రధానపండితుఁడు, పరమమిత్రుఁడు, గురుఁడుగా నుండినవాఁడు. ఆ ప్రభువిభావసుందు ౧౭౭౬ సం॥కు సరియగు ధాతువత్సరమున నస్తమించె"నని సంశోధకులు తెల్పియున్నారు, కావునఁ గవికాలము నద్ధియే. ఈసర్వమధుర మచ్చతెనుఁగు ప్రబంధము. 520పద్యములను మూఁడువిన్నపములలో నిమిడ్చెను.

క. శ్రీమతి యనురాచూలిం, దామరవిరికంటి కేలుదమ్మిం గొనె నం
 చేమో వింటెమి తెల్పుమి, యామెలఁగడె డెందమునకు నామెతలంపుల్

క. అనినం బ్రాబలుకుల చి, క్కనుపొందఁగఁ జేయువాని యనుఁ గిట్లనియెం
 ననుగాలిమేఁతపానుపు, టనువరి ముచ్చటల వినుఁ డటంచు వలపునన్.

అను పద్యములవలనను,

చ. ఇది యుపరంజనొమ్ముపయి నింపుగఁ గెంపులు చెక్కినట్టు లో
 ప్పిదముగ మింటితెర్వరులఁ బెద్దల నిద్దఱఁ జెప్పు కబ్బమై
 మొదవులపాల తెమ్మెలన ముచ్చటలం గల ముల్గుపాపయా
 రదు లొనరించు సర్వమధురంబున మూఁడవవిన్నపం బగున్.

అను గద్యప్రత్యామ్నాయపద్యమువలనను గథఁ దెల్పెడును. కవిత్వము మృదువుగను సర్వమధురముగ నున్నది, చూడుఁడు-

చ. ఇదివఱ కేమియయ్యె నిఁక నింతట నేమియుఁ జేయకుందువో
కదయను కొంకుమీఁదఁ గొఱగా దిదె డెందము దెల్పుదాన న
న్నదఁగదియించి యేలుకొనవేనియుఁ బుట్టువు లెన్ని యేని నె
త్తెదఁ దుద కీవె చేర్గడఁగఁ దీర్చెద నోర్చెద మీఁదియానలన్.

చ. పిలిచినఁ బల్కఁడయ్యెఁ గనువేదురు చెందెఁ జలించె డెందమున్
కొలువెఱుఁగండు మేనిసొబగుం గనఁ డెవ్వరి పంపులేదు లో
వెలిదెలియంకు దప్పియును వేసటయుం గడు పంటమానె నా
కలిజడదారిఠిట్టు తను గ్రమ్మిన నగ్గడె తేఁడు నంతలో.

జగ్గయ్యపేఁటలోని ప్రకాశకులకు వ్రాయఁగోరెదము. వెల రు ౧.

---

3. సరసహృదయానురంజనము—వరంగలు శైవప్రచారిణీ గ్రంథమాల 7 వ కుసుమము. సంపాదకులు కోడిమేల రాజలింగాచార్యులవారు- ఇది మిశ్రకావ్యము- కథ- కుమారస్వామి వివాహము మొదలగుచరిత్రము- వేయిపద్యములకు మించినగ్రంథము, అయిదాశ్వాసములు. మిశ్రకవిత్వమును హృద్యమైనది- కొన్నిపద్యములు.

మ. తలిదండ్రుల్ సకలార్థవేత్త లని వేదంబు ల్వచించుం గదా
తలపోయం ద్వదధీన సౌదు నను నర్థంబేల భావింపరో
తెలియంబోలు నకైన వల్లభ నినుం దేరాదె మజ్జీవనా
కులత ల్దీరుపరాదె యేల పలువాక్కుల్ కర్మభోగ్యంబగున్.

మ. నెలఁతా నీసహకారవర్తనము రాణించె న్సదా భోగమం
జులతన్ గొమ్మలకున్ ఘటిల్లెఁ గద మెచ్చ్బల్గా మరుస్కండలో
చ్చలితానుగ్రహముం బొసంగె నిఁక వైశాఖానుకూల్యంబ రై
కలకంఠీ లలితాంక సార్థకత చొక్కంబయ్యె సం చెన్నఁగన్.

ఇది జగ్గయ్యపేఁటలోని ములుగు వీరభద్రశాస్త్రిగారియొద్దఁగాని వరంగల్ శైవప్రచారిణీ ముద్రాశాలలోఁగాని దొరకును. వెల రు 1-4-0

4. కృష్ణార్జునసంవాదము—(ద్విపద)గయోపాఖ్యానము. దీనిని రచించిన కవి సంస్కృతప్రబోధచంద్రోదయ నాటకమునకు వ్యాఖ్యానము వ్రాసిన నాదెండ్ల గోపమంత్రి. హైద్రాబాదు రెడ్డివిద్యార్థి వసతిగృహము భాండాగార క్షేమంకరు లగు శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు సంపాదించి ముద్రింపించి ప్రకటించిరి. ముద్రితప్రతిలో లేక పరిషత్పుస్తకభాండాగారమున నున్న 4514 సంఖ్యగల తాళపత్రగ్రంథములో నున్న గ్రంథాదిచరణములు మే మిందు లోకమునకును ద్వితీయముద్రణమున వారు చేర్చుటకును నీక్రింద నిచ్చుచున్నాము.

"కాంతామనోహరాకార విస్ఫూర్తిఁ, గంతుజయంతసంకాశుఁడై తనరి
శ్రీయశోనిత్యుండు శ్రీకృష్ణదేవ, రాయసామ్రాజ్యభారధురంధరుండు
బలవదరాతి భూపతినతపాద, తలుఁడు సాళువతిమ్మదండనాథునకు
లక్ష్మీమహాదేవిలాలితనొప్పు, లక్ష్మన్నకు జనించి లాలితశ్రీలఁ
బెరిఁగిన తిరుమలాంబికఁ బెండ్లియాడి, నిరుపమప్రాభవనిత్యుఁడై వెలసె
నతనికి ననుజుండు ననఘవర్తనుఁడు, చతురనానాగుణజాలకోవిదుఁడు
భద్రలక్షణ రామభద్రప్రసాద, సద్రాజ్యబహుళదక్షణవిచక్షణుఁడు
సమదశాస్త్రవరరాజసచివసన్మంత్రి, తిమిరసూర్యుండు…… …
వరగుణాచారవిశ్వంభరాచక్రి, పరిపూర్ణయశుఁడు గోపప్రధానుండు
చండమహీధవ సాళ్వారితిమ్మ, దండాధినాథ సంతతకృపామహిమ
వినుతి కెక్కిన కొండవీటిదుర్గంబు, ఘనత నేలుచు సొంపుగా నొక్కనాఁడు
నవరసజ్ఞులును బాంధవులు మాగధులు, కవులును రాజపుంగవులును గొల్వ
వన్నెగాఁ గోవిదవర్గంబు… …నున్నతశ్రీలఁ బేరోలగం బుండి
మద్వంశ్యకర్తయై మహినుతిగన్న, సద్వర్తనుండు విశ్వామిత్రమౌని
యజ్ఞవాటమునఁ బాయని వేల్పుగాన, విజ్ఞానమునఁ జాల వివరించి కొండ
వీటి కాధ్యాంతరవిలసిత యజ్ఞ, వాటి కారామవేశ్వరునకు వరుసఁ
ప్రాకారగోపుర ప్రాసాదతతులు, శ్రీకరప్రభలచేఁ జెన్నొంది వెలయఁ
గట్టించి నలుగడఁ గాంతిగాఁ జేసి, మట్టుగా దేదీప్యమానమై వెలయఁ
బొరివజ్రవైడూర్యపుష్యరాగములఁ, బరఁగంగ సోపానపంక్తులు గట్టి
బలితంపుహేమకుంభంబు లెత్తించి, వెలయంగ నిత్యనైవేద్యంబు కొఱకు
అలఘుతరశ్రీల కాస్పదంబగుచు, వలరెడు మైదవోలను పురోత్తమము

వినుతమహోత్సవవిగ్రహంబులును, దెనుపొందవేడ్క నర్పించి చిత్తమున
దనివోక వాక్ప్రౌఢి జాయగాఁ గోరి, వనజాతబాంధవాన్వయవర్ధనునకు
నిరుపమరుచిహారినీలవర్ణునకు, వుద్దండదళితశంకరకార్ముకునకు
బంధురమూర్తికిం బౌలస్త్యదైత్య, గంధదంతావళకంఠీరవునకు
శతమఖప్రముఖనిర్జరనికురుంబ, నతపతాంభోజాతునకులన త్కొండ
వీటికాభ్యంతరవిలసితయజ్ఞ, వాటికారాఘువేశ్వరునకుఁ బరమ
శాంతమానసునకు జానకీపతికి, నెంతయుఁ బ్రీతిగా నేరచియించు
చారుకృష్ణార్జునసంవాదమునకు, నారూఢవృత్తాంత మది యెట్టిదనిన
శ్రీవత్సలాంఛను శ్రీరామచంద్రు, భావంబులోన సద్భక్తిఁ దలంచి
మును నైమిశారణ్యమున శౌనకాది, మునులు సూతుని జూచి మురవైరితోల్లి."

అంతమునఁ గొంతభేదముగలదు.

...శౌనకాదిప్రసిద్ధ, మునులకు వేడ్కతో మును విన్నవించె
ఘనపురందరశిలాఘనవర్ణుపేర, సనకాదియోగీంద్రసన్నుతుపేర
...వత్సలు కొండ, వీటికాభ్యంతవిలసితయజ్ఞ
వాటికారాఘువేశ్వరుపేర వెలయ,
భూచక్రమునన్నృపపుంగవసభల, నాచంద్రతారార్కమై.

ఈభాగములో, కొండవీటిలో, తమగోత్రకర్తయైన విశ్వామిత్రునిక్రతు రక్షకుఁడైన "యజ్ఞవాటికారాఘవస్వామియాలయము బాగుచేయించినట్లును, ఆదేవునకు మైదవోలను గ్రామమిచ్చినట్లును మొదలైన చరిత్రము కొంత కనఁబడుచున్నది.

గ్రంథపాతములును దప్పులును బరిషత్పుస్తకమునందునుఁ గొన్నిగలవు. ముద్రితప్రతిప్రారంభపత్త్రమునకును, పరిషత్ప్రతిప్రారంభపత్త్రమునకును చాలభేదము కన్పట్టుచున్నది. రెండుపాఠములు నొక్కనోట వెలువడినవిగాఁ దోఁపదు. ఈగ్రంథము వెల రు ౦-౬-౦ హైదరాబాదులో శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి. ఏ., బి. యల్. గారియొద్ద దొరకును.

---

5 వేదాంతగీతాడిండిమము—శ్రీశంకరభగవత్పాదాచార్యుల సంస్కృతమునకుఁ దెనుఁగు- తూ॥ గోదావరి, గవర్నమెంటు మేడపాడు బోర్డుబాలికా పాఠశాలా ప్రధానోపాధ్యాయులు బ్ర॥ పెండ్యాల నారాయణశర్మగారిచే నాంధ్రీకరింపఁబడినది. 94 గీతపద్యములు. కొన్నిపద్యములు చిత్తగింపుఁడు—

గీ. సత్యమెవ్వఁడు బ్రహ్మము జగము మిథ్య, జీవుఁడే బ్రహ్మమితరుని౯ జెప్పవలదు
దీని౯ దెలిసిన మనుజుండు తేజరిలుచు, ముక్తినొందుట తథ్యంబు ముద్దుకృష్ణ.
గీ. బ్రహ్మజీవులభేద మబద్ధ మెపుడు, సత్తచేతను లేదుసూ జగతి సత్త
లన్నిటికి భేదముండెను ననెడిమతము, ఇలను లేదెంచి చూచిన నీశకృష్ణ.

సంస్కృతపరిచయములేని మోక్షార్థు లీపవిత్రగ్రంథము నుపయోగించికొని కృతార్థు లగుదురుగాక. గ్రంథము కవిగారియొద్దనే దొరకును. వెల వేయఁబడి యుండలేదు, గాన, నిది మఱియు వెలలేనిది.

---

6. కథాసుమాంజలి.

తెనుఁగుకథలు- బ్ర॥శ్రీ చెన్నపురిసేవాసదనములోని తెలుఁగుపండితుండగు ఆకుండి వెంకటశాస్త్రిగారు, పిఠాపురం హైస్కూలులో నుపాధ్యాయులు బ్ర॥శ్రీ మాచిరాజు సీతాపతిరావుగారు, కురుమెళ్ల వెంకటరావుగారునను ముగ్గురచే రచియింపఁబడిన 72 పుటలపుస్తకము. చెన్నపురి, శంభుదాసువీథిలోని టి. వి. చెల్లప్పశాస్త్రి అండు సన్సువారు ప్రకటించిరి. ఇందు హుకేషస్, మూఁడుప్రశ్నలు, మీనలాదేవి, యూలిసిస్, కృష్ణకుమారీ దేవి, కర్మాదేవి, మనోరమ, భ్రాతృవాత్సల్యము నను నెనిమిదికథలు గలవు. అందందు, వ్రాఁతతప్పులు గలవు. ఐవనుఁడు కొంచమువివేకి- ఉత్తరప్రత్యుత్తరములఁ జలుపుమ, అంగసౌష్టవము, ఆతనికివ్వఁబోవునెడ- అఱసున్నలు బండిరాలు నొక్కనియమముగా లేవు. శైలి చాలభాగము సుగమముగనే యున్నది. 33 పేజీలోనుండి కొంత,

"ఒకనాఁడు కృష్ణకుమారి దేవళమున కేగి తనచెలికత్తెలతో సరససల్లాపము లాడుచు గృహమున కేగుచుండ రామసింగు ననుచరవర్గములోని ముగ్గురు దుండగీండ్రు తమముఖము లితరులకుఁ గనఁబడకుండఁగ వికృతవేషములఁ దాల్చి వచ్చి యామె నాకస్మికముగ ముట్టడించి బంధించి వైచిరి. అట్లు బంధించి సమీపమున నున్నయొకపాడలోని కీడ్చివైచిరి." దీని వెల రు 0-4-0 పై చెల్లప్పశాస్త్రి అండు సన్సువారియొద్ద దీనితోపాటు- పాఠశాలలలో నుపయోగపడు పుస్తకములు, వాచకములు, భూగోళములు, కథలు, మొదలగునవి దొరకును. పుస్తకములపట్టికకై వ్రాసి తెప్పించిచూడుఁడు.

---

7. శ్రీవీరేశలింగస్మృతి.

గుంటూరు బ్ర॥ రాయసము వెంకటశివుఁడు ఎం. ఏ. యల్. టి. గారు వ్రాసినది. కీ॥ శే॥ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి జీవిత చరిత్రములోని కొన్నిభాగములు. ఇందు 12 ప్రకరణములు గలవు. శ్రీ వేంకటశివుఁడుగారు పంతులుగారితోఁ గల పరిచయమున నపుడపుడు గ్రహించిన వారివిషయము లన్నియు నిందుఁ గూర్చుచువచ్చిరి. వీరేశలింగముపంతులుగారి చరిత్రము జగద్విదితము. గ్రంథముం జదివి తెలిసికొందురని విశేషించి యిందు వ్రాయఁబూనలేదు. వెంకటశివుఁడుగారు పంతులుగారియం దున్న భ్రమప్రమాదాదులను మంచిచెడ్డలను నిందు నిష్పక్షపాతముగ వివరించిరి. దీనివెల 0-8-0 ఇదియేకాక యితరములగు కథాగుచ్ఛము, కమలాక్షి, రాజేశ్వరి, చిత్రకథామంజరి, వ్యాసావళి, హిందూసుందరీమణులచరిత్రము మొదలైనవి 'గుంటూరులోఁగాని, భీమవరములోఁగాని రాయసము వేంకటశివుఁడుగారి యొద్దను-గుంటూరు, భీమవరము, నరసాపురములలో రాయసము సోదరులయొద్దను దొరకఁగలవు.

---

8. ఆత్మకథ—ద్వితీయసంపుటము ఇందునాలు, నైదు భాగములు గలవు. మహాత్మగాంధీగారి యాత్మకథకుఁ దెనుఁగు. నాలుగవభాగములో ౪౭ విషయములను, అయిదవభాగములో ౪౩ విషయములును గలవు. ఇది మహాత్ముని యాత్మకథయే గాని, ప్రతిమానవునకును నాత్మజీవనమున కుపయోగపడును. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని యధ్యాత్మవిదులు వేదాంతమనియు నిట్లు పలువురు పలుదెఱంగులఁ దలఁపఁదగియున్నది. శతావధాని బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి యనువాదమును దగినట్లు హృదయంగమముగ నున్నది- శైలికి పూర్ణాహుతి ౩౫౭ పుటలోని కొన్ని బంతులు.

"సత్యముకంటె వేఱుగా పరమేశ్వరుఁ డొకఁ డున్నాఁడని నాకనుభవము లేదు. సత్యమున కహింసయే రాజమార్గమని యీ గ్రంథమందలి ప్రతిపుటయుఁ జెప్పఁజాలనిమొడల నా యీ ప్రయత్నమంతయు వ్యర్థమని తలంతును. నా ప్రయత్నమంతయు వ్యర్థమయినను నాసిద్ధాంతము వ్యర్థము కాదు. ఇంతకును నాయహింస సత్యమైనను అపక్వముగనే అపూర్ణముగనే యున్నది. కావున నాకనుఁగొనఁగలిగిన దా సత్యసూర్యునిలో నొకకిరణమే." ఇది మహాభారతములోని, ఉపవాసవ్రతముకంటె వేఱుతపము లేదు. వ్రతమనఁగా మేని ప్రన్నదనము నివురచేతగాదు, సత్యమునహింసయును గాని" యనియున్న మాటలను దలపించుచున్నది. 388 పుటలమూలమును 46 పుటలు అకారాదిపదాదిసూచియుఁ గల దీని వెల రు 1. ఆంధ్రపత్రికాకార్యాలయమున దొరకును.

బ్రళయకాలతాండవలీలఁ బ్రజ్వరిల్లు, ఫాలలోచను నుగ్రరూపంబు వోలె
నంబరంబును దిక్కులునాక్రమించి, యతిభయంకర మయ్యెనాయంబుదంబు.

వ. ఆలోన నమ్మహావాయువు తలక్రిందుగా వ్రేసిన. ౧౦౩

క. కలజను లందఱు నెంతయుఁ, గలకలమున నార్తిఁ బొందఁ గల మవియంగాఁ
గలఁగక సముద్రదత్తుఁడు, పలక యొకటి వట్టి యీఁదెఁ బటుధైర్యమునన్.

క. నను నప్పు డొక్కమీనము, గని మ్రింగుట నల్ల దానిఘనతరకుక్షిం
దను వైకల్యము నొందక, యనపాయత నుండితిం జిరాయువు కలిమిన్. ౧౦౫

శా. నాపుణ్యంబున నొక్కజాలరి వలం దన్మత్స్యముం బట్టి గ
ర్భాపాయం బొనరించి నన్నుఁ గని యత్యాశ్చర్యముం బొంది య
త్యాపన్నత్వముతోను ద న్నడుగఁ దా నద్దీవిపే రుత్కట
ద్వీపం బన్న విధి న్నుతించి కడుఁ బ్రీతిం బొందుడెందంబుతోన్. ౧౦౬

క. యతిపతి చెప్పిన సత్య, వ్రతుఁ డనువృద్ధుకడ కేగి వానికి నేఁ జె
ప్పితి నాదగు వృత్తాంతం, బతఁ డెంతయుఁ జోద్యపడఁగ నాద్యంతంబున్.

క. నామాటలు విని దాశ, గ్రామణి కనకాఖ్యపురము గల దిల ననఁగా
నేను విసము విసకున్నను, నే మగు విను మప్పురంబు నెఱుఁగు తెలంగున్.

ఉ. దీవులవార లెల్లఁ జనుదెంతురు వారసి గాఁగ నెల్లి ల
క్ష్మీవిభుఁ గొల్వ నచ్చటికిఁ జేరువఁ బుష్కరనామసంజ్ఞ మ
న్దీవికి హేమ పట్టణము నిశ్చయ మద్ది యెఱుంగవచ్చు వే
నీవును నేను నచ్చటికి నేగుద మంచుఁ బరోపకారతన్. ౧౦౯

క. నను నాదీవికిఁ దోడ్కొని, వననిధినడుమ నరుగ నొక వటముసమీపం
బున నోడ దైవవశమున, ఘనమగుసుడిఁ బడిన నేను గంపింపంగన్. ౧౧౦

గీ. చలన మొందక యవ్వటశాఖఁబట్టి, వేగ మెక్కు కలము సుడి వెడలఁదెచ్చి
నిన్ను నెక్కించుకొనియెద నన్న నట్ల, యతిరయంబున నెక్కితి నక్కుజంబు.

క. సుడి వెంపర వడి ముంపఁగ, వెడలింపఁగ రాక దాశవిభుఁడు వివశుఁడై
జడనిధిఁ గలంబుతోడన, పొడవడఁగెను నాదుమనము పురపురఁబొక్కన్.

వ. ఆలోన లో నార్తిం బొంది యి ట్లంటిని. ౧౧౩

మ. చెలులం గానక కానలోఁ దిరుగఁగాఁ జేమాయల న్మానినుల్
వలలం బెట్టిన నిక్షేపంబు లనుచు న్వాంఛారతి న్వచ్చి యా
పలుపాటు ల్వడి పీనిఁ జేరి యితఁడుం బాపంబు దైవంబుచేఁ
బొలియంగా నిటు దిక్కుమాలుదు నె యంభోరాశిమధ్యంబునన్. ౧౧౪

క. తరుణుల వరించి కనియెద, ధరణీశ్వరు ననినయాన దైవము చెఱిచెన్
మరణము శరణని యంతః, కరణంబున నిశ్చయింపఁగా నట్టియెడన్. ౧౧౪

వ. ఆక్రోశదనర నాకాశవాణి యిట్లనియె యక్షుం డొక్కరుం డొక్కమహా మునిశాపంబున నిచ్చట నీవృక్షంబై నిలిచె నీవు దొలంగిపోయిన శాప మోక్షంబు నొందెడు నీవు మరణోద్యోగంబు మాని నేఁ డీతరువున వసి యింపు మెల్లి కనకపురంబుఁ గనియెద వనిన నద్భుతం బంది యదియుం జూచెదఁగాక యని యున్నంతను. ౧౧౫

క. భూపాల నాఁటిరాత్రి మ, హాపక్షులు గొన్ని వచ్చి యందలిఘనశా
ఖాపంక్తి నంది యాశ్చ, ర్యాపాదసమున్నతోజ్జ్వలాకారమునన్. ౧౧౬

వ. అట్లుండి యమ్మహావిహంగంబు లెల్ల రేపకడఁ గదలి కనకపురంబునకుం బోద మని తమలో మనుష్యభాషల సంభాషించిన సంతోషించి. ౧౧౭

క. అం దొక్కపక్షి ఱెక్కల, సం దల్లనఁ దూఱి నెమ్మి శయనించితి నేఁ
జెంది వసించుట యించుక, యుం దెలియకయుండె దాని కురుతనువగుటన్.

క. వేవినఁ గద లెఱుఁగుచు నే, నీవికొని వసింపఁ బక్షు లెల్లను జనఁగా
నావిహగము చని కనకపు, రీవృక్షమునందు నిలువఁ బ్రియమెసలారన్.

క. ఆపులుఁగుఱేని ఱెక్కల, లోపల మెలపార వెడలి లోచనపర్వం
బై పూర్ణగరిమఁ దనరెడు, నాపురముం జొచ్చి వీథినరిగెడు వేళన్. ౧౨౦

క. మేడపయినుండి కనుఁగొని, వేడుక యొసలార నొక్కనెలఁతి వనుపఁగాఁ
బ్రోడచెలి వచ్చి నన్నుం, దోడుకొనుచు నరిగె నవ్వధూమణికడకున్.

వ. అప్పుడు. ౧౨౩

సీ. జిగిదొలఁకాడెడు చిగురాకుఁగెమ్మోవి పగడంపుఁదీఁగెలబాగుఁ దెగడ
నిడువాలుఁగన్నుల నెఱయు క్రొమ్మించులఁదొలుకారు మెఱుఁగుల చెలువు గెలువఁ
జెన్ను దొలంకెడు చిఱునవ్వు నెమ్మోము నిండుఁజందురునకు నెఱసు చూప
నునుమించుపచరించు ఘనకుచయుగళంబు కనకకుంభంబుల గారవింపఁ
బలుకనేర్చిన కనకంపుఁ బ్రతిమవోలె, రామయై యొప్పుశృంగారరసమునంగ
నఖిలమోహనమూర్తియై యతిశయిల్లు, నన్నలినగంధిఁ బొడగంటిఁ గన్నులలర.

క. ననుఁ గనుఁగొని యయ్యంగన, యనురాగముఁ గౌతుకంబు నలవడ సంభా
వనము లొనరించి మదిలో, ననురాగము బెరయ నిట్టు లనియె న్నాలోన్

సీ. వీరచూడుఁ డనెడు విద్యాధరుఁడు గాంచె వనితల నలువుర వారిలోన
నగ్రజ చంద్రప్రభాఖ్యమైఁ దనరుచు, నాతోడఁ బుట్టిన నలినముఖులు
పద్మరేఖయు శశిప్రభయును సుప్రభయును ననువారల ముని శపింప
భూమిపై జనియించి పుట్టెడింగినవారు వారలఁ బాసినవగపుచేత
వనమునకు నేగెఁ దపసియై జనకుఁ డిప్డు, డేను జెలియంద్ర రాకకు నెదురుచూచు
చున్నదాన మనంబున నొండుతలఁపు, మాని బోటులతోడఁ గుమారచంద్ర.

క. నరుఁ డొకరుం డాతుఁడై, నిరుపమవిలసనుఁడు వచ్చి నిన్నును నీసో
దరులను వరించు నని శాంకరి యానతి యిచ్చె నాకుఁ గరుణ దలిర్పన్.

ఉ. అంబిక యానతిచ్చిన సమగ్రవిలాసిని నీవ కాఁగ డెం
దంబున నిశ్చయించి ప్రమదంబు వహించితి నిన్వరింతు నె
య్యంబునఁ గన్యకన్ జనకునాజ్ఞ నాథు వరించు డెందు న
ర్హ్యాంబటు గాన తండ్రికిఁ బ్రియం బెసలారఁగఁ జెప్పి వచ్చెదన్. ౧౨౯

క. ఏ మరిగి వచ్చుదాఁకను, నేమంబున నిచట నుండు నిశ్చలమతివై
యీ మేడమీఁది నెలవుల*, కై మఱచియుఁ బోకుమనుచు నరిగెఁ జెలులతోన్.

వ. ఇంతి యరిగిన యనంతరంబ. ౧౩౦

క. ఈమీఁద నెలవు చూడకు, మీ మఱచియు ననుచుఁ జెప్పి మెలఁతుక చనె నం
దేమేమి యుండునో యని, యామీఁదటి నెలవు కేగి యాసీమమునన్.

క. వరరత్నమయము చుంగడుఁ, గర మొప్పెడు నఱలు మూఁడు గని యందొక మం
దిరము కవాటంబు దెఱచి, పరికింపఁగఁ లోన నొక్క పర్యంకమునన్.

వ. ముసుంగిడిన రూపంబుఁ గనుంగొని తదావరణంబు దొలఁగించిన. ౧౩౩

సీ. గవిసనవుచ్చిన నవకాంతి నొప్పారు వలరాజు కోదండవల్లి యనఁగ
జేటిక దెఱచిన బెడఁగు మీఱుచునున్న పూవిల్తు రత్నంపుబొమ్మ యనఁగ
నోఱ వాప నందంద మెఱుఁగులు చల్లెడు పుష్పబాణుని ఖడ్గపుత్రి యనఁగ
నలుక నిడ్డ ముసుంగు దొలఁగఁ బుచ్చిన నొప్పు భావజుపట్టపుదేవి† యనఁగ
మెఱసి వెడలంగ వెలుఁగొందు మెఱపువోలెఁ
ముసుఁగువుచ్చినఁ దనుదీప్తి ముసుఁగువడఁగ
జూడఁ గన్నులపండువై సొబగు మిగులు
కామినీమణి రూపంబు గానవచ్చె. ౧౩౪

---

* నిలువుల-అని కలదు. † పట్టపదేవి-మా.

క. ఆరూపు చూచి మదనవి, కారము మదిఁ దనర నిద్రగదిరినయదె యి
న్నారీమణి నిద్ర దెలిపి, యారయఁగ సుఖాబ్ధి నోలలాడెద ననుచున్ ౧౩౫
గీ. తెలిపి తెలిపి యెట్లుఁ దెలియకయుండిన, నిద్ర గాదు దీర్ఘనిద్ర యనుచు
నట్లు నిట్లు నిట్టి యసమానవిలసనం, బేల కలుగు ననుచుఁ జాల బ్రమసి.
వ. కొంతతడవునకు డెందంబునం దెలివి నొంది యూర్పు లరసి సజీవం బని
నిశ్చయించి యాశ్చర్యంబు నొంది. ౧౩౭
క. చైతన్యము లేకుండియు, నీతరమ్ముం జెన్నుగలిగె నింతితనువునం
జైతన్యము గలిగిన నీ, నాతిచెలువు వొగడవశమె నలువకునైనన్. ౧౩౮
వ. అని యెప్పటి యట్ల చేల గప్పి తొలఁగి వచ్చి యాసంగడినున్న మందిరం
బుఁ బ్రవేశించి ముందటిచందంబు రూపు గనుంగొని మునుంగువుచ్చిన.
క. చంచత్ప్రభఁ గనుపట్టె ను, దంచితకాంతిని సముజ్జ్వలాకృతితోడన్
సంచారభేదమున ని,ద్రించిన శారదశశాంక రేఖయుఁ బోలెన్. ౧౪౦
క. తొంగలిఱెప్పలమెఱుఁగులు, తొంగలిగొనుమేను వదనతోయరుహంబున్
శృంగారనిద్రఁగూరె ల,తాంగి యనుచుఁ దలఁచి చాల ననురక్తిమెయిన్.
వ. తెలిపి యెట్లునుం దెలియకున్న మున్నింటి యింతిచందం బగుట యెఱింగి
నివ్వెరఁ గందుచు. ౧౪౨
క. అత్తరుణి రూపురేఖయుఁ, జిత్తమునకుఁ జాల వేడ్క సేయఁగఁ దొడఁగెం
జిత్తరువుచందమునను, బుత్తడిరూపుగతి రత్నపుత్త్రిక బోల్చిన్. ౧౪౩
వ. అని యచ్చెలువచెలు వుగ్గడించి. ౧౪౪
క. ఆవనితకు మునుఁగిడి చని, యావలిమందిరముఁ జొచ్చి యందును నొకవ
స్త్రావృతరూపము పొడగని, యావరణము పుచ్చి చూడ నాశ్చర్యముగన్.
వ. పరోపకారిభూపాలనందనరూపం బగుట యు నాపోవక కనుంగొని విస్మ
యంబుఁ బొంది యరసి మఱున్న పొడగన్న యన్నాతులయట్ల యగుటం
దెలిసి యుల్లంబు జల్లన మూర్ఛిల్లి యెంతయుం దడవునకుం గొంత తెలి
విం బొందె. ౧౪౬
శా. ఈవామాక్షి సముద్రముం గడచి యెట్లేతెంచెనో వచ్చెఁబో
చావంగాఁ గత మేమి ఖేచరజనస్థానంబునన్ దీనికై
చావు న్నోవును నొందుపాటువడి బల్చందంబులం జేరితిన్
దైవంబా యిటు లేల చేసితివి తంత్రంబో మరుఁజాత్రమో.* ౧౪౭

---

* చేశితివి నితంత్రంబ్బొరుఁజ్జంత్రమో- మూ.

వ. అని దైవంబు దూఱి యవ్వామనయన నుద్దేశించి. ౧౮౯

సీ. తరుణి నీకుచపర్వతములెక్కఁగాఁ గోరి దారుణోన్నతపర్వతంబులెక్కి
మగువనీముఖచంద్రమండలాకృతిఁజూడఁదమకించిబహుమండలములుచూచి
యంగన నిన్నురాగాబ్ధి ముంపఁ దలంచి యతిదుష్తరం బైనయబ్ధి మునిఁగి
జలజాక్షి నినుఁ జూపువలఁ దగుల్పఁగఁ బూని పలుపాటులనువిధివలలఁదగిలి
కనకపురముగాంచికడుఁబ్రమోదమునొంది,నిన్నుఁజూతుననుచున్నచోట
నేల వచ్చి తిచట కేల యీదశనొంది, తేల నన్ను నొంచె దిందువదన.

వ. అని విలాపించుచు మదనతాపంబునం గాలుకొన శేక సౌధోపరిభాగంబునం
జరియించుచున్నంత. ౧౯౦

క. క్షితినాథ మాయతురగం, బతిరయమున మేఁదిమీఁది కరుదెంచి సము
న్నతఖురమునఁ జిమ్మిన న,ద్భుతముగ నావర్ధమానపురమునఁ బడితిన్.

క. పడి మూర్ఛనొంది యొంతయుఁ, దడవునకుం దెలివినొంది తత్పుర మగుటే
ర్పడనెఱిఁగి నాదుపాటులు, గడువ మ్మగుటకును వగవఁగా నవ్వేళన్.

క. కనకపురిఁ గనినవారికిఁ, దనపుత్త్రికఁ గనకరేఖఁ దగుధనములతో
మనుజేంద్రుఁ డొసంగెడు నని, జను లెఱుఁగఁగ నగరవీథిఁ జాటం గంటిన్.

క. ఆచాటు విని కనకపురి, చూచినరూపంబు రాజసుతగా దనుచు
న్నాచిత్తము కలఁక యుడుగ, వేచని తొంటిగతిఁబతికి వినిపించుటయున్.

క. ఆనరపతి పుత్త్రికయునుఁ, దానును నొక్కెడన యుండి తగఁ బిలిపింపం
గా నరిగిననునుఁగనుఁగొని,యానెలఁతుకతొంటిభూ ర్తయనిపలుకుటయున్

సీ. నాఁ డెఱుంగం గాని నేఁ డెఱింగితిఁ జెలి యత్యగమ్యం బైన యప్పురమున
కరిగి చంద్రప్రభ యనుకాంతఁ బొడగంటి నది తనసోదరు లైన సతులు
మునిశాపమున మర్త్యమును బొంది రనిచెప్పి ననువరించెదనని జనకుకడకు
నరిగిన నేను సౌధాగ్రంబునకు నేగి మూఁడుతల్పంబుల మూఁడుయువతి
రూపములఁగంటి నందొక్క రూపునీదు,రూపమైయున్న వెరఁగంద నేపుమిగిలి
తురగ మొక్కటి నినుఁజేర గొరిజఁ జిమ్మఁ, బడితినిప్పురిలోపలఁబద్మనయన.

వ. అనినమాటలు విని యాక్షణంబ యమ్మానిని విగతజీవ యైన నాశ్చర్యంబు
నొంది యంతన తెలివొంది యాకనకపురిసౌధాగ్రంబునం గనినమానినీరూ
పంబులు మూఁడును దత్సోదరుల నైజరూపంబులు గానోపునందుమూఁడవ
రూపం బీయింతిది, దీనిజీవం బచ్చటి కరిగినది నాకు నిచ్చటం దడయం

బని లే దన్నలువుర వరియింపక కమలాకరమహీవరదర్శనంబునఁ సమ
కూరదు గాన మున్ను చనిన మార్గంబునం జనిమెదం దత్తరుణీవరణంబు
దైవనిర్మితం బగుట నాకు నవశ్యంబును హేమపురదర్శనంబు సిద్ధించు ననుచు
నిశ్చయించి వెడలి మున్ను చనిన సముద్రతీరంబున కరిగి యచ్చట. ౧౫౭

క. జలనిధిలోపల నాఁ డట, కల మవిసిన బ్రదికి వచ్చి కడఁ జేరిన యా
చెక్కి కాని వైశ్యునిం గని, యలరుచు నాక్రమముఁ జెప్ప నాతఁడు ప్రీతిన్.

ఉ. నన్నొక యోడఁ బెట్టి జలనంబుగ వారిధిలోనఁ బంచినన్
మున్నిటి దాశనాథుని తనూభవ లున్నెడ కేగి యేను మున్
జన్నవిధంబుఁ దజ్జనకుచన్న తెఱంగును జెప్ప నయ్య నీ
వన్న వధించి వచ్చి తని*పల్కుచు నెంతయుఁ బాపబుద్ధులై. ౧౫౯

క. చండికి బలిసేయుద మని, చండతఁ బాదములఁ బెద్ద సంకెల యిడినన్
బెండువడి వారిగృహమున, నుండఁగ నవ్వేళ దైవయోగము కతనన్.

ఉ. అన్నవకోను మించుదొలఁకాడెడు మేనును వల్దచన్నులుం
జెన్ను మొగంబునుం గురులుఁ జిత్తజతూపులఁ బోలుచూపులున్
నన్నలరింప నింపమతి నాఁజను దాసనరేంద్రపుత్రి నా
యున్నని కేతనంబునకు నొక్కతెయుం జనుదెంచి వేడుకన్. ౧౬౧

చ. జలజదళంబులం జఱచి చంద్రమరీచుల గేలిసేయుచుం
గలువల యొప్పులం దెగడి కారుమెఱుంగుల మించి కామున
మ్ములు చెలువంబు గీడ్వఱచి ముత్తెపుజల్లులఁ బోలఁజాలు చూ
పుల ననుఁ గప్పి నామది నపూర్వకుతూహల మావహిల్లఁగన్. ౧౬౨

గీ. దాశరాజపుత్రి శ్రద్ధయు వేడ్కతోఁ, జెలువ మడరుచూపు వలలు విచ్చి
యువ్వి...బ్బులగుటనపుడనాకన్నులం,గలుగఁజేసెఁ దనదుకులవిధంబు.

వ. అట్లు నన్నుం దగులించి తనమనంబున మిగులన్ దిగులొంది. ౧౬౪

క. పర్విన కూరిమిఁ జనవున, గర్వంబున నపుడ నానిగళము మాడ్చి గృహాం
తర్వస్తు లెఱుంగఁగ గాం, ధర్వవివాహమున నన్నుఁ దగవరియించెన్.

శా. ఆలీలావతితోడి లీలలఁ బ్రియం బారంగ నందుండఁగా
బాలేందుం గలయంధకారము గతిం బ్రద్యోతిదంష్ట్రాళికన
త్కోలం బొక్కటి వచ్చి తత్పురమునం గోలాహలోదగ్రతం
గ్రాలంగాఁ గని విల్లు కైకొని భుజాగర్వం బఖర్వంబుగన్. ౧౬౬

---

* వన్ని విధించి వచ్చెనని- మూ.

క. చని కూడముట్టి యుజ్జ్వల, ఘనశరమున నెఱను నొవ్వఁగా నేయుటయుం
దనుకొంది పంది యతలం,బునఁగొందికి నరిగె నొక్క భూవివరమునన్.

క. వెంటనె యతలమునకుఁ జని, యంటఁ దఱిమి జమునిపాలి కనిచి యచటనేఁ
గంటిఁ గొలనిదరి వాలుం, గంటి నొకతె నొంటి మెలఁగఁగా నచ్చోటన్.

ఉ. అన్నగుమోమునుం జిగియు నాతెలిగన్నుల క్రొమ్మెఱుంగు లా
పెన్నెఱివేణి నీలరుచి పెంపును నా బిగిచన్నుదోయి య
త్యున్నతిసొంపు నామృదుతనూజ్జ్వలకాంతియుఁ గాంతలందు ము
న్నెన్నఁడుఁ జూడ నేను జరియించిన భూములలోన భూవరా. ౧౬౯

వ. అమ్మోహనాకారం జేరం జనుటయు నది యిట్లనియె. ౧౭౦

క. ధరణీశ్వరనందన నే, సురరిపుచేఁ బడితి వాఁడు సూకరమై నీ
శరమున నిహతిం బొందెను, వరియింపుము నన్ను ననిన వారని వేడ్కన్.

క. అనుపమ మగు నా తొయ్యలి, మనసిజభోగములఁ దేల్చి మచ్చికతో నిం
పెనయఁగ నావృత్తాంతము, వినిపించుట యుం బ్రమోదవికసితముఖ యై.

సీ. కనకరేఖయు దాశకన్యయు నేను, జంద్రప్రభారమణి సోదరుల మేము
మునిశాపవశమున మువ్వురమును మర్త్యజనిఁ బొందినారము గనకపురముఁ
జూచినమనుజునిం జూచినఁ గనకరేఖకుఁ దొంటి శాపమోక్షంబు గలుగు
వానిఁబొందఁగ దాశవరతనూజకు నాకు మనుజజన్మము మానుననియుఁ గలదు
కనకరేఖయుఁ దనమూర్తిగలసె నిన్నుఁ, బొందెఁ గావున నటు చను నిందువతియు*
నేను నరిగెద మాతొంటిమేని కేము, పొందఁగలమింక నిను హేమపురమునందు.

క. ఏ నీమేను దొఱఁగిచనఁ, గా నీవును వీఁక వెడలు గహ్వరమాలో
నా నిజదేహము నొంది వి, మానముఁ బుత్తెర రమ్ము మాపురమునకున్.

వ. అని పలికి యాక్షణంబ మే నసలజ్వాలలం దొఱంగి యరుగుటయును నాప
చ్చిన మార్గంబున వెలువడి విమానంబున కెదురుచూచుచున్నంత. ౧౭౫

క. రాజితమణిఘృణు లెసఁగ, భ్రాజదురాళములు పూనిన విమానంబుం
దేజోనిధి యొకఁడు ఖచర, రాజాజ్ఞం దెచ్చుటయును బ్రమదం బెసఁగన్.

క. అవరయానము నెక్కి న, భోవీథిని వీఁకఁ గనగపురమున కరుగం
గా నీరచూడుఁడు బహుసం, భావనము లొనర్చి యపుడు భావం బలరన్.

---

* ఇందువతి బిందువతి యను రెండురూపములుం గలవు.

క. శ్రీనెఱయఁగఁ దసకస్యల, నానలువుర నోలిఁ బరిణయము చేసి లస
చ్చీనాంబర మణిభూషణ, నానావిధవస్తు లిచ్చినం బ్రమదమునన్.

వ. అలీలావతులతోడి యభీష్టలీలల విహరించి యిమ్మఁ గాంచు తెఱంగూహించి

ఉ. మానినుల స్మరించి మఱి మానవనాథునిఁ గాంచి దంచు నా
కానతి యిచ్చె మాని తడయం బని లేదు విమానమెక్కి యం
భోనిధి మీఁదుగా నరిగి భూస్థలి చూడఁగ సర్వథంబునం
గానఁగ నయ్యెనం చతని(?) గ్రక్కున నేగవ నగ్గదలంపునన్. ౧౮౦

వ. వచ్చి వచ్చి యిచ్చట దేవరం గాంచి కృతార్థుండనైతి ననిన నందఱుం బ్ర
మోదభరితు లైరి తదనంతరంబు. ౧౮౧

ఉ. భట్టి యుగంధరాదినరపాలకమంత్రిమహోగ్రవాహనం
ఘట్టనధీధురంధర వికారవిదూరవిలాసబంధురా
పట్టపటావళీనకళ ప్రమదావళిభూరిభూషణా
రట్టజవాజిరత్ననికర క్రమ పూజితకాలకంధరా. ౧౮౨

క. శారదనీరదనారద, పారదబిసశారదాభ్రభాసితకీర్తీ
పూరపునసారపూరిత, సారసగర్భాండభాండ సదవనశౌండా. ౧౮౩

మందారదామము. సంగీతసాహిత్య సారస్యలోలా, శృంగారలక్ష్మీవశీకారలీలా
అంగాధిపౌదార్యహారిప్రదానా, అంగీకృతశ్రీమదాదిప్రధానా. ౧౮౪

గద్యము:—ఇది శ్రీమదన్నలకంటి సూరనామాత్యపుత్ర హారితసగోత్రపవి
త్ర సుకవిజనవిధేయ అన్నయ నామధేయప్రణీతం బైన షోడశకుమార
చరిత్రంబునందు షష్ఠాశ్వాసము.

శ్రీహయగ్రీవాయనమః.

ఆంధ్రశబ్దచింతామణి.

పీఠిక.

ఉ. శ్రీకరశాఖ నై ద్విజనిషేవిత నై సుమనఃప్రజీవనం
బై కలధౌతసుందరమహాచ్ఛద నై సుమసారవద్ద్యుతి
ప్రాకట నై ప్రశస్తపదపల్లవ నై యలరారునాశ్రితా
నీకఫలప్రదంబు హరినిర్జరశాఖ సమాశ్రయించెదన్. 1

సీ. చిన్నిచెందొవవిందు కన్నెగేదఁగిరేకు దోఁచిన యందంపుఁదుఱుములతోడ
సరసదూర్వాదళాంకురగుచ్ఛకచ్ఛాయ లీను నిద్దంపునెమ్మేనితోడఁ
గరుణారసమరందభరసంభృతమ్ము లై తనరు నేత్రారవిందములతోడఁ
గాలాహిప్రియ సభక్తజనంబులకు భయోత్పాదియౌ నభయహస్తంబుతోడ
హృదయమునఁ గానుపించి యభీప్సితప్రబంధశబ్దార్థవిజ్ఞానభవ్యశక్తి
యొసఁగుఁ గావుతఁ దల్లి భక్తసుధఁ(త,లావి దక్షిణకాళికాదేవి నాకు. 2

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు చేసి మున్నొక్కనాఁడు విద్యానగరిలో నచిం
త్యకాళకాగమ స్నేహసాహచర్యం బగుశివయోగివర్యుచే దేవచో
దనం బ(రి)ప్రాప్తమైన యంధ్రశబ్దచింతామణిగ్రంథంబు లోకోపకారార్థం
బుగాఁ టీక గావింపంగోరి నెమ్మనంబున. 3

ఉ. ఏమిమహాద్భుతం బటె హరిహరి యెక్కడియాంధ్రశబ్దచిం
తామణిపక్కి యెక్కడిమతంగనగంబు యుగాదిసంభవం
బై మని చన్న నన్నయమహాకవి యెవ్వఁడు సిద్ధుఁ డెవ్వఁ డా
హా మదగణ్యపుణ్యసముదగ్రతఁ జేకుఱెఁ గాదె యిన్నియున్. 4

మ. ఇలఁ బ్రజ్ఞాధిక లోకవుల్ మునుపు లేరే వారు వ్యాఖ్యానక
ర్తలు గానోపరె పెక్కువత్సరము లంతర్యాతమై యున్న యీ
తెలుఁగువ్యాకరణంబు నాకొనఁగెఁ బ్రీతిం టీక గావింపు మం
చలసిద్ధుండు మదిష్టదేవత విరూపాక్షుండు నిక్కంబుగన్. 5

వ. అని గణించి లోకోపకారసుకృతకీర్తిలాభవితర్కంబునం బ్రహర్షించి యాంధ్ర
వ్యాకరణభాష్యనిబంధనోత్సుకుండ నై యం దాది నన్నయచరిత్ర మభి
వర్ణించెద. 6

సీ. స్థిరకీర్తి మొలకూచి తిప్పనార్యుఁడు గాంచె శుచిశీలు వల్లభసోమయాజి
నతనికిఁ దిప్పన్న యజ్ఞన్న యు ననంగ సుచరిత్రు లిద్దఱు సుతులు పుట్టి
రా తిప్పనకు భైరవన్న యన్నయ నాఁగ నలఘు లిద్దఱు తనూజులు జనించి
రా భైరవునకు నోజ్ఝలతిర్మలయ్య రామనయుఁ జిట్టనయు సూరనయుఁ గల్గి
రా తిరుమలేంద్రుఁ డళియరామావనీశ, దత్తమొదటిల్లిముఖ్యసద్గ్రామహేమ
చామరచ్ఛత్రపల్యంకికామణీవి, భూషణస్రగ్వైభవస్ఫూర్తిఁ బొలుపు మించె.

ఉ. అత్యనఘుండు రామఘనుఁ డబ్జజులం గనియెన్ శుచివ్రతాం
తత్యగభీరు భైరవుని నాగన నప్పన రామధీమణిన్
ధృత్యమరాద్రి భైరవమనీషికిఁ గల్గిరి పుత్త్రమూర్తులా
దిత్యుఁడు కృష్ణసత్కవి సుధీజనవందితుఁ డబ్బనార్యుఁడున్. 8

గీ. పాకనాఁటినకలమండితకవిజనా, చార్యుఁ డైనకృష్ణయార్యవర్య
సకును లక్ష్మమాంబికకు నేను నాదిత్య, కవియుఁ గల్గితిమి జగన్నుతులము.

సీ. భాష్యాదిబహుశాస్త్రపరిచయోదాత్తుఁడఁ గౌముదీనాటకకావ్యకవిని
భాషావివరణాఖ్యభవ్యశాస్త్రకరుండ భావార్థస్థాననిబంధనుండఁ
జంద్రాపరిణయాదిసత్కృతిస్రష్టను దీప్రవామనపురాణప్రబంధ
భ్రామరీగీతప్రబంధౌఘకర్తను దక్షిణకాళికాలింద్రచణుఁడఁ
ప్రకటరాఘవయాదవపాండవీయ, నామకశ్లేషకవితాప్రగామకుండ
ననఘకౌండిన్యగోత్రుండ నఖిలసుకవి, లాస్యతంత్రుండ బహుళకళాధరుండ నేను.

వ. ఆంధ్రశబ్దచింతామణి తెలిఁగించెద నిది తొల్లి సకలకవితాప్రవర్తకుండగు
శబ్దశాసనుండు సకలకవిహితంబుగా యథోచితసూత్రగర్భితంబులగునార్యా
వృత్తంబులఁ బంచపరిచ్ఛేదకంబుగా సమకట్టె నేను నాసేర్పుకొలందిఁ
దత్సూత్రవిభాగంబును దత్ప్రతీయవివరణంబును దదుదాహరణస్వరూపం
బులును సంస్కృతమయగద్యపద్యంబుల సేర్పరించి నాయాత్మదేవతయగు సం
బాదేవికర్పించునాఁడఁ దదుపక్రమం బెట్టి దనిన. 11

సంజ్ఞాపరిచ్ఛేదము.

విశ్వశ్రేయః కావ్యం త దదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ
సా వా గ్యా రసవృత్తి స్సాన్ద్యో హి రసో యథాతథం*కవిభిః. ౧

ఈయార్య నాలుగు సూత్రములు- ప్రథమసూత్రమున కర్థ మేదన్న-కావ్యం కవియొక్క కర్మము, ప్రబంధము- ఓయి ! కవికర్మము హాసవిలాసాదికమును-అది యుం గావ్యమటోయి యంటేం గాదు-ఏకర్మముచేతం గర్తకుం గవియను వ్యవహార మానో యది కావ్యము- వాచకత్వపాచకత్వములవలెనే యిదియును అట్టికావ్యము-విశ్వశ్రేయః-సర్వధర్మములలో శ్రేష్ఠము. "నా నృషిః కురు తే కావ్యం" అన్నాండు గనుకను "యతేర్దృష్టిః కవేర్వచః" అన్నాండు గనుకను, పవిత్ర మనుట. "మహర్షివీర్యః ప్రవిభావనాత్మసాత్కృతామరో కృతిమనోక్తియుక్తిమార్గాః, సమర్థానార్థా ఫలదేహినాం భవే త్కవిః పునీతేచ గిరా విపాప్మనా" అనెడిన్యాయమున విద్వత్కృతమైన కావ్యము సర్వోత్కృష్టము. అది యెటువలె నంటేని- ఇష్టాపూర్తములలోపలను, పూర్తవిశేషమైన కావ్యము సర్వపాపహరము గనుకను నిత్యకీర్తికరము గనుకను "కీర్తిం స్వర్గఫలాం ప్రాహు రాసంసారం విపశ్చితః"- అని యు, "మహాకీర్త్యా" అనియు మొదలైన శ్రుతిస్మృతిపురాణేతిహాసముల చేతం గీర్తి ప్రతిపాదింపంబడును గనుకను "ఏకశ్శబ్దస్సమ్యగ్జ్ఞాతః సుష్ఠుప్రయుక్తః స్వర్గే లోకే కామ ధుగ్భవతి" అని యు- "ఉపదిశతి హితార్థాన్ ప్రేయసీసమ్మితా యా శమయతి దురితౌఘం మంగళం చాతనోతి, అభిముఖయతి దేవాన్ సత్కృతిః కీర్తిహేతు ర్నయతి ధన మశేషా నంకితాంశ్చ ప్రబన్ధాన్ "అనియు-"తటాకం ధననిక్షేపం ద్విజస్థాపన మేవచ, వనం శివాలయః కావ్యం నందనశ్చ సదానృణామ్, ముక్తిదా స్సప్తసన్తానా మహాపాతకినా మపి తారయన్తి చ దుర్గేభ్యః పిత్రా నుభయవంశజాన్" అని యు- "మహానదీప్రవిష్టాని రథ్యామ్బూనీవ పావనాః, కావ్యేష్వంకితనామానః సేవ్యన్తే మానవై ర్నరాః" అని యు, అనేక శ్రుతిస్మృతి పురాణేతిహాసవచనాదులచేత వర్ణింపంబడ్డది గనుకను వ్యాసాదులు ప్రవర్తించిన విశిష్టాచారము గనుకను, కావ్యము సర్వోత్కృష్టము. త దదోషౌ పరిష్కృతౌచ వాగర్థౌ-తత్= ఆకావ్యము,అదోషౌ=అపార్థాదిదోషరహితములును, పరిష్కృతౌచ=గుణాలంకారయుక్తములు, నైన, వాగర్థౌ=వాగర్థములును, రెండువిశేషణము లేమోయి

---

* యథా.తథం- పా.

యంటే- క. "దీకొని సురాసురేంద్రులు। కాకఘూకములకరణి......భీకర రణంబు సలిపిరి" అనువాక్యములు గుణాలంకారయుక్తములయినఁ గాని దోష సహితములు గనుక కావ్యము గాదు.

క. ప్రాతఃస్నానము చేయుదు, రాతతమతి సంధ్య వార్చి యౌపాసనముఁ
సీతాపతిపూజయు సం,ప్రీతి నొనర్తురు పురిఁ ధరిత్రీదివిజుల్.

అనువాక్యము, అదోష మైనను గాని గుణాలంకారయుక్తము గాదు, గనుక కావ్యము గాదు. సావాగ్యా రసవృత్తిః- యా=ఏదైననేమి, రసవృత్తిః= విభావాది రూపములచేత రసమునకు ఆశ్రయమై యుండునో, సా=అది, వాక్= శబ్ద మనఁబడును. సాధ్యో హి రసో యథాతథం కవిభిః- శబ్ద మనఁగా రసాశ్రయ మైనది గనుక,యథాతథం=ఏరూపముననైనను, కవిభిః=కవులచేతను,రసః= రసము, సాధ్యోహి=సాధ్యముచేయఁ దగ్గది. ఏయేరూపముననైన ననంగాను సంస్కృతకావ్యములే కావలె ననవలదు సకలజనవేద్య రసము లైన భాషాకావ్యములును బాపహరములే, అని ప్రథమసూత్రమునకు ఐకమత్యము కల్పించుకొనునది. కవిభిః=కవీశ్వరులచేతను, సాధ్యోహి=సాధింపఁదగినదిగదా, "కవిభిస్సాధ్యః" అని విధిరూపప్రత్యయయోగ మున్నది గనుక యథోచితలక్షణ కవికల్పితకావ్యమే పవిత్ర మనుట.

"సత్కులీన శ్శుచి ర్దక్షశ్ఛన్దోవ్యాకరణాదివిత్ ।
ప్రశాన్తస్సుభగాకారో దైవజ్ఞశ్చ కవి ర్భవేత్"

అన్నాఁడు గనుక, యీలక్షణములు గలకవి పవిత్రుఁడు. అతఁడే, శుచిః కవిః. "కవిగ్ం సమ్రాజం" మొదలైన శ్రుతివాక్యములచేతను పవిత్రుఁ డని చెప్పంబడును. తత్కావ్యమును బవిత్రమే యనుట. ఓయి! కల్పనాసమర్థుం డైననే చాలును,

"విభావకో భావితవస్తువర్ణనః ప్రభుః పురాణాగమశాస్త్రలోకదృక్ ।
కవిఃప్రశస్తో జ్జ్వలవాక్ప్రయోగవిత్ప్రమోదమాప్నోతిపరత్రచేహచ"

అని వాక్ప్రయోగదక్షుఁడు, ఉభయలోకపూజ్యుఁడుగాను చెప్పంబడును. కులీనత్వాదిగుణములేవోయి యంటేని-

"న శూద్రస్య వచో గ్రాహ్యం శునోచ్ఛిష్టం హవి ర్యథా" అని మొదలైన నిషేధము లున్నవి గనుక కులీనత్వాది గుణములుగల లక్షణవంతుఁడే కవి యని తెలియునది. ఓయి! రసస్థితి యుండిన భాషాకావ్యము లైనను

బవిత్రములే యంటివి. విదేశభాషలు స్మృతినిషేధములు మ్లేచ్ఛనములుఁగనుక శ్రుతినిషిద్ధములును-అవి యెట్లు పవిత్రములు? అంటే-

స్వస్థానవేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధధియః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్య దపహాయ.

స్వస్థాన=స్వదేశమందలి, వేషభాషా=వేషభాషలయందు- అభిమతాః=అభిమానము గల, సన్తః=పెద్దలు, రసప్రలుబ్ధధియః= రసప్రలుబ్ధ మైన బుద్ధిగలవారై, లోకే=లోకమందు, వైకృతకావ్యానిచ=దేశభాషాకావ్యములను, బహుమన్యన్తే=బహుమానింతురు. మ్లేచ్ఛనములు శ్రుతిగర్హితములైనం గాని, అవివిడిచినవ్యవహారహానియౌచున్నదిగనుక యపరిహార్యము. అందులో రసవత్కావ్యములైన రసబలముచేత భగవత్పరములు జ్ఞానకరములును సత్పురుషపరములును ధర్మప్రవృత్తిపరములును నగుచున్నవి, గనుక, బలవదిష్టానుబంధములై యున్నవి. బలవదిష్టానుబంధము లయిన యెడల నిషిద్ధములు సహా గ్రాహ్యములు. అది యెట్లంటేని- క్రత్వర్థము గవాదిప్రతిగ్రహము, ధర్మార్థము కౌటసాక్ష్యాదికము- తీర్థయాత్రార్థము కీకటాదిప్రవేశము మొదలైనవి గ్రాహ్యము లౌచున్నవి. కౌటసాక్ష్యాదికమువలెనె భాషాస్వీకారము కేవలము గర్హితము కాదు. గర్హిత మైనయెడల ప్రాకృతాదిదేశభాషామిశ్రములైన రూపకకావ్యములు యుగయుగములపెద్ద లేలస్వీకరించెదరు. అటుగాన,

"దేశభాషాపురాణాని రచితానిచ మానుషైః,
శ్రుత్వా కావ్యేతిహాసాంశ్చ భయమాప్నోతి మానవః"

అను వచనములకుఁ దాత్పర్యము వేఱే యున్నది. స్వదేశవ్యతిరిక్త దేశభాషానిబద్ధము లైన రామాయణ, భారత, భాగవతాదులు జహ్యబుద్ధిచేత నాచరింపవల దనుట. అనంతరసూత్రముచేత, ఈయర్థమే చెప్పుచున్నాఁడు. అన్య దపహాయ= ఇతరభాషాకావ్యాదికము విడిచి, అపరిస్ఫుటార్థము లైన యితరభాషలవలన ఫలము లేదు. పరిస్ఫుటార్థరసము లైన స్వదేశభాషాకావ్యములవలన పురుషార్థము కలదు. కనుక, ఆంధ్రులకు, ఆంధ్రభాషాకావ్యములు గ్రాహ్యములు. కావ్యానిచ అని చకారప్రయోగమువలనఁ బదపదార్థవిచారణనిపుణులు సంస్కృతకావ్యముల నాచరింతు రనుట. ఇట్లన్నందుచేత సంస్కృతమందు అధికారానుభావములు లేని స్త్రీశూద్రద్విజాదులకైన నిదే యావశ్యక మనుట.

సిద్ధి ర్లోకాద్దృశ్యా లోకోఽనన్యాదృశ శ్చ నిత్య శ్చ
సంస్కారార్థో నియమో ఽనియమాద్గ్రామ్యం హి యత్త్వపభ్రంశః. ౨

ఇవి నాలుగుసూత్రములు. సిద్ధిః=ఆంధ్రభాషాసిద్ధి, లోకాత్=లోకవ్యవహారమువలన, దృశ్యా=చూడఁదగినది. వ్యవహారసిద్ధ మనుట. లోకః=లోకవ్యవహారము, అనన్యాదృశశ్చ=భిన్నప్రకారమైనది కానిది యు, నిత్యశ్చ=నిత్యమైనదియు. ఎప్పటికి భాషాకవిత్వములును గలవే యనుట. నియమః=లక్షణము, సంస్కారార్థః=సంస్కారముకొఱకు, సలక్షణమైనదిసంస్కారవంత మనుట. అనియమాత్=లక్షణము లేనందుచేత, గ్రామ్యం హి=గ్రామ్య మగును. యత్తు=గ్రామ్య మనునదేదో, అపభ్రంశః=అదే, అపభ్రంశ మనిపించుకొనును. అపభ్రంశయోగ్యము గాదు గనుక తద్వివేకముకొఱకు, ఈశాస్త్రమునఁ బ్రవర్తింపవలె ననుట. లక్షణము పట్టినది యగ్రామ్యమును, లక్షణము లేనిది గ్రామ్యము నైనం గు నుదాహరణములు.

క. హరిముఖసురపాలులకున్, భరియింపఁగరాని వేల్పు పరమేశమనో
హరహంససరముసంతత, కరుణ శుభా లొసఁగు శైలకన్యా మాకున్.

ఈపద్యములో సురపాలులకు, సరము, శుభాలు, శైలకన్యా, యనెడివి యుక్తలక్షణములు గాకున్నవి, కాఁగా గ్రామ్యములు. ఇవి సలక్షణము లైన సౌమ్యములు.

క. హరిముఖసురపాలురకుం, బరికింపఁగరాని వెలుఁగు పరమేశమనో
హరహంససరసి సంతత, కరుణ శుభము లొసఁగు శైలకన్యక మాకున్.

గ్రామ్యసౌమ్యభేదము లిట్టిలాగే తెలిసికొనునది.

ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే త్వేషా తయో ర్వికృతిః
కేవలత యానుసర్ప త్యుభేచ యేయం యథాతథం భాషా. 3

ఇది యేకసూత్రము. ఆద్యే=సంస్కృతప్రాకృతభాషలు, ఆద్యప్రకృతిః=ఆద్యప్రకృతియును, ప్రకృతిశ్చ=ప్రకృతియును, అనిపించుకొనును. ఏషాతు=ఈయాంధ్రభాషయైన, తయోః=ఆరెంటికి, వికృతిః=వికృతి యనిపించుకొనును. యా=ఏదైననేమి, ఇయంభాషా=ఈయాంధ్రభాష, యథాతథం=యథేచ్ఛముగాను, ఉభేచ=ఆరెంటిని, కేవలతయా=ప్రత్యేకరూపముచేతను, అనుసర్పతి= అనుసరించును. దీనితాత్పర్యము- కొన్ని తెలుఁగుమాటలు సంస్కృతము

నకే ప్రత్యేకముగాఁ దద్భవతత్సమము లౌను,-కొన్ని ప్రాకృతమునకే ప్రత్యేకముగాఁ దద్భవతత్సమము లౌను-అది యెట్లంటేని- సముద్రమునకు సంద్రము, చంద్రునకు చందురుఁడు, మొదలైనవి ప్రాకృతమును మించి మొదలిసంస్కృతమునకే తద్భవము లైనవి. ప్రాకృతమున కైన-సముద్దము, చందుఁడు, అని రావలయును. కృష్ణుఁడు మొదలైనవి సంస్కృతమునకే తత్సమము లైనవి. ఇంక లక్ష్మికి లచ్చి, ఖడ్గమునకు కగ్గము, మొదలైనవి సంస్కృతమును ముట్టక ప్రాకృతమునకే తద్భవములైనవి. సిరి, మట్టి, పోలి మొదలైనవి ప్రాకృతమునకే తత్సమములు. ఈలాగుననే ప్రాకృతభేదములైన సౌరసేన్యాదిభాషలకును ప్రత్యేకప్రత్యేకములుగాఁ దద్భవతత్సమము లౌను. సూక్తికి సుద్ది, ద్యూతమునకు జూదము, సౌరసేనికి తద్భవములు. యక్షులు జక్కులు, మాగధీతద్భవము. గుణము గోనము, పైశాచీతద్భవము. రాజకులము రాచకొలము, చూలికా తద్భవము. స్నిగ్ధము నిద్దము, మూక మూఁగ, అపభ్రంశతద్భవములు. ఈలాగునఁ దత్సమములును దెలిసికొనునది.

ఆద్యాయాః పఞ్చాశద్వర్ణాః ప్రకృతేస్తు తే దశోనాస్యుః

షట్త్రింశ దత్ర తే స్యైచాను ప్రవిశంతి శబ్దయోగవశాత్. ౪

ఇది రెండుసూత్రములు. ఆద్యాయాః=సంస్కృతభాషకు, పంచాశద్వర్ణాః=ఏఁబది యక్షరములు, ప్రకృతేస్తు= ప్రాకృతమునకైన, దశోనాః=పది తక్కువగాఁ గల, తే=ఆయేఁబదియు, స్యుః=అగును. ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ షలు, ఈపదియక్షరములు లే వనుట. అత్ర=యీ తెనుఁగునందు, షట్త్రింశత్ =ముప్పదియాఱక్షరములు గాని, మఱిలేవు. తే అస్యైచ=తక్కిన కడమవియు, శబ్దయోగవశాత్ =తత్సమములతోడి యోగమువలనను, అనుప్రవిశంతి= ప్రవేశించును. షణ్ముఖుఁడు, శరీరము, ఇత్యాదిస్థలముల నవి తెలిసికొనునది.

ద్వివిధాదిదుదేతోచోఽపక్రతహా చాప్యనుస్వారా చ

కగ చజయుగ టడణ తదన పబమ యరలవసహాళంతు హల్వర్గః ౫

ఇది యేకసూత్రము. అచః=అచ్చులు, ద్వివిధ=లఘుదీర్ఘరూపములైన, అత్ =అకారములును, ఇత్ =ఇకారములును, ఉత్ =ఉకారములును, ఏత్ =ఏకారములును, ఓత్ =ఓకారములును, తెలుఁగున ఏకారౌకారములకు హ్రస్వ

ముగలదు గనుక అవియును ద్వివిధములు. వక్రతహాచ=ఐఔలును, అనుస్వారౌ=పూర్ణఖండానుస్వారములును, అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః ఈపద్నాలుగును అచ్చులు. క గ చ జ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ, ఈ యిరువదియు హల్లు లనఁబడును. తెలుఁగున దంత్యములు తాలవ్యములు నని చజలు రెండువిధములు.

సిద్ధ స్సాధ్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః
హ్రస్వా త్పూర్ణోపి భవే ద్దీర్ఘాచ్చే త్ఖణ్డఏవ స జ్ఞేయః. ౬

ఇది రెండుసూత్రములు. సిద్ధః=సిద్ధమును, సాధ్యశ్చ=సాధ్యమును, అయిన, అనుస్వారః=సున్న, పూర్ణార్ధభేదతః=పూర్ణమును ఖణ్డమును అనుభేదముచేతను, ద్వివిధః=రెండువిధములై యుండును, శబ్దముతోఁ గూడనే పుట్టినసున్న సిద్ధము- అందలము, బొందలము. ఇవి సిద్ధానుస్వారములు. నకారముచెడి సున్నైనవెల్ల సాధ్యానుస్వారములు-అలరుందావి, తలిరుందీవె, ఇవి సాధ్యానుస్వారములు. హ్రస్వాత్=లఘ్వక్షరముకంటెఁ బరమైన, ఖణ్డః=అర్ధబిందువు, పూర్ణోపి=నెరబిందువును, భవేత్=అవును, దీర్ఘాచ్చేత్=దీర్ఘాక్షరముకంటెఁ బరమైనదైన, ఖణ్డఏవ=అర్ధబిందువే కాని నెరబిందువు గాదని, జ్ఞేయః=తెలియునది. దీనివ్యవహార మెట్లంటే, పడఁతి అనునది యర్ధబిందువు లఘ్వక్షరము మీఁద నున్నది గనుక పడంతి యను నెరబిందువు నౌను. ముద్దుఁ గన్నియ, అనునదిసాధ్యానుస్వారమును లఘ్వక్షరము పరమును గనుక, ఆలాగు ననే ముద్దుంగన్నియ యను నెరబిందువును ఔను. సర్వత్ర యిట్లే తెలియునది. దీర్ఘపరములైన, వీఁక, వాఁక, కాఁక, అని యర్ధబిందువులే యవుం గాని నెర బిందువులు గావు.

లఘవోఽలఘవశ్చేతి ద్వేధా స్తస్థా న్విదన్తి శాస్తారః
అన్యేఽన్యవ్యాకరణస్పష్టా రస్త్వత్ర గృహ్యాతే ద్వివిధః. ౭

ఇది యేకసూత్రము. శాస్తారః=శాస్త్రకర్తలు, లఘవః=లఘూచ్చారణములును, అలఘవశ్చ=ఇతి, అలఘూచ్చారణములును, అని, ద్వేధా=రెండు విధములుగాను, అన్తస్థాః=యరలవలను, విదన్తి=తలంతురు. అన్యే=యలవలు మూఁడును, అన్యవ్యాకరణ=ఇతరవ్యాకరణములయందు, స్పష్టాః=స్ఫుటములు, రస్తు=రవర్ణము, అత్ర=యీతెనుఁగువ్యాకరణమందు, ద్వివిధః=రెండు

శతకసముచ్చయము

ద్వితీయభాగము.

---

౧. రామకృష్ణమూర్తిశతకము.

— ఆటవెలఁదులు —

* * * * * * *

అద్దమందునున్న యాత్మతోఁ బోరాడఁ, జిన్నిబాలు నిందసేయఁదగునె
జ్ఞానిననుచు నీవు జనులదూషింపకు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౧

నామరూపసహితనానాప్రపంచంబు, శ్రోత్రనేత్రములకుఁ జూపుదానిఁ
జూచుచున్న నీవె చూడంగ బ్రహ్మంబు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨

పాలలోననుండి బైటఁదీసినవెన్న, పాలఁ గలిసిపోదు పాలనున్న
జ్ఞాని కలసిపోఁడు సంసారముననున్న, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౩

ఉప్పుఁగల్లుఁజూడ గొప్పవారాశిలోఁ, గలసిపోయి మరలఁ గానరాదు
బ్రహ్మమందు నీప్రపంచ మావిధమయ్యె, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౪

దురదమంటయుఁగల కురుపువంటిది చుమీ, సుఖముదుఃఖమొందు స్థూలతనువు
ఔషధంబువంటి దాత్మయోగం బది, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౫

జలధినున్న చేఁప జలమునకై యటుఁ, దిరుగఁబోనె యన్యదేశములకుఁ
దన్నునిండుకొన్న తత్త్వంబు వెదకెదు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౬

భూమియందెపుట్టి భూమియందెపెరిఁగి, భూమియందె యణఁగు భూరుహములు
ఆత్మయందు జగము లావిధంబుగ నాయె, రామ. ౭

లింగదేహమనెడు పెంగుజ్వరంబున, సంధివలెను మాయ జగతిఁ బుట్టె
దానికౌషధంబు తగురాజయోగంబు, రామ. ౮

ఆత్మఁదెలియనట్టి యాచార్యుఁ దెలిసిన, ఫలముదప్పిపోను బ్రహ్మకైన
నూరుపేరులేక యుండంగవలసెరా, రామ. ౯

నిన్న నేఁడుఁ బుట్టి నిక్కుచు నీల్గుచు, నున్నవారె యెందు నున్నవారు
యిందుఁ బిన్నపెద్ద లెవ్వరు చెప్పుమా, రామ. ౧౦

పందిరూపు గొనుచుఁ బాతాళమునకేగి, శివునిపాదములకుఁ జేరఁడాయె
నట్టివిష్ణుఁ డేమి యధికుండు చెప్పుమా, రామ. ౧౧

దేవుఁ డనుచు బ్రహ్మదేవునిఁ జెప్పకు, దేవుఁడైన వామదేవుచేతి
దెబ్బచేత శిరసు దెగి యిలఁ బడనేమి, రామ. ౧౨

శివుఁడు దేవుఁ డనుచుఁ జెప్పకు నాతోడ, శివుఁడు దేవుఁడైన సిగ్గులేక
పాఱిపోవనేల భస్మాసురునిభీతి, రామ. ౧౩

బ్రహ్మదేవునితల బ్రద్దలైపోను శం, కరునియిల్లు వల్లకాడుగాను
హరివేల్పులనుచు వెఱ్ఱిలపుట్టెరా, రామ. ౧౪

దేహమందునున్న దేవునిగానక, దేవులాడనేల దేశమెల్ల
యెండమావులందు నిండేఱు భ్రమలేల, రామ. ౧౫

గురుఁడు బ్రహ్మమఱియుగురుఁడు విష్ణుండును, గురుఁడు త్రిపురదైత్యహరుఁడుచుమ్మి
గురుఁడు కేవలంబు పరమాత్మగానమ్ము, రామ. ౧౬

గురువులనఁగనెవరో గురునిదేరూపంబో, గురుని జూతునంచుఁ గోరువాఁడు
శ్రీగురుప్రసాదసిద్ధికిఁ బాత్రుఁడు, రామ. ౧౭

గురువుగురువనెదరు గురువెక్కడున్నాఁడు, ఆత్మదెలుపువాఁడె యాదిగురువు
ఆత్మదెలియఁగానె యాగుర్వతానాయె, రామ. ౧౮

మాయమాయ యనఁగ మాయెక్కడున్నది, మనసుతనకుఁ బెద్దమాయగాక
మనసుగెలిచినట్టి మనుజుండె దేవుండు, రామ. ౧౯

దేవుఁ డనగ వేఱె దేశాంతరంబున, వెదకఁబోవఁ గలఁడె వెఱ్ఱిగాని
వెదకువాఁడు నెవఁడో వివరించి చూడరా, రామ. ౨౦

విశ్వమునకులోన వెలుపల నెడలేక, యున్నవాఁడు దేవుఁ డన్నవాఁడు
వానిఁ జూడఁబోయి వాఁడె వాఁడాయెరా, రామ. ౨౧

నూకగింజగానలేకను గాడిద, పుట్టెఁ డూఁక కలయ బొక్కినట్లు
సారమెఱుఁగలేని శాస్త్రపాఠములేల, రామ. ౨౨

చక్రధారు లనఁగ శైవమతస్థులు, నేమొకాని మఱి సహింపలేరు
చక్రధారిగాని జనుఁ డొక్కఁడును లేఁడు, రామ. ౨౩

లింగధారు లనఁగ వెంగలి వైష్ణవు, లొప్పలేరు నిజము చెప్పలేరు
లింగధారిగాక లేఁడ యెవ్వాఁడును, రామ. ౨౪

మాయగాని యిదియు మంత్రఁబులనుబోవ, గ్రహము తేలుపాముగాదు సుమ్ము
బ్రహ్మవిద్యలేని పరువులింకేటికి, రామ. ౨౫

నీచఘనము లనక నిను దిగంబరుఁ జేసి, జట్టబైల విసరి పాఱవైచి

గుణవిహీనుఁ డితఁడు గురు నిఁకనుంచకు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౬

గొప్పవాఁడు నొకఁడు కొద్దివాఁ డొకఁడని, తోఁచకున్నవాఁడు దొడ్డవాఁడు
చావుఁ బుట్టుకయును సమము లందఱకును, రామ. ౨౭

తన్నుఁ గన్నయట్టి తల్లిదండ్రుల జన్మ, మెఱుఁగలేఁడు మీఁద నే మెఱుంగుఁ
బూర్వకథలు చెప్పి శోకిల్లపోనేల, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౮

బ్రహ్మ మిది యటంచుఁ బట్టి చూపించిన, జ్ఞానికానివాఁడు కానలేఁడు
అంధుఁడైనవాఁ డాదిత్యుఁ గాంచునా, రామ. ౨౯

లేనివస్తువందు లేనట్లు దెలిసిన, యపుడె యున్న దున్నయట్లు దెలియు
గల యబద్ధ మనుట కాదె జాగరణంబు, రామకృష్ణమూర్తి. ౩౦

తాను ముక్తినొందఁ దనతోఁ బ్రపంచంబు, ముక్తి నొంద దనుట యుక్తిగాదు
నిదుర చెదరినపుడు చెదరవే కలలన్ని, రామ. ౩౧

దేశకాలము లఁట దేహేంద్రియము లఁట, పుట్టి పెరిఁగి చచ్చిపోవుట లఁట
కడువిచిత్ర మిట్టి కలఁ జూచి నమ్మకు, రామ. ౩౨

ఉన్నబరువు మోయనోపనివారలు, దానికన్న బరువు దాల్పనేల
ముక్తిగోరి శాస్త్రములు నేర్వగానేల, రామ. ౩౩

బొంకననుచు వ్రతముఁబూనిన యాదొడ్డ, ధర్మరాజు వ్రతము దప్పిపోదె
నింక నేమి వ్రతము లీనరాధములకు, రామ. ౩౪

విష్ణులోక మనుచు వేఱుగాఁ జెప్పుట, విష్ణువైరబుద్ధి వైష్ణవులకు
విష్ణుమయముగాదె విశ్వంబు సకలంబు, రామ. ౩౫

విష్ణుగీతమైన వేదాంతవాక్యంబు, విననివాని దేమి విష్ణుభక్తి
భర్తమాట వినని పడఁతి పతివ్రతా, రామ. ౩౬

పరమగురుని ప్రేమ భక్తివైరాగ్యముల్, కలుగువారియందుఁ గలిగి యుండు
పాలుగుడుచుచున్న పడఁతులు పతికేల, రామ. ౩౭

మోహబంధనంబు మొదటికే తెగకున్న, దేహబాధనమ్ము తెగదుసుమ్ము
సిగ్గువదలిపోక చీరలు వదలవు, రామ. ౩౮

బ్రహ్మకైనఁగాని ప్రారబ్ధకర్మంబు, తప్పిపోవ దెంత తన్నుకొన్నఁ
దన్నివృత్తికొఱకుఁ దాత్పర్యము లవేల, రామ. ౩౯

దేహ మనెడు దొడ్డదేవాలయమునందు, దేవుఁ డొకఁడు గలఁడు జీవుఁ డనఁగ
జ్ఞానపుష్పమాలఁ బూని పూజింపుము, రామ. ౪౦

దేహమందె కలఁడు దేవుండనెడువాఁడు, దేహమందె యునికిఁ దెలియఁబోఁడు
అఖిలదేహములకు నాధార మాతఁడు, రామ. ౪౧
చదువు చదువవచ్చుఁ జదువునం దర్థంబు, తప్పకుండ విప్పి చెప్పవచ్చు
భావ మెఱుఁగువాఁడు బ్రహ్మవిద్వాంసుండు, రామ. ౪౨
క్షేత్రతీర్థములకు సేవింపఁబోవద్దు, శిలలఁ జూచి పూజ సేయవద్దు
నిన్ను నీవె తెలిసి నిజమైన గతినొందు, రామ. ౪౩
తల్లిదండ్రిపుత్రదారాదికంబును, గల దటంచుఁ జాలగర్వపడకు
దోమ యైనఁ గలదు దొడ్డభాగ్యమెగాదు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౪౪
పుస్తకంబు కాలిపోయిన దానిలో, గ్రంథమింత యైనఁ గాలిపోదు
తనువులెన్నిచనినఁ దాఁ జావఁ డెపుడును, రామకృష్ణ. ౪౫
వేదవిదులు కోరివిడిచిన స్వర్గాది, ఫలమునందు నీకు భ్రాంతియేల
మక్కు వేల పుట్టెఁ గ్రక్కిన కూటికి, రామకృష్ణ. ౪౬
స్వర్గనరకహేతుసకలకర్మాటవిఁ, బరమయోగవహ్నిపాలుచేసి
విశ్వ మంత గెలిచి వెలుఁగు బ్రహ్మంబ వై, రామకృష్ణ. ౪౭
ఫలము గల దటంచు భ్రాంతిచేఁ గర్మంబు, లాచరించుటెల్ల నీచవృత్తి
ఆజ్యధారచుమ్మ యజ్ఞానవహ్నికి, రామకృష్ణ. ౪౮
జననమరణరూపసంసారదుఃఖంబు, తెలివిపుట్టినపుడె తీఱిపోదె
స్వప్నమందుఁ గన్న సంకటంబులుపోలె, రామ. ౪౯
వత్సరములు విద్య వర్ణాశ్రమాదులు, గలుగువాఁడు పెద్దగాఁడు చుమ్మి
యున్నవస్తువెఱిఁగి యున్నవాఁడే పెద్ద, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౫౦
ఆత్మ నెవ్వఁడెఱుఁగు నతఁడె బ్రహ్మణ్యుండు, ఆత్మ నెవ్వఁడెఱుఁగఁ డతఁడుమాల
యిట్లు వర్ణములకు నేర్పాటు చూడుమా, రామ. ౫౧
ఆత్మ నెఱుఁగకున్న నాబ్రహ్మతోనైనఁ, జెలిమిసేయఁబోవ సిగ్గుగాదె
సత్య మెఱిఁగియున్న చండాలుసేవింపు, రామకృ. ౫౨
నామరూపములను నానావిధంబుల, నున్నఁగాని జీవుఁ డొక్కరూపు
పశువు వేఱుగాని పా లొక్కరూపంబు, రామ. ౫౩
ఒక్క యవయవంబె యొప్పునే దేహమై, యన్నియవయవంబు లగుటఁగాని
ప్రాణు లన్ని గూడఁ బరమాణురూపంబు, రామ. ౫౪
తెలివిలేనివాని బలిమిని దెప్పించి, దివ్యమోక్షపదవి దెలుపుటెల్ల

సరిగఁ జెవిటియొద్ద శంఖ మూఁదినయట్లు, రామకృష్ణమూర్తిరమ్యకీర్తి. ౫౫

గతి యెఱుంగలేక కైలాసవైకుంఠ, లోకములకుఁ బోవ లోలుఁ డగుచు
మతములందుఁ బుట్టి మతిచెడితిరుగును, రామ. ౫౬

బ్రహ్మవిష్ణుశివులు పతులంట లోకంబు, పుట్టి పెరిఁగి చచ్చిపోవుటకును
గార్యమందు నెవఁడుఁ గానంగరాఁడేమి, రామ. ౫౭

నదిని దిరుగుచున్న నావపైవానికి, నొడ్డుమీఁద నున్నయూరు దిరుగు
అట్లు మనసు భ్రాంతి నఖిలవిభ్రాంతులు, రామ. ౫౮

భూమినున్న జలము భూమిగుణంబులఁ, బొందినట్లు మనసుపొందుచేత
మనసుధర్మమెల్ల మానదు తనకును, రామ. ౫౯

కట్టఁబట్టవలెనె కట్టుచు విప్పుచు, నట్టితనువులందుఁ గట్టువడక
యెప్పటట్ల నీవు నొప్పంగా వెలుఁగుమా, రామ. ౬౦

పరఁగు సూక్ష్మతనువు ప్రాణమనోబుద్ధి, దశవిధేంద్రియాన్వితంబు గాఁగ
నందుఁ గలయ జీవుఁ డందురు నిన్నును, రామ. ౬౧

స్థూలసూక్ష్మదేహమూల మజ్ఞానంబు, కారణాంగ మనఁగఁ గల దదొకటి
దానిఁ ద్రుంపవలయు జ్ఞానసాధకముగ, రామకృ. ౬౨

నిన్ను మఱచి మున్ను నీవైనయట్ల యా, నిన్ను మఱచి మఱియు నీవు గమ్ము
నీవు నీవు గాఁగ నిఖిలంబు నీవౌదు, రామ. ౬౩

జ్ఞాని యనఁగఁ బ్రభువు జ్ఞాన మాతనిసొమ్ము, సొమ్ముపెట్టె లాగమమ్ము లెల్ల
మొరయఁ జదువువారు మోఁతకూలీ లయా, రామ. ౬౪

రాజభార్యతోడ రమియించుచున్నను, నదియు బైటఁ బెట్టహానిగాదె
బ్రహ్మవేత్త ననుచుఁ బరులకుఁ జెప్పకు, రామ. ౬౫

ఇనుపపుల్లఁబట్టి యెండుతాటాకుపై, వ్రాసి నోసి నోటఁ గూసినట్టి
చదువు నమ్మఁబోకు సద్గతి దొరకదు, రామ. ౬౬

అన్యశూన్యపదము నందుచు దంపతుల్, సిగ్గుతోడ విడిచి చీరలెల్ల
రతిసుఖంబుగొన్నగతినుండు శివయోగి, రామ. ౬౭

పెండ్లియాడనిమ్ము పెండ్లాముఁదానును, నొక్కటాచు వేఱె యుండనిమ్ము
కన్నదానిపొట్టకడుపువత్తుటకోరి, రామ. ౬౮

చిన్ననాఁటనుండి చేసినకర్మంబు, గురునికప్పగించు కోర్కి లేక
గురుని కరుణలేక దొరకదు మోక్షము, రామ. ౬౯

కలుగువాఁడు నొకఁడు కలుగనివాఁ డొక, డింతెకాని వేఱె యేమిలేదు
యిట్టితెలివికంటె నెట్టిదో మోక్షంబు, రామ. ౨౦
ఏమిచేతఁగాని యీనరు లొకవేళ, వైరు లనుచు వదలవద్దునన్ను
శౌర్యమున్నఁ జంపు శత్రుషడ్వర్గము, రామ. ౨౧
సూర్యుఁ డున్నఁగాని చూడరు జగములు, కన్ను లున్నఁగాని కాన రటని
కన్ను లుండు టెట్లు ఘనబుద్ధి లయ మయ్యె, రామ. ౨౨
పాంచభౌతికాఖ్యభవనంబులోపల, నిన్ను మఱచి నీవు నిదురవోవ
నిన్ను లేపువాఁడు సన్నుతాచార్యుండు, రామ. ౨౩
నిదురపోతి నంచు నెదుటివానికిఁ జెప్ప, నిదురపోవ నట్టు నిజముగాదె
బ్రహ్మమైనవాఁడు పరులకుఁ జెప్పునా, రామ. ౨౪
నీవు గలుగుకొఱకు నేనును గలుగుట, నేను గలుగుకొఱకుఁ దాను గలిగె
తానుతానుగాఁగఁ దన కెవ్వరును లేరు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౫
మోహజలధి నీఁదె ముక్తుఁడై శివయోగి, దేహమందునుండి తెలియరాఁడు
పరఁగుకాయలోనికురిడిప్రకారంబు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౬

అసంపూర్ణము.

(ఈశతకము శ్రీయుత సత్యవోలు రాధామాధవరావుగా రిచ్చినది.)

శ్రీరస్తు.

౨. అగస్త్యేశ్వరశతకము.

శా. శ్రీమత్పర్వతపుత్రికాహృదయ రాజీవాళి దుష్టలక్ష
స్తోమధ్వాంతనితాంత హేళి బుధసందోహాదిరాణ్మౌళి ని
త్యామర్త్యాలయవాహినీభువనభంగాభోగచూళీకళా
స్వామీ సత్పెడనాభిధానశివపూర్వస్త్యాద్యగస్త్యేశ్వరా. ౧

శా. ఆకాశంబు నిరావకాశ మది యేకా కేశపాశంబుగాఁ
గా కైవల్యపదంబునొందిన చిదాకాశ ప్రకాశత్సుధా
నీకాశ ప్రతిభాస్వరూప మిల వర్ణింపంగ శక్యంబె స
త్ప్రాకారా పెడనాభిధానశివపూర్వస్త్యాద్యగస్త్యేశ్వరా. ౨

మ. తలలుం గన్నులు నాల్కలుం గలిసి మొత్తం బైదునే లున్నతిం
గల శేషాహి భవన్మహామహిమ సాకల్యంబుగా నెన్న గా
సిలి కాలంబడి వ్రేలుచుండఁగ నొరు ల్చింతింపఁగా నెంతవా
రలు ని న్నో పెడనాభిధానశివపూర్వస్త్యాద్యగస్త్యేశ్వరా. ౩

మ. భవదుద్యత్కరుణాకటాక్షభవసంపద్వీక్షణాలబ్ధమ
త్కవితాలంకృతవృత్తపద్యశతసంతానప్రసూనాచ్ఛదా
మవితానం బిదిగైకొనం దగు మహామంత్రార్థసాంగత్యరూ
పవిలాసా పెడనాభిధానశివపూర్వ. ౪

శా. గంధేభాంధకదైత్యదర్పహర దుర్గానాథ దుర్వారగ
ర్వాంధు ల్గానఁగలేరు నీమహిమ జాత్యంధు ల్పదా పద్మినీ
బంధుం జూడనిమ్మాడ్కిఁ జిత్త మిది నా భాగ్యంబు విద్యావిధే
త్వంధానా పెడనాభిధానశివపూర్వ. ౫

శా. శాంతస్వాంతసు   తపటదాశాంతస్వభూసర్వభూ
తాంతర్యామివి నీవమై నిఖిలలోకాళిం గడుం బెంప నేఁ
జింతింప న్మదిఁ గల్మిలేములకు నాసింతు న్భవద్భక్తిమ
త్ప్రాంతంబా పెడనాభిధానశివపూర్వ. ౬

మ. క్షితి నిందూపలరాశి కౌముది శరాకీర్ణంబు గావించునం
గతి భక్తిం గరఁగించి లో నినుఁ గొనం గానవ్వలెంగాక కు
త్సితకృత్యంబున మన్మథుండు సుమరాజిన్ గెల్చనే నిన్ను సు
వ్రతిలీలం బెడనాభిధానశివపూర్వ. ౭

శా. వాణీనాథరథాంగపాణు లరయ న్వాదించుచో జాలపా
క్షోణీరూపములై భవత్పృథుశిరోంఘ్రు లన్తత్స్వరూపంబు క
ల్యాణీసేవ్యమదూర్ధ్వలోకముల పాలై రంత చిత్రంబు శ
ర్వాణీశా పెడనాభిధాన శివపూర్వ. ౮

శా. బాలుం డాడెడుకందుకంబుల క్రియన్ బ్రహ్మాండభాండావళిం
గేలం బట్టి తటిల్లతావిధమునై క్రీడించు నీతాండవో
ద్వేలాలోకన మేరికిం గలుగు హాస్తిశ్రేష్ఠమ...
ల్వాలానా పెడనాభిధానశివపూర్వ. ౯

శా. కాండ ప్రస్ఫుట కంఠనిస్స్వనరణత్కంఠిరవోగ్రాకృతిన్
శుండాలంబు లడంపనౌనె ప్రమథస్తోమంబు దక్కంగ బ్ర
హ్మాండావిష్కృతమైన నీ ప్రళయరౌద్రాకార మీక్షింప నె
వ్వండోపుం బెడనాభిధానశివపూర్వ. ౧౦

మ. కలదే లోకమువారికిం దలలపైఁ గన్గొన్న రేవెల్గు నీ
తలనేకా డయిన న్సుధాకరధరత్వం బంతకుం జెల్లనే
కలిగెంగా కది నీకు భక్తు లొరు లేకంబౌదు రీవెంతలో
వల నున్నం బెడనాభిధాన. ౧౧

మ. తలపై జాహ్నవి దాపల న్గిరిజ చెంతన్వింతయై మోహినీ
తిలకం బా వెనుకం బకే స్తమునిపత్నీజాతము న్నీకుఁ గాం
తల ౧౨

శా. శ్రీకంఠస్వపురోపకంఠ సునట... ...
గీకారార్థవినీలనీలరుచిరాంగీ వేదభాషాంతరం
గీకాంతావరవర్ణినీకృతరథాంగీసర్వసంపద్ధ్వజ
త్ప్రాకారా పెడనాభిదాన. ౧౩

మ. చెనఁటు ల్నీవఖలాంతరాత్మ వయి భాసిల్లంగ నిన్గాక త
క్కిన వేల్పుల్ దొరలంచుఁ బొంగెద రశక్తిం గ్రుంగుట ల్గాన ర
వ్వని కై లంజియ కొక్కఁడే మగఁడుగా భావించితే దానిజీ
వన మౌనా పెడనాభిదాన. ౧౪

మ. ఘనకైవల్యనిధానవర్ధిత జగత్కల్యాణ నిన్నాశ్రయిం
చినభక్తాళికి ముక్తిలాభ మరుదే సింగారమూ కన్నత
ల్లిం జేరం జననెంచు బిడ్డనికిఁ దల్లీలాపయఃపానజీ
వనసేవ ల్బెడనాభిధాన... ౧౫